

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 17, ఏప్రిల్ 2026 | 16 పేజీలు


ఓ వైపు వందల కోట్లతో నిర్మించబడ్డ స్మార్ట్ సిటీ... రోజురోజుకూ పెరుగుతున్న వలసలతో విస్తరిస్తున్న నగరం... మరోవైపు పడకేస్తున్న పారిశుద్ధం.మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడటమే కాకుండా, ఇప్పటికే డంపింగ్ యార్డ్ కంపుతో రోగాల పాలవుతున్న నగర జనం నెత్తిన మరో "కంపు" వ్యవహారం వచ్చి పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. "కల్తీ చేసేందుకు కాదేదీ అనర్హం" అన్నట్టుగా కొందరు వ్యక్తుల పెత్తనం సాగుతోందనే ఆరోపణలు లేకపోలేదు..ఆదివారం వచ్చిందంటే చాలు.. పేద, మధ్యతరగతి ప్రజలు ఇష్టంగా కొనే చికెన్ ద్వారా వచ్చే వ్యర్థాలను అడ్డుపెట్టుకుని కొందరు కాసుల వేట సాగిస్తున్నట్లు సమాచారం.. కార్పొరేషన్ విధించిన టెండర్ నిబంధనలను బేఖాతరు చేస్తూ సాగిస్తున్న ఈ "కోడి చెత్త దందా"పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త**




## స్మార్ట్ సిటీలో చికెన్ వ్యర్థాల

# దందా

ప్రజలకు అనారోగ్యం..
వారికి లాభాలు...
లెక్కా లేదు...
పత్రం లేదు...!
అన్నీ ఉన్నా అక్రమ మార్గమే శరణ్యమా..?
అధికారులను శాసిస్తున్నది ఎవరు..?

2లో

## ఉత్తర తెలంగాణ గడ్డపై..

# భగ్గుమన్న భానుడు..

**తొలిసారి 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..**

**బెంబేలెత్తిపోతున్న జనం..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త: సృష్టిలో అన్ని కాలాలు మూడు కోట్ల జీవరాసులకు సమానమే.. గత పాతిక సంవత్సరాలుగా మూడు కోట్ల జీవరాసుల్లో ముందుచూపు ఉన్న జీవుల్లో మానవుడు మొదటివాడు. అన్ని తెలిసి కూడా పర్యావరణ పరిరక్షణను కాపాడవల్సింది పోయి, విచ్చలవిడిగా చెట్లను నరకడం.. ఇష్టానుసారంగా భూతవ్వకాలు జరపడం.. సృష్టికి విరుద్ధమైన వాయువులను గాలిలో కలపడం. లాంటి చర్యలు చేపడుతూ వాతవారణాన్ని కలుషితం చేస్తుండడంతో గాలిలో ఉన్న ఓజోన్ పొర క్షీణదశకు చేరుకుందని వాతవారణ శాస్త్రవేత్తలు, నిపుణులు చాలా కాలంగా గగ్గోలు పెడుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు.



2లో

# ఎత్తిపోతలు ఉత్తకూతలేనా?

- రైతు రెక్కల కష్టం,, పశువుల పాలు
- ఓ పక్క కాకతీయ కాలువ మరో పక్క వరద కాలువ
- ఉన్నా,, చుక్క నీరందక ఎండుతున్న వరి పొలాలు
- పట్టించుకోని పాలకులు అధికారులు
- ఎన్నికల అప్పుడే గుర్తొచ్చే లిఫ్ట్ ఇరిగేషన్

2లో



## రామగుండం ఐసీడీఎస్‌లో

# అవినీతి దుమారం

- సీడీపీఓపై అంగన్‌వాడీ సిబ్బంది ఘాటు ఆరోపణలు
- పనులన్నింటికీ రేట్లు ఫిక్స్ చేశారంటూ ఫిర్యాదు
- బినామీల ద్వారా డిజిటల్ వసూళ్లు..
- బెదిరింపుల ఆరోపకలెక్టర్‌కు వినతి..
- తక్షణ విచారణ కోరుతూ సిబ్బంది

2లో



















# స్మార్ట్ సిటీలో చికెన్ వ్యర్థాల దందా..!

ప్రజలకు అనారోగ్యం..వారికి లాభాలు...

లెక్కా లేదు...పత్రం లేదు...!

అన్నీ ఉన్నా అక్రమ మార్గమే శరణ్యమా..?

అధికారులను శాసిస్తున్నది ఎవరు..?




**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:** ఓ వైపు వందల కోట్లతో నిర్మించబడ్డ స్మార్ట్ సిటీ... రోజురోజుకూ పెరుగుతున్న వలసలతో విస్తరిస్తున్న నగరం... మరోవైపు పడకేస్తున్న పారిశుద్ధ్యం.మౌలిక సదుపాయాల కల్పనలో వెనుకబడటమే కాకుండా, ఇప్పటికే డంపింగ్ యార్డ్ కంపుతో రోగాల పాలవుతున్న నగర జనం నెత్తిన మరో ఖికంపుఖి వ్యవహారం వచ్చి పడిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. "కల్తీ చేసేందుకు కాదేదీ అనర్హం" అన్నట్టుగా కొందరు వ్యక్తుల పెత్తనం సాగుతోందనే ఆరోపణలు లేకపోలేదు..ఆదివారం వచ్చిందంటే చాలు.. పేద, మధ్యతరగతి ప్రజలు ఇష్టంగా కొనే చికెన్ ద్వారా వచ్చే వ్యర్థాలను అడ్డుపెట్టుకుని కొందరు కాసుల వేట సాగిస్తున్నట్లు సమాచారం.. కార్పొరేషన్ విధించిన టెండర్ నిబంధనలను బేఖాతరు చేస్తూ సాగిస్తున్న ఈ "కోడి చెత్త దందా"పై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.

### లెక్కా లేదు...పత్రం లేదు...!

కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచే క్రమంలో చికెన్ వ్యర్థాల తరలింపు కోసం గతంలో సుమారు రూ.40 లక్షలకు టెండర్లు పిలవగా,అనివార్య కారణాల వల్ల కోర్టు ఆదేశాలతో ఒక సంస్థ రూ.15 లక్షలకే టెండర్ దక్కించుకున్నట్లు సమాచారం. అయితే,సదరు సంస్థ ఈ వ్యవహారానికి సంబంధించిన ఎలాంటి పత్రాలను కార్పొరేషన్ అధికారులకు సమర్పించడం లేదని వినికిడి.ప్రతి నెలా సేకరిస్తున్న వ్యర్థాలను ఎక్కడికి తరలిస్తున్నారు..ఎంత మొత్తంలో తరలిస్తున్నారు..అనే వివరాలను అధికారులు అడుగుతున్నా.. సదరు సంస్థ ప్రతినిధులు "రేపుమాపు" అంటూ కాలయాపన చేస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

### సదుపాయాలు ఉన్నా.. కాసుల కోసమేనా..?

చికెన్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో దహనం చేసేందుకు అవసరమైన సదుపాయాలు అందుబాటులో ఉన్నప్పటికీ, "కాసుల మాయ"లో పడి వ్యర్థాలను అక్రమంగా వేరే చోటుకు తరలిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. టెండర్ పొందే సమయంలో నిబంధనల ప్రకారం నిర్వహిస్తామని చెప్పిన సదరు సంస్థ, ప్రస్తుతం ఎక్కడ వ్యర్థాలను పారబోస్తున్నారో కూడా చెప్పకుండా గుట్టుగా వ్యవహారం నడిపిస్తోందనే చర్చ కొనసాగుతుంది.. శాస్త్రీయ పద్ధతులు పాటించకపోవడంతో సామాన్య ప్రజలు అనారోగ్యాల భారిన పడుతుంటే, నిర్వాహకులకు మాత్రం లాభాల వర్షం కురుస్తోందనే విమర్శలు లేకపోలేదు. శాస్త్రీయ పద్ధతిలో వ్యర్థాలను నిర్వీర్యం చేయకపోవడంతో గాలి, నీరు కలుషితమై సామాన్య ప్రజలు అనారోగ్యం పాలవుతుంటే, అక్రమార్కులకు మాత్రం కాసుల వర్షం కురుస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

### అధికారులను శాసిస్తున్నది ఎవరు..?

ఈ వ్యర్థాల తరలింపు వ్యవహారం ప్రస్తుతం రాజకీయ రంగు పులుముకుంది. జిల్లాలో ప్రధాన పార్టీలన్నీ బలంగా ఉండటంతో, ప్రతి విషయంలోనూ "తమదే పైచేయి" కావాలని నాయకులు తాపత్రయపడుతున్నట్లు తెలుస్తోంది.టెండర్ దక్కించుకున్న సంస్థ ముసుగులో అసలు ఈ దందాను నడిపిస్తున్నది ఎవరనేది బహిరంగ రహస్యమే అయినా,ఎవరూ నోరు మెదపకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అధికారులు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతుంటే, అధికార పార్టీకి చెందిన ఒక కీలక నాయకుడి పేరు వాడుకుని కొందరు చక్రం తిప్పుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్యార్థి దశ నుండి రాష్ట్రంలో చక్రం తిప్పే స్థాయికి ఎదిగిన సదరు నాయకుడికి,తన పేరుతో సాగుతున్న ఈ అక్రమ దందా గురించి తెలుసా.. లేక ఆయనకు తెలియకుండానే ఇదంతా జరుగుతుందా..అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారిందనే చెప్పుకోవచ్చు..

### కలుగజేసుకునేది ఎవరు..?

ప్రస్తుతం పూర్తిస్థాయి నగర పాలకవర్గం అధికారంలో ఉంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో పాటు ప్రతిపక్ష నాయకులు కూడా స్థానికంగానే ఉన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ వ్యవహారంలో ఎవరు జోక్యం చేసుకుంటారో వేచి చూడాలి. గతంలో ఈ వ్యవహారాలు చూసిన వారికి, ప్రస్తుతం నిర్వహిస్తున్న వారికి మధ్య తలెత్తిన మనస్పర్థలతోనే ఈ అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నట్టు సమాచారం.కొద్దిరోజులుగా ప్రైవేటుగా తరలిస్తున్న కొన్ని వాహనాలను అధికారులు పట్టుకొని జరిమానా విధించినా,అసలు దారి మళ్లుతున్న భారీ వాహనాలను పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది.ఏది ఏమైనా,ఈ చికెన్ వ్యర్థాల దందాతో నగరంలో అంటువ్యాధులు ప్రబలకముందే ఉన్నతాధికారులు స్పందించి, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలని కరీంనగర్ వాసులు కోరుతున్నారు.

---

## రామగుండం

# ఐసీడీఎస్‌లో అవినీతి దుమారం

సీడీపీఓపై అంగన్‌వాడీ సిబ్బంది ఘాటు ఆరోపణలు

పనులన్నింటికీ రేట్లు ఫిక్స్ చేశారంటూ ఫిర్యాదు

బినామీల ద్వారా డిజిటల్ వసూళ్లు..

బెదిరింపుల ఆరోపకలెక్టర్‌కు వినతి..

తక్షణ విచారణ కోరుతూ సిబ్బంది

**గోదావరిఖని ,ప్రభాతవార్త:** రామగుండం ఐసీడీఎస్ ప్రాజెక్టులో అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రాజెక్టులో పనిచేస్తున్న సీడీపీఓపై అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు తీవ్ర ఆరోపణలు చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికార దుర్వినియోగం, అక్రమ వసూళ్లు, విధుల్లో నిర్లక్ష్యం వంటి అంశాలను వారు వివరించారు. సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం, ప్రాజెక్టులో జరిగే ప్రతి పనికీ నిర్దిష్ట రేట్లు నిర్ణయించి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. సెలవులు మంజూరు చేయించుకోవాలంటే వేల రూపాయలు, బదిలీలకు దశల వారీగా లక్షల్లో డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. పదోన్నతుల విషయంలో మరింతగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులో వెల్లడించారు. డబ్బులు ఇవ్వకపోతే పనులు నిలిపివేయడం, బెదిరింపులకు దిగడం జరుగుతోందని సిబ్బంది వాపోయారు. బెనామీ వ్యక్తుల మొబైల్ నంబర్లకు ఫోన్‌పే ద్వారా డబ్బులు పంపాలని ఆదేశాలు ఇస్తున్నారని, చెల్లింపులు చేసిన తర్వాతే ఫైళ్లను కదిలిస్తున్నారని ఆరోపించారు. వివిధ సెక్టార్ల నుంచి పెద్ద మొత్తాల్లో వసూళ్లు జరిగినట్లు వివరాలు సమర్పించారు. అదే సమయంలో, కొందరికి అర్హత లేకపోయినా డబ్బులు తీసుకుని పదోన్నతులు కల్పిస్తున్నారని, అర్హత ఉన్నవారు డబ్బులు చెల్లించకపోతే అవకాశాలు కోల్పోతున్నారని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు, నియామకాలలో కూడా ఇదే విధానం కొనసాగుతోందని పేర్కొన్నారు. ఇక విధుల్లో నిర్లక్ష్యం కూడా తీవ్రంగా ఉందని ఆరోపించారు. సీడీపీఓ కార్యాలయానికి సరిగా హాజరుకాకపోవడం, ఫీల్డ్ పర్యవేక్షణ చేయకపోవడం వల్ల సేవలు దెబ్బతింటున్నాయని తెలిపారు. సమస్యలను సృష్టించి, వాటి పరిష్కారం పేరుతో మళ్లీ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారిపై తక్షణ విచారణ చేపట్టాలని, విచారణ పూర్తయ్యే వరకు సస్పెండ్ చేయాలని సిబ్బంది కలెక్టర్‌ను కోరారు. అక్రమంగా వసూలు చేసిన మొత్తాలను తిరిగి చెల్లింపులు చేయించాలని, ఫిర్యాదు చేసిన వారిపై ఎలాంటి వేధింపులు జరగకుండా రక్షణ కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

---

# ఉత్తర తెలంగాణ గడ్డపై..

# భగ్గుమన్న భానుడు..

## తొలిసారి 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..

బెంబేలెత్తిపోతున్న జనం..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** సృష్టిలో అన్ని కాలాలు మూడు కోట్ల జీవరాసులకు సమానమే.. గత పాతిక సంవత్సరాలుగా మూడు కోట్ల జీవరాసుల్లో ముందుచూపు ఉన్న జీవుల్లో మానవుడు మొదటివాడు. అన్ని తెలిసి కూడా పర్యావరణ పరిరక్షణను కాపాడవల్సింది పోయి, విచ్చలవిడిగా చెట్లను నరకడం.. ఇష్టానుసారంగా భూతవ్వకాలు జరపడం.. సృష్టికి విరుద్ధమైన వాయువులను గాలిలో కలపడం. లాంటి చర్యలు చేపడుతూ వాతవారణాన్ని కలుషితం చేస్తుండడంతో గాలిలో ఉన్న ఓజోన్ పొర క్షీణదశకు చేరుకుందని వాతవారణ శాస్త్రవేత్తలు, నిపుణులు చాలా కాలంగా గగ్గోలు పెడుతున్న పట్టించుకున్న నాథుడే కరువయ్యాడు. ప్రతియేట మార్చి, ఏప్రిల్, మే, జూన్ 15వరకు వేసవి కాలం తన పని తాను చేసుకుని పోతుంది. వాతవారణంలో పెనుమార్పులు చోటుచేసుకోవడంతో సూర్య కిరణాలు భూమండలంపై ఏటవాలుగా పడకుండా నిట్టనిలువుగా పడుతుండడంతో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగిపోతున్నాయని నిపుణులు వాపోతున్నారు. ఈ సంవత్సరం వేసవిలో మొదటిసారిగా ఏప్రిల్ 16వ తేదిన గతంలో ఎన్నడు లేని విధంగా ఒక్కసారిగా ఉత్తర తెలంగాణ గడ్డపై భానుడు భగ్గుమన్నాడు. పాత కరీంనగర్ జిల్లా పరిధిలోని జగిత్యాలలో 44.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతవారణ శాఖ వెల్లడించింది. కరీంనగర్, సిద్దిపేట, హుజురాబాద్ ప్రాంతంలో 44.1 ఉష్ణోగ్రతలు నమోదుకాగా, ఆదిలాబాద్, ఆసీఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నల్గొండ, నిజమాబాద్ జిల్లాలో 44.3 ఉష్ణోగ్రతలు నమోదైనట్లు గురువారం సాయంత్రం వాతవారణ శాఖ వెల్లడించింది. ఈ ఉష్ణోగ్రతలో మరో మూడు రోజుల పాటు తీవ్రంగా ఉంటాయని ఎండ తీవ్రతతో పాటు తీవ్రమైన వడగాల్పులు వీస్తాయని వాతవారణ శాఖ హెచ్చరించింది. ప్రజలు ఉదయం 11గంటల తర్వాత అత్యవసరమైతే తప్ప ఆరుబయటకు రావద్దని సాయంత్రం 5గంటల తర్వాతనే బయటకు రావాలని వాతవారణ నిపుణులు సూచిస్తున్నారు. ఒక్కసారిగా వాతవారణ వేడక్కడంతో అనేక పనుల మీద ఆరుబయటకు వెళ్లిన ప్రజలు వేడిని తట్టుకోలేక ఇళ్లకు వెనుతిరగడంతో చాలా చోట్ల ఆర్టీసీ బస్టాండ్‌లు, వ్యాపార కేంద్రాలు వెలవెలబోయాయి. మూగజీవులైన పశువులు, గొర్రెలు, మేకలను బయటకు మేతకోసం తీసుకెళ్లిన కాపారులు వేడిని తట్టుకోలేక మధ్యాహ్నం 12గంటల కల్ల ఇంటిమొఖం పట్టారు. ఎక్కడ చూసిన జనం తలపై పంచలు కట్టుకుని ప్రయాణించే ప్రదేశాల్లో అడుగడుగున చలివేంద్రాలను ఆశ్రయించారు. ఇంక రెండు మాసాలు వేసవికాలం ఎలా గడుస్తుందోనని ప్రజల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎండవేడిమిని గమనించిన గ్రామీణ ప్రజలు సాయంత్రం చల్లని గాలి అందించే వాటర్ కూలర్ల కోసం పట్టణాలను ఆశ్రయించారు. ఈసారి మే చివరికల్ల ఉష్ణోగ్రత 50దాటుతాయని వాతవారణ శాఖ నిపుణులు అంచనాలు వేస్తున్నారు.

---





# ఎత్తిపోతలు ఉత్తకూతలేనా?

రైతు రెక్కల కష్టం,, పశువుల పాలు,,,

ఓ పక్క కాకతీయ కాలువ  మరో పక్క వరద కాలువ

ఉన్నా,, చుక్క నీరందక ఎండుతున్న వరి పొలాలు

పట్టించుకోని పాలకులు అధికారులు

ఎన్నికల అప్పుడే గుర్తొచ్చే లిఫ్ట్ ఇరిగేషన్

**మల్యాల/ ప్రభాతవార్త** యాసంగి వరి పంటకు సాగు నీరందక  సరిగ్గా చేతికొచ్చే సమయానికి వరి పంట కళ్ళముందే ఎండిపోవడం తో రైతుల ఆశలు ఆవిరవుతున్నాయి, కొద్దో గొప్పో బావుల్లో నీటితో కొందరికి వరి కోతలు సిద్ధం కాగా అనేకమంది రైతులకు భూగర్భ జలాలు అడుగంటిపోయి వరి పొలాలు ఎండిపోయి తీవ్ర సంక్షోభానికి దారితీస్తున్నాయి, మల్యాల మండలంలో అనేకమంది రైతులు విచిత్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారు, ముఖ్యంగా మల్యాల ప్రాంత రైతులు  ఓ పక్క కాకతీయ కాలువ, మరోవైపు వరద కాలువ ఉన్నప్పటికీ చెరువులు బావుల్లో భూగర్భ జలాలు మాత్రం నానాటికి అడుగంటి పోతున్నాయి, దీంతో బావులు బోర్ లపై ఆధారపడ్డ  రైతులు సాగునీరుకు ప్రతి ఏటా నీటి సమస్యను ఎదుర్కొంటున్నారు, ఈ వేసవిలో వరి పంటకు నీరందక అనేకమంది వరి పంట పొట్ట దశకు వచ్చే సమయానికి ఎండిపోయాయి, వేల రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తే నీరు లేక  పొలాలను వదిలేయడంతో పశువులు వేస్తున్నాయి, మల్యాల లోని రాయని భీమన్న మల్యాల చెరువులలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో వ్యవసాయ రంగానిపై తీవ్ర ప్రభావం చూపింది, ఫలితంగా వందలాది ఎకరాల పంటలు నష్టపోగా తాగునీటి బాగుల్లో కూడా నీటిమట్టం తగ్గింది, మల్యాల క్రాస్ రోడ్డు నుండి ఎత్తిపోతల పథకం అమలు చేసి చెరువులను నింపుతామన్న గత ప్రభుత్వం పాలకులు హామీల తప్ప కార్యరూపం దాల్చలేదని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు, అంతేకాకుండా అసెంబ్లీ పార్లమెంటు , స్థానిక ఎన్నికల లప్పుడే  ఎత్తిపోతలను గుర్తు చేసి ఓట్లు దండుకొని గాలికి వదిలేసారని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు, పలుమార్లు రైతులు కూడా ఈ అంశంపై అప్పటి పాలకులు నాయకులను కలిసి లిఫ్ట్ ఇరిగేషన్‌తో చెరువులు నింపాలన్న విద్యాపన అమలుకు నోచుకోలేదు, పైగా ఎత్తిపోతలు పథకం ప్రతిపాదనలు చేస్తున్నామని ఉత్త మాటలు పలికారని, కనీసం ఈ ప్రభుత్వం కూడా దాని మూసే తీయడం లేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు, రెండు వైపులా నీటి వనరుల కాలువలు ఉన్నప్పటికీ మల్యాల లో మాత్రం చెరువులు దీనస్థితికి దిగజారిపోయి వ్యవసాయ రంగంపై ప్రభావం చూపుతున్న పాలకులు అధికారులు పట్టించుకోవడంలేదని వారన్నారు, కొందరి రైతులకు కొద్ది మాత్రం నీటితో దిగుబడి సాధించగా ధాన్యం కేంద్రాలకు తరలించడం కొందరు రైతుల పంటలు ఎండి నష్ట పోయి కన్నీరు మున్నీరవుతున్నారు, ఇప్పటికైనా పాలకులు ఎత్తిపోతులపై ఉత్త కూతలు మానే రైతన్నకు అండగా నిలవాలని రైతులు కోరుతున్నారు,

### ఎత్తిపోతల పథకం చేపట్టాల్సిందే

మల్యాల రైతులకు సాగునీటి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం ఎత్తిపోతల పథకమేనని జిల్లా రైతు ఐక్యవేదిక కన్వీనర్ నేరెళ్ల భూమారెడ్డి అన్నారు, ముఖ్యంగా బోర్ బావులపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులకు రెండు వైపులా కాలువ ఉన్న ప్రయోజనం లేకుండా పోయిందని, లిఫ్ట్ ద్వారా మల్యాల లోని చెరువులను నింపితేనే శ్వాసత పరిష్కారం ఉంటుందని ఆయన అన్నారు, ఎత్తిపోతల పథకం మంజూరు చేసి వెంటనే పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు,

# ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి

జిల్లా విద్యాశాఖ అధికారి శారద

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**జిల్లాలో నిర్వహించనున్న ఓపెన్ స్కూల్ 10వ తరగతి మరియు ఇంటర్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి శారద సూచించారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సంబంధిత శాఖల అధికారులతో ఓపెన్ స్కూల్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఏప్రిల్ 20 నుంచి 27 వరకు జరిగే పరీక్షలకు జిల్లాలో మొత్తం 11 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద చట్టంవ్యవస్థను కట్టుదిట్టంగా అమలు చేయడానికి 163 బి ఎన్ ఎస్ సెక్షన్ అమలు చేయాలని, కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలను మూసివేయాలని సూచించారు. ప్రశ్నాపత్రాల రవాణా మరియు భద్రత కోసం పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి కేంద్రంలో కానిస్టేబుళ్లు, హోం గార్డులు విధుల్లో ఉండేలా చూడాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్ సదుపాయం కల్పించాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పరీక్షా హాళ్లను ముందుగా శుభ్రపరచి శానిటైజేషన్ చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అదనంగా, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామకం, పరీక్షల పర్యవేక్షణ, సమాధాన పత్రాల భద్రత మరియు పంపిణీ వంటి అంశాల్లో సంబంధిత శాఖలు సమర్థంగా పనిచేయాలని తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా ఉండేలా ట్రాన్స్‌కో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో పాల్గొనే సిబ్బందిని సమయానికి నియమించి, బాధ్యతలను స్పష్టంగా అప్పగించాలని, పరీక్షలు పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి శారద తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి బండి ప్రకాష్, పోలీసు, రెవెన్యూ, వైద్య, విద్యుత్, పోస్టల్, మున్సిపల్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వీడియో కాల్ ఉసురు తీసింది..

భర్త ఫోన్లో మాట్లాడుతుండగానే చీరతో ఉరేసుకున్న భార్య

సంఘటన స్థలానికి డిఎస్పి, సీఐ మల్కాపేటలో విషాదం



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** సౌదీలో ఉన్న భర్తతో వీడియో కాల్ మాట్లాడుతుండగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగి వాగ్వాదానికి దారి తీయడంతో భర్త చూస్తుండగానే చీరతో భార్య ఉరేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మానుక భాను శ్రీ (27) అనే వివాహిత ఇంట్లో చీరతో దూలానికి ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మల్కపేట గ్రామానికి చెందిన మానుక కరుణాకర్ కు మామిడిపల్లి చెందిన భానుశ్రీతో నాలుగేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి మూడేళ్ల కుమారుడు ఉన్నాడు. కరుణాకర్ కుటుంబ పోషణ కోసం సౌదీ బాట పట్టాడు. ఈ క్రమంలో భార్య భాను శ్రీ ని సైతం సౌదీ కి తీసుకున్న కరుణాకర్, మూడు నెలల క్రితం భాను శ్రీ తిరిగి మల్కపేటకు చేరుకుంది. గురువారం ఇరువురు వీడియో కాల్ లో మాట్లాడుతుండగా మాట మాట పెరిగి భాను శ్రీ ఇంట్లోనే భర్త వీడియోలో చూస్తుండగానే చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. విషయం తెలుసుకున్న వేములవాడ డిఎస్పి శ్రీనివాస్, చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు, స్థానిక ఎస్సై ప్రశాంత్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మహత్యకు గల కారణాల పై విచారణ చేపట్టారు. కాగా ఏ విషయమై భాను శ్రీ ఆత్మహత్యకు పాల్పడిందో ఇంకా పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

## దుబాయిలో బ్రెయిన్ డెడ్‌తో గల్ఫ్ కార్మికుడి మృతి

అవయవ దానంతో సాటి మనుషుల్లో సజీవంగా నిలిచిన గల్ఫ్ కార్మికుడు



**బీర్‌పూర్ ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామానికి చెందిన ఆడేపు మల్లయ్య (53) మరణంలోనూ మహాత్ముడిగా నిలిచి సమాజానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారు. బతుకుదెరువు కోసం ఎడారి దేశం వెళ్ళి, అక్కడ కష్టాల కడలిలోనూ ప్రాణాలు వదిలే స్థితిలో ఉండి కూడా తన అవయవాల ద్వారా మరికొందరికి ప్రాణదానం చేసిన ఒక గల్ఫ్ కార్మికుడి గాథ స్థానికులను కన్నీటి పర్యంతం చేస్తోంది. కుమార్తె పెళ్లి చేసిన నెల రోజులకే విషాదం వివరాల్లోకి వెళ్తే మల్లయ్య తన కుమార్తె వివాహం నిశ్చయమవడంతో, ఆ బాధ్యతను నెరవేర్చడం కోసం కంపెనీ నుండి రెండు నెలల సెలవుపై ఇంటికి వచ్చారు. కళ్లముందే కూతురి పెళ్లి జరిపించి, ఎంతో సంతోషంగా గడిపిన ఆయన, మళ్లీ ఉపాధి కోసం నెల రోజుల క్రితమే దుబాయ్‌కి తిరిగి వెళ్లారు. అయితే విధి ఆయన్ను వెన్నాడుతూనే ఉంది. దుబాయ్‌లో అడుగుపెట్టిన కొద్ది రోజులకే మల్లయ్య హఠాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో అక్కడి ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లిపోయారు.

**కుటుంబ సభ్యుల సాహసోపేత నిర్ణయం**

వైద్యులు శాయశక్తులా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. చివరకు మల్లయ్య బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్యులు ధృవీకరించారు. తమ యజమాని తిరిగి రాని లోకాలకు వెళ్తున్నాడన్న చేదు నిజం తెలిసినా, ఆ కష్ట కాలంలో మల్లయ్య భార్య, ఇద్దరు పిల్లలు అత్యంత ధైర్యంతో కూడిన నిర్ణయం తీసుకున్నారు. మల్లయ్య భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అవయవాల ద్వారా మరికొందరిలో జీవించి ఉండాలనే ఉద్దేశంతో అవయవదానానికి అంగీకరిస్తున్నట్టు తెలిపారు.

**ఐదుగురికి పునర్జన్మ**

మల్లయ్య చేసిన ఈ త్యాగం ద్వారా మృత్యువు అంచున ఉన్న ఐదుగురికి కొత్త జీవితం లభించనుంది. గల్ఫ్ కార్మికుడిగా ఎన్నో కష్టాలు పడి, చివరకు తన ప్రాణాలను పణంగా పెట్టి కూడా సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చారు. మల్లయ్య చనిపోలేదు.. అవయవ దానం ద్వారా మన కళ్ల ముందే ఐదు రూపాల్లో జీవించి ఉన్నారు" అంటూ స్థానికులు, మండల ప్రజలు ఆయనకు నివాళులర్పించారు. మరణం తర్వాత కూడా ఒక మనిషి మరొకరికి ఏ విధంగా ఉపయోగపడవచ్చో నిరూపించిన మల్లయ్య గాథ తుంగూరు గ్రామ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

## నిబంధనలు పాటిస్తేనే ప్రమాదాలకు చెక్

సీఐ సుబ్బారెడ్డి

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**రోడ్డు భద్రతకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ సుబ్బారెడ్డి సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. 'అరైవ్ అలైవ్' అవగాహన కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. నిరక్ష్యం, వేగం, ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలే ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్



వినియోగం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. గ్రామ స్థాయిలో రోడ్ సేఫ్టీ కమిటీలు, మున్సిపల్ పరిధిలో వార్డు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కమిటీల ద్వారా స్థానికంగా ప్రమాదాలకు కారణాలను గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న ప్రజలతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చంద్రకుమార్, తహసిల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, మున్సిపల్ కమిషనర్ రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ వినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు కృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాదులో జరిగే సదస్సులు విజయవంతం చేయాలి

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూర్ రైల్వే గేట్ దగ్గర విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ ఈనెల18 న హైదరాబాదులోని తార్నాక దగ్గర మర్రి కృష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉద్యమకారుల సదస్సు పెద్ద ఎత్తున జరుగుతుంది కాబట్టి పెద్దపల్లి జిల్లాలోని ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుచున్నాను గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోలేదు అప్పటి పిసిసి అధ్యక్షులు నేటి ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి అప్పుడు రాష్ట్రం ఇచ్చిన చరిత్ర మాది ఇప్పుడు ఉద్యమకారులను ఆదుకునే చరిత్ర కూడా మాదే అని చెప్పారని ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ హాజరవుతున్నారు కాబట్టి ఉద్యమకారులను గుర్తించే కమిటీని ప్రకటించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి పెద్దపెల్లి జిల్లాలోని ఉద్యమకారులు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు సాతూరి రాజేశం కాసారపు శ్రీనివాస్ గౌడ్ గాజుల శివశంకర్ కర్ర శ్రీనివాసరెడ్డి శ్రీరాముల మహేందర్ పున్నారెడ్డి కర్కమోహన్ రెడ్డి అట్టపల్లి రవి పెద్ద ఎర్రయ్య గోపు కోమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

---

**నేరాలు-దారుణాలు**

## హత్య కేసులో నేరస్తుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

హత్య కేసులో నేరస్తుడు క్యాదాసి దేవేందర్‌కు ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు 5,000 రూపాయల జరిమానా విధిస్తూ పెద్దపల్లి కోర్టు తీర్పునిచ్చింది. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తోగరాయి గ్రామానికి చెందిన 37 ఏళ్ల క్యాదాసి దేవేందర్ తన వదిన వరుసైన క్యాదాసి వనితను అసభ్యకర సైగలతో వేధిస్తుండటంతో, ఆమె తన మామ క్యాదాసి శంకరయ్యతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై కేసు నమోదు కావడంతో కోపం పెంచుకున్న దేవేందర్, శంకరయ్యను చంపాలని పథకం వేశాడు. 2019 ఫిబ్రవరి 16వ తేదీ రాత్రి 7:20 గంటల సమయంలో కేసు రాజీ గురించి మాట్లాడుదామని శంకరయ్యను బయటకు పిలిపించాడు. గ్రామ పెద్దమనుషుల ముందు మాట్లాడుతుండగానే ఆకస్మాత్తుగా బండరాయితో శంకరయ్య తలపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్ర రక్తపు మడుగులో పడిపోయిన శంకరయ్య కరీంనగర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అదే రోజు మరణించాడు. మృతుడి కుమారుడు క్యాదాసి రాజశేఖర్ ఇచ్చిన ఫిర్యాదుతో అప్పటి ఎస్సై కె. రాజేష్ కేసు నమోదు చేయగా, అప్పటి సుల్తానాబాద్ సీఐ జి. మహేందర్ రెడ్డి నేర పరిశోధన పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జడ్జి కె. సునీత ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత నేరం రుజువు కావడంతో నిందితుడికి 7 ఏళ్ల జైలు శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో సాక్షులను ప్రవేశపెట్టి నేరాన్ని నిరూపించడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ దొంకెన రవి కీలక పాత్ర పోషించారు. పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో సహకరించిన సీఐ జి. సుబ్బారెడ్డి, ఎస్సై పి. చంద్రకుమార్, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, లైజన్ ఆఫీసర్ పి. కోటేశ్వర రావులను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

## మాజీ సర్పంచ్ పై కేసు నమోదు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని వల్లంపట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మూడు తరగతి గదులు మరియు విద్యార్థుల భోజనశాలకు తాళం వేసిన మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య మరియు ఆమె భర్త వెంకట నర్సింహారెడ్డి పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ఐ అశోక్ గురువారం తెలిపారు. విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసినందుకు గాను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడు మృతి

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన రహదారిలో నివాసం ఉండే యజ్ఞంభట్ల నారాయణ (68) అనే వృద్ధుడు బుధవారం రాత్రి వడ దెబ్బతో మృతి చెందాడు. మృతుడు బుధవారం వ్యక్తిగత పనుల నిమిత్తం ఎం డలో బయటకు వెళ్ళి సాయంత్రం ఇంటికి వచ్చి అస్వస్థతకు గుర య్యాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్టు ధృవీకరించారు. మృతుడి కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## క్షుద్రపూజల కలకలం

శివగాంళపల్లిలో గ్రామస్తుల భయందోళన

మూఢనమ్మకాలపై కొరవడిన అవగాహన



**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని శివంగాళపల్లి గ్రామంలో కలకలం రేపుతున్నాయి. గ్రామశివారు నుండి అక్కపల్లి గ్రామానికి వెళ్లే దారిలో మేక తలకాయ, మాంసం పెట్టి పసుపు, కుంకుమ చల్లిన దృశ్యం చూసిన వాహనదారులు గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. గత కొద్ది రోజులుగా ఇలాంటి సంఘటనలు చోటుచేసుకోవడమే కాకుండా మేక తలకాయతో క్షుద్రపూజలు చేయడంపై గ్రామస్తుల్లో అందోళన నెలకొంది. ప్రపంచమంతా సాంకేతిక రంగంలో దూసుకుపోతుండగా గ్రామంలో మాత్రం మూఢనమ్మకాలు మంత్రాలు తంత్రాలు అంటూ నీడల్లోనే జనం కొనసాగడం శోచనీయం. మూఢ నమ్మకాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రమాదాల నివారణకే అరైవ్ అలైవ్

## డ్రైవర్లకు ఉచిత నేత్ర పరీక్షలు.

## మెట్‌పల్లి డీఎస్పీ ఏ. రాములు.



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాల నివారణకే అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా డ్రైవర్ లకు ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగిందని మెటుపల్లి డీఎస్పీ ఏ. రాములు అన్నారు.జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆర్టీసీ బస్సు, లారీ,ఆటో, టాక్సీ డ్రైవర్లకు ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని సాయి శ్రీనివాస ఆసుపత్రి వైద్యులు నిర్వహించారు. నేత్ర వైద్య శిబిరంలో బస్సు,లారీలు, ఆటోలు,టాక్సీల డ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకోగా.. డ్రైవర్లకు ఆధునిక పరికరాలతో కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి సూచనలు ఇవ్వడంతో పాటు,చూపు సమస్యలు ఉన్నవారికి ఉచితంగా కళ్లద్దాలు మందులు అందజేశారు. కార్యక్రమానికి మెట్‌పల్లి డీఎస్పీ ఏ.రాములు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..గ్రామం నుంచి జిల్లా స్థాయి వరకు రోడ్డు భద్రతా వ్యవస్థలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈకార్యక్రమాలు చేపట్టినట్లు,వాహన డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణపై కూడా దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాలు ఎప్పుడు,ఎలా జరుగుతాయో ముందుగా ఊహించలేమని,నివారణ చర్యలు అత్యంత కీలకమని స్పష్టం చేశారు.చిన్న నిర్లక్ష్యాలే పెద్ద ప్రమాదాలకు దారితీస్తాయని, అలాంటి సంఘటనల వల్ల కుటుంబాలకు తీరని నష్టం కలుగుతుందని అన్నారు. ప్రతి డ్రైవర్ బాధ్యతాయుతంగా వ్యవహరించి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని,రోడ్డు ప్రమాదాలలో అధిక శాతం, అతివేగం,మద్యం సేవించి వాహనం నడపడం,మొబైల్ ఫోన్ వినియోగం,కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయడం వలననే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు నడిపే డ్రైవర్లు,దీర్ఘదూర ప్రయాణాలు చేసే లారీ, బస్సు డ్రైవర్లు క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించు కోవాలని సూచించారు.డ్రైవింగ్ సమయం లో స్పష్టమైన చూపు లేకపోతే,ట్రాఫిక్ సిగ్నల్స్,రోడ్ సైన్ బోర్డులు, ముందున్న వాహనాలు సరిగా కనిపించక ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని అన్నారు. అందువల్ల డ్రైవర్లు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, సమయాను కూలంగా వైద్య పరీక్షలు చేయించు కోవడం అత్యంత అవసరమని తెలిపారు. డ్రైవర్లు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారానే ప్రమాద రహిత సమాజాన్ని నిర్మించగలమని ఆయన స్పష్టం చేశారు.సి.ఐ. అనిల్ కుమార్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించడంతో పాటు, శారీరక దృఢత్వం కూడా ముఖ్యమేనని,డ్రైవర్ల క్షేమం కోరి ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని,దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.ఎస్.ఐ. కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించగా, సాయి శ్రీనివాస కంటి ఆసుపత్రి అధినేత బెజ్జారపు శ్రీనివాస్,వారి 8 మంది వైద్య బృందం ఆధునిక పరికరాలతో 108 మంది డ్రైవర్లకు పరీక్షలు నిర్వహించారు.కంటి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడంతో పాటు, అవసరమైన వారికి కళ్లద్దాలను అందజేశారు. ఈకార్యక్రమ లో మెటుపల్లి పోలీసు సిబ్బంది, డ్రైవర్లు,తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## మెట్‌పల్లిలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక సమావేశం నిర్వహణ

మెట్ పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక (99 రోజుల కార్యచరణ ప్రణాళిక)లో భాగంగా మున్సిపల్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. పట్టణ అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు, మౌలిక వసతుల విస్తరణపై కూడా అవగాహన కల్పించారు. ఇక వివిధ శాఖలకు చెందిన అధికారులు తమ తమ విభాగాల పరిధిలో జరుగుతున్న పనులు, భవిష్యత్ ప్రణాళికలను ప్రజలకు తెలియజేశారు. ప్రజలు ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి , వార్డ్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్‌పీలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలన ; ఆర్డీవో నరసింహ రావు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తుందని, ప్రజాపాలన 99రోజుల ప్రత్యేక కార్యక్రమం ద్వారా క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనులను వేగవంతం చేయడం జరుగుతుందని ఆర్డీవో నరసింహ రావు అన్నారు.మండలంలోని వెల్లుల్ల గ్రామ శివారు వీఆర్ఎం గార్డెన్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మార్చి 6,2026నుండి జూన్ 12,2026 వరకు జరిగే 99రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల ప్రస్తుత పథకాలు రైతు భరోసా,మహాలక్ష్మి పథకం,ఇందిరమ్మ ఇండ్లు,గృహ జ్యోతి,సన్నరకం వరి బోనస్, చేయూత పెన్షన్,కల్యాణ లక్ష్మి /షాదీ ముబారక్,మహిళా శక్తి బ్యాంకు లింకేజీ,వడ్డి లేని రుణాలు,ఇందిరమ్మ చీరలు,కొత్త రేషన్ కార్డులు, తదితర పథకాల గురించి చర్చించి,రాబోయే



పథకాల గురించి వివిధ శాఖల అధికారులు వివరిస్తూ,ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు.ఈకార్యక్రమలో తహశీల్దార్ నీత,ఎంపిడివో మహేశ్వర్ రెడ్డి,మండల వైద్యాధికారి ఎలాల అంజిత్ రెడ్డి,మండల వ్యవసాయాధికారి దీపిక,ఎంఈవో కనకతార,ఆర్ డబ్ల్యూఎస్ ఏఈఈ లు రాజేందర్,వింధ్య,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకయ్య,హౌసింగ్ ఏఈ శరత్,ఏపిఎం అశోక్,వివిధ శాఖల అధికారులు,మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్ లు, తదితరులు పాలొగొన్నారు.

## ప్రజా సంక్షేమంలో భాగంగా కంటి పరీక్షలు



**మెట్‌పల్లి,ప్రభాతవార్త:** ప్రజల సంక్షేమంలో భాగంగా ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసామని సర్పంచ్ చేపూరి సుమలత జీవన్ రెడ్డి అన్నారు.మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సర్పంచ్ చేపూరి సుమలత జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో మెట్పల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు అధ్యక్షతన గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు.కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కంటిడాక్టర్ ప్రభాకర్ పెద్దాపూర్ గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మల శ్రీనివాసరావు మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ సభ్యుల అందరి సహకారంతో క్యాంపు నిర్వహించడం జరిగిందని, గ్రామాలలో లయన్స్ సేవలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం,క్యాన్సర్ నిర్ధారణ సేవా కార్యక్రమం, గుండె సంబంధించిన పరీక్ష ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడంలో లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పిల్లి చిన్న మల్లేశం,పంచాయతీ కార్యదర్శి ఆశీఫ్ బేగ్,లయన్స్ క్లబ్ సెక్రటరీ సురకంటి జై పాల్ రెడ్డి,ట్రెజరర్ వేములవాడ చంద్రశేఖర్,సభ్యులు పోలీస్ శ్రీనివాస్,ఏపూరి శ్రీనివాస్, తేలుకంటి గంగాధర్,కోరుపు వెంకటేష్,దండుగుల శ్రీనివాస్,పిల్లి పెద్ద మల్లేష్, విలాస్, కాటిపల్లి రఘుపతి రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## పోషణ పక్వాడ కార్యక్రమం

**మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త**



: మెట్పల్లి ఐ సి డి ఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ఆదేశానుసారం ఏప్రిల్ 8వ తేదీ నుండి 23 వరకు నిర్వహించే కార్య క్రమంలో భాగంగా గురువారం మెట్పల్లి పట్టణం లో గాజులపేట అంగన్వాడి సెంటర్లో పోషక అవగాహన కార్యక్రమం పిల్లలకు, తల్లులకు, గర్భిణీలకు బాల్య రంభ సంరక్షణ మరియు విద్యపై అవగాహన కల్పించడం జరిగింది. తల్లిదండ్రులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలని అవగాహన చేయించడం జరిగింది. పిల్లలకు వీలైనంత వరకు ఇంట్లో వండిన పోషకాలు విలువలు ఉన్న ఆహారాన్ని అందించాలని బయట దొరికే జంక్ ఫుడ్ ప్యాకేజీ ఆహార పదార్థాలు తగ్గించి స్థానికంగా లభించే చిరుధాన్యాలు కూరగాయలు మరియు పళ్ళను ఆహారాల్లో భాగంగా చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెట్పల్లి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ మనమ్మ పాల్గొని అందరికీ అవగాహన కల్పించారు. సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి ,మాధస్తు లక్ష్మి, ఆయా శిరీష, భూలక్ష్మి, తల్లులు గర్భిణులు పిల్లలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వైభవంగా పోతురాజు విగ్రహ ప్రతిష్టాపన

**మల్లాపూర్, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పెద్ద చెరువు సమీపంలో శ్రీపోతురాజు స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన గురువారం వైభవంగా జరిగింది. వేదమంత్రాల నడుమ ప్రధాన అర్చకులు కార్య క్రమాన్ని నిర్వహించగా, గ్రామ దేవతల రక్షకుడిగా, గ్రామ ప్రజల ఆశీర్వాదంతో పోతు రాజు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ.. గ్రామదేవతల (గంగమ్మ, పోలేరమ్మ) తమ్ముడిగా పోతురాజును భావిస్తారని,బోనాల పండుగలో పోతురాజుల పాత్ర ఎంతో ప్రధానమైనది అని అన్నారు.ఈ కార్యక్రమం లో ద్యావతి ఉమేష్, ద్యావతి శ్రీనిత్, ద్యావతి శ్రీనివాస్, ద్యావతి ప్రణయ్,దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సంగ రాజం యాదవ్,బీ.జే.పీ మండల అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పూండ్ర లక్ష్మా రెడ్డి,భా.రా.స నాయకులు ముద్దం శరత్ గౌడ్, వార్డు సభ్యులు కొంపెల్లి రాకేష్,ముష్కరి రమేష్,ఎం. డీ.షబ్బీర్,ముత్యాల గంగరాజం,అల్లె చంద్రయ్య, భుక్యా శేఖర్,,శనిగారపు నరేష్ క్యాతం శ్రీనివాస్ రెడ్డి,గడ్డం శ్రీనివాస్ రెడ్డి, బండారి రమేష్,ఎర్ర భూమయ్య, తొగరి నరేష్,సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## డబ్బాలో చలివేంద్రలు ఏర్పాటు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :** మండలంలోని డబ్బా గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ ఉపసర్పంచ్ రాపల్లి మహేష్, వార్డు సభ్యులు బైండ్ల విశాల్, బత్తిని మనోజ్ చలివేంద్రాలను ఏర్పాటుచేశారు. డబ్బా గ్రామంలో గాంధీ సమీపంలో ఒకటి, గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో మరొకటి ఏర్పాటుచేసి డబ్బా గ్రామ విడిసి అధ్యక్షులు బైండ్ల సంజీవ్, పుప్పాల గజేందర్‌ల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ పెరుగుతున్న ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేసిన వీరిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కంటం రమేష్, లింగంపల్లి గంగాధర్, మాజీ ఎంపీటీసీ శాంత జీవన్, గ్రామ పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో ప్రగతికే ప్రాధాన్యత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల కేంద్రంలోగురువారం నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్ అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు.రోడ్డు భద్రత నియమాల గూర్చి అధికారులు వివరించారు.పలు అంగన్వాడీ కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలు అందించారు.దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు.ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఇప్పటి వరకు 11,756!!మందికి ఇందిరమ్మ చీరలు, 17,883!!మందికి రైతు భరోసా,5,745!!మందికి రైతు రుణ మాఫీ,593 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు తెలిపారు.మహాలక్షి ్మ కిం!!ద8,985!!మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని,గృహ జ్యోతి పథకం కింద 9572 మందికి ఉచిత విద్యుత్,77!!మందికి సన్నరకం వరి బోనస్ అందిందని వివరించారు.చేయూత పెన్షన్స్ 7,915!!మందికి



అందుతుందని,మండలంలోనూతనంగా!!1,974!!మందికి తెల్లరేషన్ కార్డులు పొందారని తెలిపారు.771!!మందికి కళ్యాణలక్షి ్మ,షాదీ ముబారక్ పంపిణి చేశామని వెల్లడించారు

**ఆకట్టుకున్న స్టాళ్లు**

వ్యవసాయ,ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో ఆయిల్ పామ్,పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్,నానో యూరియా విశేషాలు వెల్లడించారు. స్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ,మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు,ఆహార పదార్థాల స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలోజడ్పీ సీఈవో వినోద్ కుమార్,మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ,తహసిల్దార్ సురేష్,సర్పంచ్ రాజు,ఎస్ ఐ అశోక్,సీడీపీవో ఉమారాణి,ఎంపీడీఓ శశికళ,వైద్యాధికారి జీవనజ్యోతి,ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుక ట్రాక్టర్ ఆపడానికి యత్నం

**తహశీల్దార్‌పైకి దూసుకొచ్చిన ఇసుక ట్రాక్టర్...తృటిలో తప్పిన ప్రమాదం**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త**

అక్రమ ఇసుక రవాణా దారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఆపబోయిన తహశీల్దార్‌పైకి అది దూసుకొచ్చిన సంఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ ప్రమాదం నుంచి తహశీల్దార్ మహేష్ తృటిలో తప్పించుకున్నారు.మానేరు వాగు నుంచి సాయి నగర్ మీదుగా నిరంతరం ఇసుక ట్రాక్టర్లు వెళ్లడం వల్ల ఆ ప్రాంతమంతా దుమ్ముతో నిండిపోతోందని, తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన తహశీల్దార్ మహేష్, బుధవారం మధ్యాహ్నం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. అక్కడ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి, దుమ్ము నివారణకు మట్టి రోడ్డుపై నీళ్లు చల్లించారు.అనంతరం తిరిగి వెళ్తున్న క్రమంలో, మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఎదురుగా వస్తున్న ఒక ఇసుక ట్రాక్టర్‌ను తహశీల్దార్ గమనించారు. దాన్ని ఆపాలని ఆయన సైగ చేయగా, అనుమతి పత్రాలు లేకపోవడం, పైగా డ్రైవర్ వద్ద లైసెన్స్ కూడా లేకపోవడంతో డ్రైవర్ ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యాడు. కంగారులో సడన్ బ్రేక్ వేయడంతో



ట్రాక్టర్ నియంత్రణ కోల్పోయి తహశీల్దార్ కారు పక్క నుంచి వేగంగా దూసుకెళ్లింది. కారుకు అత్యంత సమీపం నుంచి ట్రాక్టర్ వెళ్లడంతో తహశీల్దార్‌తో పాటు సిబ్బందికి పెద్ద ప్రమాదం తప్పినట్లయిందిఈ సందర్భంగా తహశీల్దార్ మహేష్ మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తామని, అక్రమ రవాణాను అరికట్టేందుకు తనిఖీలు ముమ్మరం చేస్తామని స్పష్టం చేశారు. ఈ సంఘటనపై డ్రైవర్ యజమాని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ తెలిపారు .

## విజేతలకు ట్రోఫీ అందజేత

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



కేసీఆర్ క్రికెట్ కప్ టోర్ని ఫైనల్ లో విజేతగా నిలిచిన ముస్కానిపేట జట్టుకు స్థానిక మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 50 వేల రూపాయల నగదుతో పాటు ట్రోఫీని గురువారం అందించారు. అదే విధంగా ద్వితీయ స్థానములో నిలిచిన ఇల్లంతకుంట జట్టుకు 20 వేల రూపాయల నగదు,ట్రోఫీ అందజేశారు.ఫైనల్ టోర్నమెంట్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన ముస్కానిపేట క్రీడాకారుడు తునికి అజయ్ కి మ్యాన్ అఫ్ ది మ్యాచ్,మ్యాన్ అఫ్ ది సిరీస్ ట్రోఫీతో పాటు 5 వేల రూపాయల నగదు బహుమతి అందజేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోజిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు సిద్ధం వేణు,నాయకులు మోహనరావు, నాగరాజు,ప్రవీణ్,లక్ష్మారెడ్డి,ఉడుతల వెంకన్న,అనిల్,గొడుగు తిరుపతి,ఏంద్ర చందన్,సాదుల్,ప్రశాంత్,రాగటి రమేష్,ప్రశాంత్,తూటి పర్శరాము,రవీందర్ రెడ్డి,తిరుపతి రెడ్డి, క్రీడాకారులు పాల్గొన్నారు

## ఆర్థిక సాయం అందజేత

**ముస్తాబాద్ ప్రభాత వార్త**



:పోతూగల్ గ్రామములో ఇటీవలే గుండె పోటుతో మరణించిన కొత్వాల్ లక్షి ్మ కొడుకు సురేష్ కుటుంబానికి 2010 బ్యాచ్ కి చెందిన అతని స్నేహితులు 20వేల ఐదువందల రూపాయలను,25 కేజీల బియ్యంను అందించారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి అమలు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త**

సిరిసిల్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి అమలు కార్యక్రమాలు పకడ్బందీగా అమలు జరుగుతున్నాయి సిరిసిల్ల ఆర్డిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం పట్టణంలోని సినారె కళామందిర్ లో మున్సిపాలిటీ స్థాయి ప్రజా పాలనా ప్రగతి నివేదిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ అధ్యక్షతన నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో హాజరై మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. మున్సిపల్ పరిధిలోని లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేసుకుని గృహప్రవేశాలు కూడా జరుపుకుంటున్నారని తెలిపారు.అంగన్వాడీ సెంటర్లకు మంచినీటి ఆర్వో మిషన్లను, వ్యవసాయ సహకార సంఘాలకు డ్రోన్ మిషన్లను, మహిళా శిశు వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉపకరణాలను పంపిణీ చేసి మెప్మా ఇతర ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రతిజ్ఞను ఆర్డీవో చేయించారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో నిధులు విడుదల చేసుకోవడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వంలో నిధులు లేక అభివృద్ధి జరుపుకోలేకపోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ ఫాషా , మున్సిపల్ వైస్ చైర్మన్ దార్ల సందీప్ , ఏఎంసి చైర్మన్ స్వరూప,డిఈ వాణి, ఏఈ, నరసింహస్వామి , అధికారులు సిబ్బంది , మెప్మా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త



## శ్రీగాథ లో సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**గంభీరావుపేట, ప్రభాతవార్త:**



గంభీరావుపేట మండలం శ్రీగాథ గ్రామానికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ శ్రేణులతో కలిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు గురువారం పంపిణీ చేశారు. నేరుగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఆయా చెక్కులను వారికి అందజేశారు. గురువారం రోజున ఇంటింటికి వెళ్లి అందజేశారు, ఈ సందర్భంగా రాష్ట్ర అధికార ప్రతినిధి హన్మాండ్లు మాట్లాడుతూ నిరుపేదల వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం అందించే సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్ధిదారులకు ఎంతోకొంత మేలు చేకూరుస్తుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు కు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బందేల రాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వేముల శ్రీనివాస్ గౌడ్, తొండ్ల దేవేంద్ర, నరసింహులు, సుద్దాల రాజమణి, మల్లేశం, నాయకులు బందెల ప్రదీప్, పర్ష శ్రీనివాస్, తొండ్ల స్వామి, గౌరీనేని శ్రావణరావు , బాలయ్య, గౌరీనేని నరసింగరావు, కత్తుల బాబు, బందెల నరేష్, కల్వకుంట్ల నర్సింగరావు, కల్వకుంట్ల హనుమంతరావు, వేముల రమేష్ గౌడ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిల్లులు రాలేదని పాఠశాల గదులకు తాళం వేసిన మాజీ సర్పంచ్

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

గతములోగ్రామములో చేసిన అభివృద్ధి పనుల బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య నర్సింహా రెడ్డి గురువారం తరగతి గదికి తాళం వేసి నిరసన తెలిపారు.వివరాల ప్రకారం వల్లంపట్ల ప్రభుత్వ పాఠశాలలో గతంలోరెండు తరగతి గదులతో పాటు ఒక డైనింగ్ హాల్‌ను తమ హయములో నిర్మించామన్నారు.ఈ నిర్మాణ పనులకు సంబంధించి సుమారు 22 లక్షల రూపాయల బిల్లులు గత కొంతకాలంగా ప్రభుత్వం నుండి విడుదల కాలేదు.అయితే నూతనంగా ఏర్పడ్డ పాలకవర్గం అనంతరం పంచాయతిలోనిధులు ఉన్నాయని,రికార్డు ప్రకారం ప్రస్తుత సర్పంచ్ ను పలుమార్లు అడిగిన డబ్బులు చెల్లించడం లేదని ఆరోపించారు.అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో తరగతి గదికి తాళం వేశామని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి పనులు పూర్తి చేసినా,ఏళ్ల తరబడి బిల్లులు ఆపడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసిన వాటికి కూడా ప్రభుత్వం డబ్బులు చెల్లించి కుటుంబాన్ని ఆదుకోవాలని మాజీ సర్పంచ్ కోరారు.విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ అశోక్ పాఠశాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.అయితే మండల విద్యాధికారి ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడముతో పోలీసులు గదికి వేసిన తాలాన్ని తొలగించారు

## మాజీ సర్పంచ్ పై కేసు నమోదు

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని వల్లంపట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో మూడు తరగతి గదులు మరియు విద్యార్థుల భోజనశాలకు తాళం వేసిన మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూర్య మరియు ఆమె భర్త వెంకట నర్సింహారెడ్డి పై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్ ఐ అశోక్ గురువారం తెలిపారు.విద్యార్థులను మరియు ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేసినందుకు గాను పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ పేర్కొన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**కోర్టు కేసుల్లో నేరస్థులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాల యంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షల పడేలా కృషి చేసిన పీపీలు రామకృష్ణ రావు, ప్రణయ్,రాజేష్ లను అభినందించి శాలువతో సత్కరించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ....నిందితులకు శిక్షపడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలక పాత్రని, పోలీసు అధికారులు,పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయ తో నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో



నిందితులకు జీవిత ఖైదుపడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినదనియని అన్నారు.పోలీస్ ఆదికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. గడిచిన రెండు నెలల్లో 20 కేసుల్లో నిందితులుగా ఉన్న 36 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విదించడం జరిగిందని తెలిపారు.

# నేరాల నివారణతో పాటు నేరాలను త్వరితగతిన ఛేదించాలి

## -ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. గురువారం రోజున జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ,పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ముఖ్యంగా పోక్సో,గ్రేవ్,నాన్‌గ్రేవ్, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన,సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు.జిల్లాలో వివిధ కేటగిరీలలో ఉన్న హిస్టరీ షీట్లను సమీక్షించి నేరస్తుల కదలికలపై నిఘా పెంచాలని సూచించారు. అలాగే జిల్లాల రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు.వేసవి లో జరిగే దొంగతనాల నివారణకు పగలు,రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" లో భాగంగా 99 రోజులలో పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలని,ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం,నేరాలను నియంత్రించడం,సైబర్ నేరాలపై అవగాహన కల్పించడం,రోడ్డు భద్రతా చర్యలను బలోపేతం చేయడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఇటీవల జరిగిన శ్రీరామనవమి,రంజాన్,హనుమాన్ చిన్న జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.రానున్న బక్రీద్,హనుమాన్ పెద్ద జయంతి ఉత్సవాలను కూడా ప్రణాళిక ప్రకారం శాంతియుతంగా నిర్వహించేందుకు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు ఎక్కడా శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అన్ని స్థాయిల్లో సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అదికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు.ఈ సమావేశంలో ఎస్ బి డిఎస్పీ వెంకటరమణ, సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ జగిత్యాల మెట్ పల్లి డిఎస్పీ లు రఘు చందర్,రాములు ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# గొండుగూడెంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ

**బీర్‌పూర్ ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం గొండుగూడెం గ్రామం లో ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యం లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా బుధవారం (అసంక్రామ్య వ్యాధుల నివారణ) వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పలు రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిబిరంలో సుమారు 50 మంది గ్రామస్థులకు వైద్య బృందం స్క్రీనింగ్ నిర్వహించింది. ప్రధానంగా రక్త పరీక్షలు, షుగర్ మరియు బీపీ (రక్తపోటు) పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన సూచనలు మరియు మందులను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పురుక దీప కల్పనరాంచందర్ మాట్లాడుతూ ప్రజలు తమ ఆరోగ్యంపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెంద్రం సీతారాం, వార్డు మెంబర్లు, ఏం.ఎల్.హెచ్.పి సరిత, ఏ ఎన్ ఎం జయమని, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్ ప్రమీల, గ్రామ యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గ్రామ గ్రామానికి బౌద్ధ ధమ్మ పదం

## -బి.ఎస్.ఐ జిల్లా అధ్యక్షుడు కాయితి శంకర్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా భారతీయ బౌద్ధ మహాసభ కమిటీ ఆధ్వర్యంలో శ్రీగ్రామ గ్రామానికి బౌద్ధ ధమ్మ పదం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాయితి శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బుద్ధుని బోధనలైన కరుణ,మైత్రి, శీలం సందేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా వచ్చే మే నెల 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు జిల్లాలోని ఎంపిక చేసిన గ్రామాల్లో ఈ ధమ్మ కార్యక్రమాలు కొనసాగుతాయని ఆయన పేర్కొన్నారు.ఈ పర్యటనలో బుద్ధగయకు చెందిన ప్రముఖ బౌద్ధాచార్యులు బంతే సత్యబోధి పాల్గొని ప్రజలకు బుద్ధుని ప్రవచనాలను వివరిస్తారు. కార్యక్రమం ముగింపు రోజైన మే 7వ తేదీన ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభను నిర్వహించనున్నట్లు శంకర్ వెల్లడించారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా మహారాష్ట్రలోని భారతీయ బౌద్ధ మహాసభ కేంద్ర కార్యదర్శి చంద్రబోధి పాటిల్,మధ్యప్రదేశ్ రాష్ట్ర బి.ఎస్.ఐ అధ్యక్షుడు,బీహార్‌కు చెందిన బంతే ఉజ్వల్ కుమార్ విచ్చేసి ప్రసంగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఐ జిల్లా కార్యదర్శి మెట్టు దాస్, ఇతర సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థులను అభినందించిన అదనపు కలెక్టర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ మైనారిటీ గురుకులం విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా 2026 ఏప్రిల్ 16 వ తేదీన జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.రాజ గౌడ్ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి, సన్మానించారు.ఈ వార్షిక పరీక్షల ఫలితాల్లో కుమారి నేల్లెంకల నందిత అనే ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థిని 470 మార్కులకు గాను 466 మార్కులు



సాధించి జిల్లాలోనే ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. ఎస్. కిషోర్,ఆర్.ఎల్.సి. రమేశ్ లాల్, ప్రధానోపాధ్యాయులు టి.సుచిత్ర, కె. లక్ష్మి,కె. తిరుపతి,ఎన్. మహేం ధర్,జె. రాములు, డా. డి. రాజేందర్ ,కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను అధికారులు ఈ సందర్భంగా అభినందించారు

జగిత్యాల వార్త

# తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



తమిళనాడు ఎన్నికల ప్రచారంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం ఊపందుకుంది. ఈ క్రమంలో చెన్నై సౌత్ ప్రాంతంలోని వెల్చేరి నియోజకవర్గంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (కాంగ్రెస్) అభ్యర్థి జె.ఎం.హెచ్. హసన్ మౌలానా తరపున ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని, స్థానిక ప్రజలను కలుసుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం విషయంలో కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. అలాగే, వెల్చేరి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**



పట్టణంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి ఆధ్వర్యంలో వీధులలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఎండ మరియు వర్షం నుండి రక్షణగా ఉపయోగపడేలా పెద్ద మరియు చిన్న గొడుగుల పంపిణీ మరియు తలటోపీల పంపిణీ చేశారు సత్యసాయి సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ భక్తులందరి సహకారంతో ఇంత ఎండాకాలంలో రెక్కాడితే గాని డొక్కాడని వీధి వ్యాపారులకు ఇట్టి గొడుగుల పంపిణీ సేవతో పాటు, అలాగే వివిధ దినజన సేవలు నిర్వహిస్తామని ముఖ్యంగా రెండున్నర నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు మినరల్ వాటర్ పంపిణీ జరుగుతుందని, చెప్పులు, తల టోపీలు, బట్టర్ మిల్క్ వంటి తదితర వాటి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు ఇట్టి అన్ని సేవలకు సహకరిస్తున్న భక్తులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇట్టి సేవలో సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, గుండ రాజశేఖర్, వంగల లక్ష్మీనారాయణ, సామ సునీల్, ఠాకూర్ నారాయణ్ సింగ్ ,గూడూరు మురళీధర్ రావు, అమిరిశెట్టి ప్రభు, గట్టు రాజేందర్, రాజశేఖర్ మరియు మహిళా సభ్యులు బట్టు శ్రీలత, గుండ అర్చన, సామ రజిత, పూటూరి నాగరాణి, జిల్లా రవళి, మహంకాళి కౌసల్య, సామ లత, మాధురి,లిఖిత పాల్గొనడం జరిగింది.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలతో ప్రజలకు లబ్ధి

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. గురువారం జగిత్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

# రోడ్డు ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత..

**రహదారి నియమాలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ..**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే..**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

రోడ్డు ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం అరైవ్ అలైవ్ కింద రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సును రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ మండలంలోని రామకృష్ణ కాలనీలో వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు.దీనికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటించకపోవడం ప్రమాదాలకు ముఖ్య కారణమని పేర్కొన్నారు. డ్రైవర్లు తప్పనిసరిగా కంటి పరీక్షలు, శారీరక పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన వాహనాలను రోడ్లపైకి రాకుండా చూడాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తూ మద్యం తాగి వాహనాలు నడపకుండా చూడాలని పోలీస్ అధికారులు సూచించారు. వాహనదారులు బాధ్యతగా హెల్మెట్, సీటు బెల్ట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన గోల్డెన్ అవర్ (ఆస్పత్రికి తీసుకెళ్లే) లోపు చేయాల్సిన ప్రాథమిక చికిత్స పై ప్రజలకు అవగాహన పెంచాలని అధికారులను ఆదేశించారు. మన పరిధిలో రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఆర్టీసీ ఆర్ఎం రాజు మాట్లాడుతూ.. మనదేశంలో ఏటా రెండు లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. సురక్షి త ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సుల్లో వెళ్లాలని వివరించారు. రవాణా శాఖ ఉప కమిషనర్పెద్దింటి పురుషోత్తం మాట్లాడుతూ.. అతివేగం, అజాగ్రత్త, నిద్రలేమి, మైనర్లు వాహనాలు నడపడం కారణంగానే రోడ్డు ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయన్నారు. ఎదిగిన పిల్లలు కళ్ళముందే చనిపోతే తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదరహిత తెలంగాణకు కృషి చేయాలన్నారు. డిఎంహెచ్ఓ వెంకటరమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సీపీఆర్, ప్రథమ చికిత్స పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాద బాధితుల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు రహవీర్ పథకానికి శ్రీకారం చుట్టాయన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించే అన్ని ఆసుపత్రుల్లో రహవీర్ కింద రూ. లక్షన్నర వరకు వైద్య సహాయం అందిస్తారని వివరించారు. క్షతగాత్రులను ఆస్పత్రుల్లో చేర్చిన వారికి రహవీర్ కింద 25 వేల బహుమతి అందిస్తారని తెలిపారు. తల్లిదండ్రులకు రోడ్డు భద్రతా నిబంధనలను విద్యార్థులు వివరించాలని సూచించారు. ఈ సందర్భ ంగా విద్యార్థులు చేసిన నాటిక ఆకట్టుకుంది. అనంతరం విద్యార్థులు, శాఖల అధికారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వైద్యులు సిపిఆర్ చేసే విధానం చేసి చూపించారు. డ్రైవర్లకు సన్మానంరోడ్డు ప్రమా దాలు జరగకుండావాహనాలు నడిపిన జిల్లాలోని ఆర్టీసీ, లారీడ్రైవర్లతో పాటు ప్రైవేటు విద్యాసంస్థల డ్రైవర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీటీవో శ్రీకాంత్ చక్రవర్తి, ఆర్డీవో మహేశ్వర్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజ్ సెక్రటరీ గంద్ర శ్రీనివాస్ రెడ్డి డైరెక్టర్ వినోద్ స్థానిక సర్పంచ్ గుజ్జుల శ్వేతా రెడ్డి, రోడ్డు రవాణా శాఖ , వైద్య , ఆర్ అండ్ బి అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.



## .నాటక రంగ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

*చిగురుమామిడి, ప్రభాత వార్త:*

చిగురుమామిడి మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద కళాకారుల కమిటీ మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగు నాటక రంగ దినోత్సవం గురువారం రోజున ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయ కొట్టి పూజా కార్యక్రమం తో పాటు పాటలు పాడి ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం పంతులు జన్మదినం సందర్భంగా 2007 నుండి ఏప్రిల్ 16 ను తెలుగు నాటక రంగా దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం చాలా సంతోషమైన విషయమే కానీ మన సంస్కృతి సంప్రదాయాలను ఇతిహాసాలను జానపదాలను వేష భాషణలతోని రంగులద్దుకుని ఆ పాత్రలో లీలమై దానికి జీవం పోస్తూ కళ్ళకు కట్టినట్టు చూపెట్టె కళాకారులు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండానే అహర్నిశలు సమాజా మనుగడకై కృషి చేస్తున్నారు. అలాంటి 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు నెలకు 5000 రూపాయల పింఛను ఇవ్వాలని, యువ కళాకారులను ప్రోత్సహిస్తూ వారికి నెలకు 15 వేల రూపాయల జీవనోపాధి కల్పించాలన్నారు.కళాకారులకు వారు ఉపయోగించే భుషణలు,మేకప్ సెట్టు, వాయిద్య పరికరాలు, సౌండ్ సిస్టం తదితరమైనవి ప్రభుత్వం ఉచితంగా అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శి రాదారపు సంపత్, జిల్లా సహాయ కార్యదర్శి చందబోయిన పరశురాములు,మండల సహాయ కార్యదర్శి కుతాడి కొమురయ్య,గౌరవ సలహాదారు నిలిగొండ కిషన్, మల్లం శ్రీనివాస్, చొప్పదండి సుధాకర్,మొగిలి బొందయ్య, గందె రాములు, విశ్వనాథం సత్తయ్య, పోలోజు కుమారస్వామి,నిలిగొండ సదానందం, అనువోజు బాలకృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఇంట్లో పాడి పశువు ఉండాలి..

**పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి**

*మానకొండూర్, ప్రభాతవార్త:*

గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం కావాలంటే ప్రతి ఇంట్లో పాడి పశువు ఉండాలని, పాడి పశువుల ద్వారా కుటుంబం ఆర్థిక అభివృద్ధి చెందుతుందని పోచంపల్లి సర్పంచ్ అంబటి స్వామి అన్నారు. గురువారం మానకొండూరు మండలం పోచంపల్లి గ్రామంలో, వెటర్నరీ పాలిటెక్నిక్ కాలేజ్, కరీంనగర్ పీవీ నరసింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ అంబటి స్వామి,ఉప సర్పంచ్ కాల్వ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంబటి స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశువైద్య శిబిరాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వేసవికాలంలో పశువుల ఆరోగ్యానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాడిపశువులతో ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రైతులు ఎలాంటి పద్ధతులని అనుసరించాలో ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ రైతులకు అవగాహన కల్పించారు.ఈ పశు వైద్య శిబిరంలో 30 పశువులకి గర్భకోశ చికిత్సలు, 45 పశువులకి నట్టలు నివారణ సాధారణ చికిత్సలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ పశువైద్యాధికారి డాక్టర్ సుస్మిత, పచ్చునూర్ పశువైద్యాధికారి డాక్టర్ అరవింద్ రెడ్డి, డాక్టర్ రాధిక కిరణ్, కుమార్, పాలిటెక్నిక్ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.



## విజిలెన్స్ తనిఖీలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో విజిలెన్స్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు సోదాలు నిర్వహించారు.. సాధారణ తనిఖీ ల్లో భాగంగానే గురువారం ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తో ంది. ముఖ్యంగాభూముల రిజిస్ట్రేషన్ లో నిబంధనలు పాటిస్తున్నారా అనేలేక ప్రభుత్వ ఆదాయానికి నష్టం వాటిల్లుతుందా అనే విషయమై కార్యాలయంలో రికార్డులు తనిఖీ చేసినట్లు ఓ అధికారి పేర్కొన్నారు.జీఎస్టీ ఎగవేత,పాన్ కార్డుల వినియోగం,తదితర అంశాలతో పాటు స్టాంప్ డ్యూటీ కలెక్షన్ తీరుపై కూడా ఆరా తీసినట్లు సమాచారం.కార్యాలయంలోని ప్రతి విభాగంలో తనిఖీలు చేపట్టారు.పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడించే అవకాశం ఉంది..కరీంనగర్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో డాక్యుమెంట్ రైటర్ల జోక్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించినట్టుగా తెలుస్తోంది.కరీంనగర్ విజిలెన్స్ ఎన్ఫోర్స్ మెంట్ కార్యాలయంకి సంబంధించిన ముగ్గురు ఇన్స్పెక్టర్లు,ఇద్దరు తహసీల్దార్లు,ఏజీ,హెడ్ కానిస్టేబుల్ తో పాటు ముగ్గురు పోలీస్ కానిస్టేబుల్స్ ఈ తనిఖీల్లో పాల్గొన్నారు..



# కరీంనగర్ వార్త

## కోహిమాలో ఏఎఫ్ఐ సర్వసభ్య సమావేశం

**అథ్లెటిక్స్ అభివృద్ధిపై కీలక నిర్ణయాలు**

*కరీంనగర్ స్పోర్ట్స్,ప్రభాతవార్త:*

ఏప్రిల్ 13 నుంచి 16 వరకు నాగాలాండ్ రాష్ట్రం కోహిమాలో అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఎఫ్ఐ) సర్వసభ్య సమావేశం జరిగినట్టు జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు స్టాన్లీ జోన్స్, కార్యదర్శి సారంగపాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి నాగాలాండ్ గవర్నర్ నందకిషోర్ యాదవ్,ముఖ్యమంత్రి నెఫ్యూ రియో, ఉప ముఖ్యమంత్రి నేఇంగో పాటిల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారనీ, సౌత్ ఏషియన్ అథ్లెటిక్ ఫెడరేషన్ అధ్యక్షుడు లలిత్ కె భాను ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడినట్టు తెలిపారు. సమావేశంలో తెలంగాణ రాష్ట్రం నుండి రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నందేల్లి మహిపాల్ పాల్గొని రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించారని పేర్కొన్నారు. ఏఎఫ్ఐ సభ్యులతో కలిసి అథ్లెటిక్స్ క్రీడల అభివృద్ధి, మౌలిక వసతులు,యువతలో క్రీడాస్ఫూర్తి పెంపుపై చర్చిం చారని అన్నారు. దేశవ్యాప్తంగా అథ్లెటిక్స్ ప్రమాణాలు మెరుగుపర్చేందుకు దీర్ఘకాలిక ప్రణాళికలపై అభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. భారత అథ్లెటిక్స్ భవిష్యత్తుకు ఈ సమావేశం దిశానిర్దేశం చేస్తుందని నందేల్లి మహిపాల్ వ్యాఖ్యానించారని వెల్లడించారు.

## బిజెపి మండల ప్రధాన కార్యదర్శి భాషబోయిన ప్రదీప్ యాదవ్..

*మానకొండూర్, ప్రభాతవార్త :*



మానకొండూరు మండల బిజెపి ప్రధాన కార్యదర్శిగా భాష బోయిన ప్రదీప్ యాదవ్ ను నియామకం అయినట్లు గురువారం తెలిపారు. మానకొం డూర్ బిజెపి మండల కమిటీ నూతన కార్యవర్గంలో తమపై నమ్మకంతో బిజెపి మానకొండూర్ మండల ప్రధాన కార్యదర్శిగా తమపై నమ్మకంతో నూతన బాధ్యతలు అప్పగించిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ , జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి, జిల్లా, మండల నాయకులకు ప్రదీప్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. బిజెపి పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని ప్రదీప్ యాదవ్ తెలిపారు.

## ప్రభుత్వ పథకాలపై మండల సర్పంచులకు అవగాహన

*మానకొండూర్: ప్రభాతవార్త :*

ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మానకొండూర్ లోని రైతు వేదికలో గురువారం మండలంలోని సర్పంచ్ లతో ఎంపీడీవో వరలక్షి ్మ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. పురోగ తిలో ఉన్న పనులపై సమీక్ష నిర్వహించి,అమలులో ఉన్న సంక్షేమ పథకా లపై వివరించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఈఓ టి.పవన్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి అందించాలని మండల సర్పంచులకు, అధికారులకు తెలిపా రు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.విజయ్ కుమార్,ఎంపిడిఓ వరలక్షి ్మ ,ఎంఈఓ శ్రీనివాస్,ఎంపిఓ సతీష్ రావు,మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి..

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి డిమాండ్...

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి త్వరితగతిన కొనుగోలు వేగవంతం చేయాలని, కోతుల బెడదను శాశ్వతంగా నివారించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం కామ్రేడ్ జక్కుల రమేష్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా, ముఖ్య అతిథిగా హాజరై వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ పెట్టుబడిదారులకు అనుకూలమైన చట్టాలు, శాసన నిర్ణయాలు చేస్తున్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చిందని కొత్త చట్టాలు ముమ్మాటికి కార్మికులను మరింత కట్టు బానిసలుగా చేసే చట్టాలన్నారు. గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి, విబిజీ రాంజీ పథకాన్ని తెచ్చారని ఈ చట్టం ఉపాధి కూలీల పొట్ట కొట్టే విధంగా ఉందన్నారు. రైతు వ్యతిరేక విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టాన్ని తెచ్చారని, ఈ చట్టాలతో రైతు మెడపై ఉరితాడు బిగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీలు ఎత్తివేసి, ఉచిత విద్యుత్ రద్దు చేసే కుట్రలో భాగమేనన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం ఎప్పుడు లేనంతగా పెరిగిపోయిందన్నారు ప్రభుత్వ రంగంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేసి రైతులకు రెట్టింపు ఆదాయం సమకూర్చాలన్నారు. సీటు ప్లస్ 50!! లెక్కగట్టి మద్దతు ధరలు నిర్ణయించాలన్నారు. కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారన్నారు.మతోన్మాద ఏజెండాతో మనుధర్మ శాస్త్రాన్ని ముందుకు తెచ్చే కుటిల ప్రయత్నాలు చేస్తుందన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ అత్యున్నత రాజ్యాంగ వ్యవస్థలైన సిబిఐ, ఐటీ, ఈడి ఎన్నికల కమిషన్ తమ జేబు సంస్థలుగా బిజెపి వాడుకుంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగాల కార్మికుల పై నిర్బంధ కాండ కొనసాగిస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడమే నేరమైనట్లు ముందస్తు అరెస్టులు చేస్తుందన్నారు. ప్రజాస్వామ్య పునరుద్ధరణ అంటే అక్రమ అరెస్టు లేనా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలకు బస్సు ఫ్రీ తప్ప ఏ ఒక్క హామీ సంపూర్ణంగా అమలు కాలేదు అన్నారు. మహిళలకు నెలకు 2500, తులం బంగారం, బాలికలకు స్కూటీలు, నిరుద్యోగ భృతి, అన్ని పంటలకు బోనస్, తదితర హామీలు నేటికీ నెరవేర్చలేదన్నారు. రాబోయే కాలంలో స్థానిక సమస్యలపై ఇంటింటికి వెళ్లి అధ్యయనం చేసి వాటి పరిష్కారం కై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. జిల్లావ్యాప్తంగా కోతుల బెడద తీవ్రంగా ఉందని ప్రతి రోజు కోతుల దాడులతో అనేకమంది ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ పంటలను ధ్వంసం చేస్తూ రైతులను ఆర్థికంగా నష్టం చేస్తున్నాయన్నారు. కోతుల బెడదను శాశ్వతంగా నివారించే పరిష్కార మార్గాలు వెతికి ప్రజలకు ఇబ్బంది కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను గ్రామ గ్రామాన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేద ప్రజల దాహార్తి తీర్చే చలివేంద్రాలు, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, దండిగారి సతీష్, కన్నం సదానందం, వద్దూరి కిషోర్, గేరా రాజకుమారి, గడ్డం శోభన్, బైరం సమ్మయ్య, సిహెచ్ రామస్వామి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి వేడుకను..
# బిఆర్ఎస్ నేతలు రాజకీయ వేదికగా చేసుకోవడం సిగ్గుచేటు..

### నిప్పులు చెరిగిన కాంగ్రెస్ నేతలు...

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ దేశాలు గర్వించదగ్గ ప్రజాస్వామ్యవాది డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి రోజున ఆ మహనీయునికి దేశంలోని 140కోట్ల ప్రజలు రాజకీయాలకు, కులమతాలకు అతీతంగా ఘనంగా నివాళులు అర్పించి, ఆయన జన్మదినాన్ని భారతదేశ పర్వదినంగా జరుపుకున్నారు. అలాంటిది రాజకీయంగా సిద్ధాంతాలులేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణంలో రాజకీయ వేదికగా మల్చుకోవడం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, మున్సిపల్ కౌన్సిలర్ చందరాజు, వాసాల రామస్వామిలు బిఆర్ఎస్ నేతలపై గురువారం విలేకరుల సమావేశంలో నిప్పులు చెరిగారు. జమ్మికుంట పట్టణంలో గత ఏళ్ల తరబడి ఆనవాయితీగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నేతలు, ఉన్నతాధికారులు అంబేద్కర్ సంఘాలు, న్యాయవాదులు, ప్రజలు కార్యక్రమాన్ని నిర్వహించేవారు. ఉదయం పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద నివాళులు అర్పించిన అనంతరం ఎలాంటి సభ నిర్వహించకుండా బిఆర్ఎస్ పార్టీ స్థానిక మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్‌కుమార్ (దిలీప్) ఆధ్వర్యంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసుకున్న సభలో అంబేద్కర్ ఆశయాలను పక్కనపెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీపై కళకారులు ఇష్టానుసారంగా కించపరిచే విధంగా పాటలు పాడడం వారి విజ్ఞానానికి, అనాలోచిత విధానాలకు నిదర్శనమని చందరాజు, దేశిని కోటి, గూడెపు సారంగపాణి, వాసాల రామస్వామిలు తీవ్రంగా దుయ్యబట్టారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కుటుంబం తెలంగాణ ఇచ్చినందుకు అనాడు కేసిఆర్ ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీకి పాదాభివందనం చేసిన విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నేతలు మర్చిపోయారని కాంగ్రెస్ నాయకులు గుర్తుచేసారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులతో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలుపొందిన పాడి కౌశిక్‌రెడ్డి అంబేద్కర్ జయంతి రోజున అంబేద్కర్ సిద్ధాంతాలు, ఆయన ఆశయాలను ప్రజల్లోకి లోతుగా తీసుకెళ్లి అణగారిన ప్రజల అభివృద్ధికోసం కృషి చేయవల్సింది పోయి, కాంగ్రెస్ పార్టీ నేతలపైన, హుజూరాబాద్-సిర్సపల్లి సరిహద్దులో నిర్మించతలపెట్టిన డంపింగ్ యార్డు గురించి అంబేద్కర్ జయంతి సభలో ఇష్టానుసారంగా మాట్లాడడం ఎమ్మెల్యే స్థాయికి తగ్గ పనికాదని, ఆయన ఆత్మవలోకనం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు సారంగపాణి, కోటి, చంద రాజు, రామస్వామిలు తీవ్రంగా దుయ్యబట్టారు. డంపింగ్ యార్డు ఏ ప్రభుత్వ హాయాంలో ఎన్నడు జీవోలు బయటకెళ్లాయి..? ఎవరు వాటిని తీసుకువచ్చారు..? అప్పుడు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉందా..? లేదా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందా..? అప్పుడు ఇక్కడ ఏ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు ఉన్నారు..? ఒక్కసారిగా గుండెల మీద చేయివేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేసారు. కళాకారులు అన్ని వర్గాలకు సంబంధించిన వారని, ఏ ఎండకు ఆ గొడుగు పట్టి, ఒక గొప్ప మహనీయుని జన్మదిన వేడుకలో తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీని పాటల రూపంలో విమర్శించడం ఆయన దిగజారినతనానికి నిదర్శనం అన్నారు. తక్షణమే వేదికపై సోనియాగాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకులు క్షమాపణలు చెప్పాలని లేనిపక్షంలో జరగబోయే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని కాంగ్రెస్ నేతలు హెచ్చరించారు.



హుజూరాబాద్ వార్త



### ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థినికి సన్మానం...

**జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త:**

ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో తెలంగాణ రాష్ట్రంలో మూడవ(3) ర్యాంక్ సాధించిన జమ్మికుంట పట్టణంలోని శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాల్యాయ విద్యార్థిని గుడికందుల హర్షిని ని గురువారం శ్రీ



సరస్వతి శిశు మందిర్ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జాతీయ విద్యా విధానంలో శ్రీ సరస్వతి విద్యాపీఠాలు విలువలతో కూడిన విద్యలను అందిస్తుందని అందుకే ఇంటర్మీడియట్లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి హర్షిని ముందు ఉందని కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్ , ప్రబంధకారిణి కార్యదర్శి దాసరి రవీందర్, బచ్చు శివకుమార్, కనుమల్ల గణపతి, దయ్యాల ప్రభాకర్, ఎక్కడి రఘోత్తరెడ్డి, మెరుగు కృష్ణార్జున రావ్, ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### కమలాపూర్ దవాఖానకు డయాలసిస్ సెంటర్:

### పేదలకు వైద్యం అందించేందుకు ముందుకు

**కమలాపూర్: ప్రభాత వార్త.**

హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కమలాపూర్ దవాఖానకు డయాలసిస్ సెంటర్ మంజూరు చేయించారు. పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా


GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HEALTH, MEDICAL & FAMILY WELFARE (E) DEPARTMENT

ORDER:

::2::

v. The service providers shall establish, operate and maintain the dialysis units including supply of machines, RO plant, consumables and manpower as per contractual terms under PPP mode.

6. The Chief Executive Officer, AAHCT; the Managing Director, TGMSIDC; the Director of Medical Education, the Commissioner, TVVP and the Director of Public Health & Family Welfare shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

Dr. CHRISTINA Z. CHONGTHU
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Chief Executive Officer, Aarogyasri Health Care Trust, Hyderabad
The Managing Director, TGMSIDC, Hyderabad
The Director of Medical Education, Hyderabad
The Commissioner, Telangana Vaidya Vidhana Parishad, Hyderabad
The DPH&FW, Hyderabad
The Director, NIMS, Hyderabad

ముందుకు వెళ్తుందని ప్రణవ్ తెలిపారు.ఇప్పటికే జమ్మికుంట(15), హుజూరాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30లక్షలు కేటాయించగా, తాజాగా హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, కమలాపూర్ దవాఖానలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేసింది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి.ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా, దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఈ విషయమై పలుమార్లు దృష్టికి తీసుకెళ్ళగా, దానికి సానుకూలంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశారు.దీనిపై హర్షం వ్యక్తం చేశారు ప్రణవ్. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.పేదలకు అందించే వైద్య, విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

# తక్షణ వైద్యంతోనే రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణ రక్షణ

**పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**



తక్షణ వైద్యంతోనే రోడ్డు ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడవచ్చుని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, ఎస్ ఐ రమేష్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీసీపీ బి. రామ్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రమాదాల అనంతరం అందించే తక్షణ వైద్య సహాయం అత్యంత కీలకమని వివరించారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్ గా పరిగణిస్తారని, ఆ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలు కాపాడే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వైద్య సిబ్బంది వేగవంతమైన స్పందనతో అత్యవసర చికిత్స అందించాలని, అవసరమైనప్పుడు బాధితులను సమయానికి రిఫర్ చేయడం వంటి అంశాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల తీవ్రతను తగ్గించడంలో ట్రాఫిక్ నియమాల పాటింపు అత్యవసరమని పేర్కొన్నారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మితిమీరిన వేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపకూడదనే విషయాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని కోరారు. వైద్య సిబ్బంది కూడా ఆసుపత్రికి వచ్చే ప్రజలకు ఈ విషయాలపై సూచనలు ఇస్తూ చైతన్యం తీసుకురావాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్, వైద్య విభాగాల మధ్య సమన్వయం ఎంత ముఖ్యమో వివరిస్తూ, రెండు విభాగాలు కలిసి పనిచేస్తేనే అరైవ్ అలైవ్ లక్ష్యాన్ని సాధించవచ్చుని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరఎమఓ, ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, సబఇన్స్పెక్టర్ రమేష్, పోలీస్ సిబ్బంది, సుమారు 80 మంది వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్నారుల వికాసానికి అంగన్‌వాడీలే పునాది

ఘనంగా పోషణ్ పక్వాడా వేడుకలు

గర్భిణులకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రాశన

పాల్గొన్న కార్పొరేటర్ కావ్య

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**



చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి, గర్భిణుల ఆరోగ్య సంరక్షణకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని రామగుండం 42వ డివిజన్ కార్పొరేటర్ పాతపెల్లి కావ్య సుధాకర్ అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి అలేఖ్య పటేల్ సూచనల మేరకు పోషణ్ పక్వాడా2026 కార్యక్రమంలో భాగంగా గురువారం 42వ డివిజన్ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ కావ్య మాట్లాడుతూ.. పిల్లల మెదడు పెరుగుదల, శారీరక దృఢత్వంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ముఖ్యంగా మొదటి ఆరేళ్ల వయసులో అందించే పోషకాహారం వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షిరీన్ మాట్లాడుతూ.. పిల్లలను క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని, అక్కడ అందించే పౌష్టికాహారం మరియు ఆటపాటల ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. కనువిందుగా వేడుకలు:ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా ఖిశ్రీమంతంఖి నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాశన, మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ఖిఅక్షరాభ్యాసంఖి వేడుకలను శాస్త్రోక్తంగా జరిపారు. తల్లులలో అవగాహన పెంచేలా చిన్నారుల మెదడు వికాసం మరియు శారీరక ఎదుగుదలపై ప్రత్యేక ప్రసంగాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పి. శీతల, ఎం. రమాదేవి, ఎం. నిర్మల, కె. భాగ్యలక్ష్మి, బి. రాధ, టి. సునీతా దేవి మరియు ఆయాలు, చిన్నారుల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,**

**ఎంపీడీవో దివ్యదర్శనరావు**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:**



ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని ఎంపీడీవో దివ్యదర్శనరావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గురువారం స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్‌లో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో ఉన్న సమస్యలను ప్రత్యక్షంగా గుర్తించి వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని వివరించారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమస్యలను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేసే దిశగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సేవలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. మండల, మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులపై సమావేశంలో సమగ్రంగా చర్చించి, తదుపరి కార్యాచరణపై నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ రమేష్, తహసీల్దార్ బషీరొద్దీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మండల విద్యాధికారి రాజయ్య, సిఐ సుబ్బ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ‘ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక’ మండల స్థాయి సమావేశం



**పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా గురువారం పెద్దపల్లి మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. కూనారం రోడ్డులోని ఆర్కే గార్డెన్స్‌లో ఎంపీడీవో కె. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రజా పరిషత్ సీఈవో కె. నరేందర్, మండల ప్రత్యేక అధికారి జే. రాజేశ్వర్ (పీడీ హౌసింగ్), డీసీపీ బి. రాంరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతు భరోసా, సన్నవడ్ల బోనస్, చేయూత పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, నూతన రేషన్ కార్డులు, వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీపై ఆయా శాఖల అధికారులు లబ్ధిదారుల వివరాలను, అందిన సబ్సిడీ మొత్తాలను వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై పీడీ హౌసింగ్ కూలంకషంగా అవగాహన కల్పించారు. ఇదే వేదికపై సీడీపీఓ కవిత, సమగ్ర శిశు రక్షణ పథకం అధికారి నిర్మల ఆధ్వర్యంలో ‘మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ’ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపి జి. కృష్ణ, రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై మల్లేష్, తహసీల్దార్ రాజయ్యతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల ప్రతినిధులు, ఉపాధి హామీ సిబ్బంది, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# వికటించనున్న ఎండలు

జాగ్రత్తలు పాటించండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి

మండల వైద్య అధికారి డాక్టర్ సంపత్ రెడ్డి



**జూలపల్లి, ప్రభాతవార్త:**

వేసవికాలంలో ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జూలపల్లి మండల వైద్య అధికారి డాక్టర్ సంపత్‌రెడ్డి ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ఆ సమయంలో అత్యవసరమైతే తప్ప వృద్ధులు, గర్భిణీలు, చిన్నపిల్లలు బయటకు రాకూడదని ఆయన కోరారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా గొడుగు, టోపీ ధరించాలని, ఎండ వేడి నుండి తలని రక్షించుకోవాలని సూచించారు. దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒకసారి మంచి నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవాలని, నిమ్మరసం, ఓఆర్ఎస్ ద్రావణం, కొబ్బరి నీళ్లు, మజ్జిగ తీసుకోవడం వల్ల శరీరానికి శక్తి అందుతుందని తెలిపారు. నూలు దుస్తులు ధరించాలని, అధిక ప్రోటీన్ కలిగిన ఆహారం కంటే తేలికపాటి ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఒకవేళ ఎవరైనా అలసట, తలతిరగడం, అధిక జ్వరం, వాంతులు వంటి లక్షణాలతో ఇబ్బంది పడితే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. వడదెబ్బ తగిలిన వ్యక్తిని వెంటనే నీడలోకి చేర్చి, తడి వస్త్రంతో శరీరాన్ని తుడవాలని, వైద్యుల సలహా లేకుండా ఎటువంటి మందులు వాడకూడదని మండల వైద్య అధికారి ప్రజలను అప్రమత్తం చేశారు.

# ఓదెలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ లో మండల పరిషత్ అధికారి వి. అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటుచేసిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక మండల స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ శాఖల మండల అధికారులు తమ నివేదికలు వివరించారు ఎస్సై రమేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రమాదాలు జరగకుండా మైనర్ డ్రైవింగ్ నిషేధమని అలాగే స్పెషల్ డ్రైవింగ్ చేస్తున్నామని ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు అనిల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని ముఖ్యంగా గ్రామాలలో పారిశుద్ధం విషయంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని అలాగే ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా మండలం ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జే రంగారెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ సన్న వడ్లకు బోనస్ చేయూత పింఛన్ గృహజ్యోతి కళ్యాణ లక్ష్మి షాదీ ముబాకర్ కొత్త రేషన్ కార్డులు అలాగే రేషన్ కార్డ లబ్ధిదారులకు సన్న బియ్యం మొదలగు పథకాలు అమలు అవుతున్నాయని రానున్న రోజులలో కొత్త పథకాలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద ఐదు లక్షలు ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు అల్పాహార పథకం అలాగే మధ్యాహ్న భోజనం దివ్యాంగులైన ఇంటర్మీడియట్ విద్యార్థులకు రేట్రో పిట్టెడు మోటరైజుడు వాహనాలు పంపిణీ ఈ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయటానికి సిద్ధమవుతుందని చెప్పారు. మండల ప్రత్యేక అధికారి బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి జే రంగారెడ్డి, తహసిల్దార్ ధీరజ్ కుమార్, ఎస్సై డికొండ రమేష్, ఏవో బి భాస్కర్, ఎంఈఓ వై రమేష్, వివిధ గ్రామాల సర్పంచులు కనికి రెడ్డి సతీష్, పిట్టల రవికుమార్, గంగిశెట్టి ప్రభాకర్, గోలి లింగారెడ్డి, తంగెళ్ల నరసింహారెడ్డి, సిట్ల రాము, ఆవాల ప్రసాద్, రాగిడి మంగ, జీల రమేష్, చొప్పరి సంధ్యారాణి, పుప్పాల స్వప్న , గ్యార వేణి విజయ, మధ్యన వేణి రవి, బొంగోని రమ, పడాల భాగ్యలక్ష్మి, అంబాల సారమ్మ, కంకణాల లావణ్య, రంగు మల్లేష్ , గుగులోతు నిమ్మ, కొప్పుల పద్మ, తో పాటు ఇతర శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు



## పిల్లల ఎదుగుదల పట్ల బాల్య దశ నుండే తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

**అంగన్ వాడి సూపర్వైజర్ పవిత్ర**

మల్యాల/ ప్రభాతవార్త



ఆరేళ్లలోపు పిల్లల బాల్య దశ నుండే పోషకాహారాలు, ఆరోగ్య సంరక్షణపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని మల్యాల మండల అంగన్ వాడి మండల సూపర్వైజర్ పవిత్ర అన్నారు, గురువారం మండలంలోని తక్కలపల్లి గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు, చిన్నారుల ఎదుగుదల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని ఈసీసీ విద్య చిరుధాన్యాలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు, సర్పంచ్ లత మాట్లాడుతూ, పూర్వ ప్రాథమిక విద్య ప్రాముఖ్యతపై వివరించారు, అనంతరం పలువురు చిన్నారులకు కేంద్రంలో అన్న ప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ శంకరయ్య అంగన్వాడి టీచర్లు కటకం రజిత ,మమత, బాబాయి కార్యకర్తలు లక్ష్మీ ్మ పుష్పలత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు,

## జాతీయ రహదారి పనులను వేగవంతం చేయాలి

**కేంద్రమంత్రి బండిని కోరిన ఎమ్మెల్యే సత్యం**

చొప్పదండి,ప్రభాతవార్త:



జాతీయ రహదారి 563 కరీంనగర్ జగిత్యాల పనులను వేగవంతం చేయాలని కోరుతూ గురువారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను డిల్లీ లో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు. ఈ మేరకు జాతీయ రహదారి పనులు వేగవంతంగా పూర్తి అయితే ఈ ప్రాంత వాహనదారులకు, ప్రయాణీకులకు, ప్రజలకు ఎంతో మేలు జరిగి, ప్రమాదాలు తగ్గి ప్రశాంతమైన ప్రయాణం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు.త్వరితగతిన పూర్తి చేసి పూర్తిగా జాతీయ రహదారినీ అందుబాటులోకి తీసుకు రావాలని బండి సంజయ్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కోరారు.

## స్మశాన వాటికకు స్థలం కేటాయించండి

చొప్పదండి,ప్రభాతవార్త:

పట్టణంలోని తోగురుమామిడి కుంట ఆమ్లెట్ గ్రామంలో స్మశాన వాటికకు ప్రభుత్వ స్థలం కేటాయించాలని కోరుతూ చొప్పదండి తహసీల్దార్ నవీన్ కుమార్ కు చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్,రెండవ వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్ తో కలిసి వినతి పత్రం గురువారం అందజేశారు. తోగురుమామిడి కుంట ప్రజలకు స్మశాన వాటిక లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని, తక్షణమే ప్రజల అవసరాలు గుర్తించి, ప్రభుత్వ స్థలం సర్వే జరిపి స్మశాన వాటిక కు స్థలం కేటాయించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుర్రం రాజేందర్ రెడ్డి, పిట్టల వెంకటేష్, ముద్దం రాజేశ్వరి తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.





## మల్యాల లో రాములోరి గుడి నిర్మాణానికి విరాళాల వెల్లువ

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలో శ్రీరామ మందిర నిర్మాణానికి ఏర్పడిన కమిటీచేపట్టిన నిధుల సేకరణ కార్యక్రమానికి భారీ స్పందన లభిస్తోంది, భారీ అంచనాల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఆలయ నిర్మాణం కై నిధుల సేకరణకమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి భక్తుల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది, ఈ సందర్భంగా పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు ఇళ్లలోకి కమిటీ సభ్యులకు స్వాగతం పలికి శ్రీ రామ మందిర నిర్మాణానికి భారీ ఎత్తున తమ వంతు విరాళాలను అందజేస్తున్నారు,పట్టణానికి చెందిన లెల్సాని బుచ్చి నారాయణ కుటుంబ సభ్యులు (అయ్యప్ప ఫిల్లింగ్ స్టేషన్ ) రూ,1,00,116 విరాళాన్ని కమిటీ సభ్యులకు అందజేశారు, ఇదేవిధంగా అనేకమంది భారీ మొత్తంలో రామ మందిర నిర్మాణానికి విరాళం అందజేసి తమ భక్తిని చాటుకుంటున్నారు,

## కౌన్సిలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

**కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు సుజిత్ రెడ్డి**

చొప్పదండి,ప్రభాతవార్త:



కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని నూతనంగా నియామకమైన చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా పదో వార్డ్ కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చొప్పదండి మున్సిపల్ లో కౌన్సిలర్లను సంఘటితం చేస్తూ వార్డుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సుజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నిక అనంతరం కౌన్సిలర్లు సంఘం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్, మూడో వార్డ్ కౌన్సిలర్ జిల్లా అర్చనశ్రావణ్ కుమార్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్, ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూషశ్యాంసుందర్, ఆరో వార్డు కౌన్సిలర్ వలుగొత్తుల సురేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ గుర్రం సుమలతగంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల తహసిల్దార్ కిరణ్ ను కలిసిన గొల్లపల్లి సర్పంచ్

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మండలం తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం, కిరణ్ కుమార్ ను గురువారం మల్యాల మండలంలోని గొల్లపల్లె సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, మండల బిజెపి ఉపాధ్యక్షుడు గడ్డం గంగయ్య, మధు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్న సాక్షిగా బాధ్యతలు స్వీకరించిన జడ్జి

మల్యాల/ ప్రభాతవార్త



సాధారణంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు తాము చేపట్ట బోయే పనులు విధులు కార్యక్రమాలు ఆటంకం లేకుండా కొండగట్టు అంజన్న స్వామి ఆశీస్సులు పొందడానికి అంజన్న ఆలయానికి వచ్చి దర్శించుకుంటారు, గురువారం జగిత్యాల ఫస్ట్ అడిషనల్ సెషన్ జడ్జి సునీత రవీందర్ రెడ్డి మాత్రం ఏకంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి సన్నిధిలోనే బాధ్యతలను స్వీకరించి సంచలనం సృష్టించారు, జడ్జి ఆంజనేయస్వామి ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయ ప్రకారం అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో జడ్జి దంపతులను స్వాగతం పలికి అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, పూజల అనంతరం స్వామివారి సాక్షి గా జడ్జి తన బాధ్యతలను స్వీకరించడం విశేషంగా నిలిచింది, పూజల అనంతరం ఆలయ స్థానాచారి కపిందర్ జడ్జి దంపతులకు శేష వస్త్రం అందించి తీర్థప్రసాదలను అందజేశారు, కార్యక్రమంలో జిల్లా కోర్టు అధికారులు మల్యాల ఎస్ఐ నరేష్ ఏఎస్ఐ రమణారెడ్డి ఆలయ అసైన్మెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు,

## సర్పంచ్ కు ఘన సన్మానం



చొప్పదండి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోనేరుపల్లి గ్రామ సర్పంచ్ కాసు వేణుగోపాల్ రాజును గురువారం చొప్పదండి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత, చొప్పదండి మార్కెట్ కమిటి చైర్మన్ కొత్తూరి మహేష్ లు ఘనంగా సన్మానించి సత్కరించారు.అదేవిధంగా మండల ప్రత్యేక అధికారి తిరుపతి రావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేణు గోపాల్ రావు, తహసీల్దార్ నవీన్ కుమార్, చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి, మండల పంచాయతీ అధికారి రాజగోపాల్ లు అతిధులుగా పాల్గొని వారి సేవలను కొనియాడారు. వారి బాటలో గ్రామాల సర్పంచ్ లు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి వంశీకృష్ణ బదిలీ

చొప్పదండి,ప్రభాతవార్త:

మండలంలో సుదీర్ఘంగా 8 సంవత్సరాల పాటు చొప్పదండి మండల వ్యవసాయ అధికారిగా నిస్వార్థంగా రైతులకు విశేష సేవలు అందించిన చొప్పదండి మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ బదిలీ అయ్యారు. కరీంనగర్ అర్బన్ కు డిప్యూటేషన్ పై బదిలీ అయ్యారు. వారు డిప్యూటేషన్ అనంతరం తిరిగి చొప్పదండికే రావాలని, వారి సేవలు చొప్పదండి రైతులకు అందించాలని పలువురు రైతులు కోరారు.

# పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

చందుర్తి ప్రభాతవార్త:



పేద ప్రజలకు లబ్ధి చేకూర్చేందుకే,ప్రజలకు మరింత చేరువయ్యేందుకే ప్రభుత్వం ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అన్నారు, చందుర్తి మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన మండల సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ 99 రోజుల ప్రగతి పాలన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేందుకు, పథకాలలో లోపాలను సరిదిద్దేందుకు , నూతన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు, ప్రజా ప్రభుత్వం నిరుపేదల ఇందిరమ్మ గృహాలు, గృహ జ్యోతి, రైతులకు రైతు భరోసా, రైతు బీమా, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు అందివ్వడం జరుగుతుందన్నారు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు, వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం ఇస్తుందన్నారు, రేషన్ దుకాణంలో సన్న బియ్యం, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇస్తుందని తెలిపారు, ఈ సందర్భంగా ఐసిడిఎస్, వ్యవసాయ శాఖ, హార్టికల్చర్, స్వశక్తి మహిళా సంఘం తదితర విభాగాలకు చెందిన స్టాల్స్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు, ముఖ్యంగా మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ఐకెపి సిబ్బంది వివరించారు, ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, ఎంపీడీవో రాద, తాహాసిల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, వ్యవసాయ అధికారి దుర్గరాజు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్ స్థానిక సర్పంచ్ పులి సత్యం అన్ని గ్రామాల సర్పంచులు మహిళా సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే లక్ష్యం - ప్రజా పాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**ప్రభాతవార్త కోనరావుపేట:**పేద ప్రజలకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని మండల ప్రత్యేక అధికారి, జెడ్పీ సీఈవో మచ్చ గీత తెలిపారు.కోనరావుపేట మండల కేంద్రంలో 99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడం, వాటిలో ఉన్న లోపాలను సరిదిద్దడం, కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాలు, గృహ జ్యోతి, రైతు భరోసా, రైతు బీమా వంటి పథకాల ద్వారా పేదలు, రైతులకు సహాయం అందుతున్నదని తెలిపారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నట్లు చెప్పారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. అలాగే అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చి, రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్, వ్యవసాయ, హార్టికల్చర్, స్వశక్తి మహిళా సంఘం తదితర విభాగాల స్టాళ్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మహిళ లకు అందుతున్న సంక్షేమ పథకాలపై ఐకేపీ సిబ్బంది వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు."అరైవ్ లైవ్" కార్యక్రమం కింద రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని, ప్రమాదాలు జరిగితే కుటుంబాలకు కలిగే నష్టాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వరలక్ష్మి ఎంపీడీవో నటరాజ్ మార్కెట్ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్ ఎస్సై ప్రశాంత్ రెడ్డి అన్ని గ్రామాల సర్పంచులు మండల వివిధ శాఖల అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# వృద్ధురాలిని హతమార్చిన కిరాతకుడు అరెస్ట్

-రాజీవ్ నగర్ హత్య కేసును ఛేదించిన సిరిసిల్ల పోలీసులు

-పింఛన్ డబ్బుల కోసం కత్తెరతో పొడిచి హత్య

-నిందితుడి నుంచి నగదు, డాక్యుమెంట్ల స్వాధీనం

**సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:**సిరిసిల్ల పట్టణంలోని రాజీవ్ నగర్‌లో సంచలనం సృష్టించిన వృద్ధురాలి హత్య కేసును సిరిసిల్ల పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. మద్యం మత్తు, సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో ఓ వ్యక్తి కన్నతల్లి లాంటి వృద్ధురాలిని అత్యంత పాశవికంగా హతమార్చిన ఘటన వివరాలను సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి మీడియా సమావేశంలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల జిల్లాకు చెందిన గడీల రాజు (55) గత 15 ఏళ్లుగా సిరిసిల్లలోని రాజీవ్ నగర్‌లో నివాసం ఉంటూ కూలి పని చేస్తున్నాడు. మద్యానికి బానిసైన రాజు, తన జల్సాలకు డబ్బులు సరిపోక దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో అదే ప్రాంతంలో ఒంటరిగా ఉంటున్న కోన లక్ష్మి (75) అనే వృద్ధురాలి వద్ద పింఛన్ డబ్బులు, బంగారం ఉంటాయని గమనించి, ఆమెను చంపి అయినా సరే దోచుకోవాలని పథకం వేశాడు. ఈ నెల 13వ తేదీ మధ్యాహ్నం సుమారు 1.30 నుండి 3.30 గంటల మధ్య, లక్ష్మి నిద్రిస్తున్న సమయంలో కత్తెరతో ఆమె ఇంట్లోకి వెళ్లిన నిందితుడు, బీరువాలో ఉన్న 2,000 నగదు, రెండు చీరలు సంచిలో




వేసుకున్నాడు.ఈ క్రమంలో వృద్ధురాలు మేల్కొని గట్టిగా అరుస్తుండటంతో, చుట్టుపక్కల వారు వస్తారనే భయంతో తన వెంట తెచ్చుకున్న కత్తెరతో ఆమె గొంతు, మెడ భాగంలో విచక్షణారహితంగా పొడిచి చంపేశాడు.అనంతరం మృతదేహంపై ఉన్న బంగారు పోగుల కోసం ప్రయత్నించి, అవి రాకపోవడంతో కత్తెరతో ఆమె రెండు చెవులను కత్తిరించి తీసుకెళ్లాడు. ఆధారాలు దొరకకుండా ఉండేందుకు రక్తపు మరకలు అంటిన తన బట్టలను నిందితుడు తన ఇంట్లోనే తగలబెట్టాడు. మృతురాలి కుమారుడు కోన వెంకటేశం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. నిందితుడి వద్ద నుండి 2,000 రూపాయల నగదు, హత్యకు ఉపయోగించిన కత్తెర, మృతురాలికి చెందిన రెండు చీరలు, రెండు బ్యాంకు పాస్ బుక్కులు, ఆరోగ్యశ్రీ కార్డు మరియు హ్యాండీక్యాప్డ్ సర్టిఫికెట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు అధికారులను డిఎస్పీ అభినందించారు.

# ప్రజా పాలనతోనే పేదలందరికీ సంక్షేమ పథకాలు

– వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన సంక్షేమ పథ కాలు అర్హులైన ప్రతి పేదవాడికి అందేలా కృషి చేస్తామని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. గురువారం వేములవాడలోని మహాలింగేశ్వర గార్డెన్‌లో మున్సిపల్ కమిషనర్ సమక్షంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి నివేదిక పట్టణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశ పెడుతున్న అల్పాహార పథకం, ఇందిర కుటుంబ జీవత బీమా, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్ వరకు పొడగింపు, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయ పథకాల గురించి వివరించారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు పారదర్శకంగా అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రూ.150కోట్లతో రాజన్న దేవస్థాన అభివృద్ధి, రూ.46కోట్లతో ప్రధాన రోడ్ల విస్తరణ, రూ.4.20కోట్లతో పట్టణ డ్రైనేజీ పనులను చేపట్టి వేములవాడను అన్నివిధాల అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పొన్నాల స్వామికి వీల్ చైర్మన్, అయ్యోరుపల్లి, పార్వతీపురం అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ ప్యూరీఫైర్‌లను అందజేశారు. ఈ సభలో ఆర్డీఓ ఆర్.వి.రాధాభాయ్, పట్టణ సిఐ వీరప్రసాద్, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



ప్రజా పాలన కార్యక్రమ సభలో ఆకట్టుకున్న స్టాల్స్ చందుర్తి ప్రభాతవా చందుర్తి మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చందుర్తి మండల కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి, ఐసిడిఎస్, అంగన్వాడీ ఆధ్వర్యంలో పోషకాహారలతో కూడిన స్టాల్స్ ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించారు, అలాగే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ లో డ్రోన్ యంత్రంతోపాటు ఇతర పరికరాలను అందుబాటులో ఉంచారు, మహిళా ( సమైక్య సంఘం ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ లో పచ్చళ్ళు, సంఘ సభ్యులు తయారుచేసిన వస్త్రాలను ఉంచారు, హార్టికల్చర్ ఆధ్వర్యంలో పామాయిల్ సాగుపై అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా మండలంలో 8 అంగన్వాడి కేంద్రాలకు (ఆర్వో ) ఆక్వా గార్డ్ శుద్ధ జల యంత్రాలను అందజేశారు. ఈ స్టాల్స్ ను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఎంపీడీవో రాధ, తాసిల్దార్ భూపతి, సీఐ వెంకటేశ్వర్లు, వ్యవసాధికారి దుర్గారాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ, మండల విద్యాధికారి వినయ్ కుమార్ సర్పంచులు తదితరులు తిలకించారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై రుద్రంగిలో సమీక్షా సమావేశం

రుద్రంగి ప్రభాత వార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని శుభం గార్డెన్ లో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ఎంపీడీఓ నటరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేఅధికారి శ్రీనివాస్ సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు, మహిళలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంప్రకటించిన 99 రోజుల కార్యాచరణ, సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు సమగ్రంగా చదివి వినిపించారు.లబ్ధిదారులు తమ అనుభవాలను అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, తాసిల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్,ఎస్ఐ మోతిరాం, ఎంఈఓ రామకృష్ణ, సర్పంచ్లతో పాటు అధికారులు, నాయకులు, మహిళలు, పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్షా సమావేశంలో మహిళల ఇబ్బందులుప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్షా సమావేశానికి అధికారులు మండలంలోని వివిధ గ్రామాల నుండి మహిళలను స్కూల్ బస్సుల ద్వారా తరలించగా వారుకూర్చోడానికి ఫంక్షన్ హాల్లో కుర్చీలు లేక మహిళలు ఇబ్బందులు పడ్డారు. చాలా సేపు నిరీక్షించి విసుగు చెంది కొందరు మహిళలు కింద కూర్చున్నారు. తిరిగివెళ్లే సమయంలో బస్సులు లేకపోవడంతో కొందరు మహిళలు ఎండలో నడుచుకుంటూ ఇంటికి వెళ్లారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సమీక్షా సమావేశంలోఅధికారులు ఎలాంటి ప్రణాళికలు లేకుండా కనీస వసతులు కల్పించకపోవడంలో మహిళలు, గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు.

# రాజన్న ఆలయంలో 18 నుంచి 21 వరకు శంకర జయంతి ఉత్సవాలు

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి 21 వరకు శంకర జయంతి ఉత్సవాలు నిర్వహించబడుతాయని కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. 4 రోజుల పాటు శ్రీ శంకర స్వామివారికి పంచోపనిషత్ ద్వారా అభిషేకము, శంకర భాష్యము, శ్రీబ్రహ్మసూత్ర బాష్యము, శ్రీ శంకర విజయ పురాణం పారయణము, సాయంత్రం ప్రవచనము, ఉపదేశ సహస్ర, గీతాభాష్య పారాయణము, శంకరాచార్య సహస్ర నామ పారాయణము, శివ గీత, శివసహస్ర నామ పారాయణము, చివరి రోజున మంగళవారం సాయంత్రం సదస్యము, వసంత మాధవ పూజ ఏకాంతంగా నిర్వహించబడుతాయని వివరించారు.

మంథని వార్త

# మండు వేసవిలో ఉమ్మడి జిల్లాలో పెరుగనున్న రాజకీయ వేడి

### -ఒకే రోజు ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి రాక

మంథని ప్రభాతవార్త:



ఒకవైపు మండిపోతున్న ఎండలకు రాజకీయ వేడి తోడవడంతో ఒక్కసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఖరారు చేసిన ముహూర్తం రోజునే ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజకవర్గం కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానుండడం రాజకీయ వాతావరణం వేడెక్కనుంది. ఈనెల 20వ తేదీన జగిత్యాలలో మాజీ ముఖ్యమంత్రి టీఆర్ఎస్ అధినేత కెసిఆర్ బహిరంగ సభ ఏర్పాటు చేయగా ఆ సభను విజయవంతం చేయడానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బిఆర్ఎస్ శ్రేణులు కృషి చేస్తున్నారు. కెసిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరనున్న మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ఏం మాట్లాడుతారని చర్చ జోరుగా సాగుతుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మంథని నియోజక వర్గం లోని కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించడంతో పాటు, సరస్వతి నది అంత్య పుష్కరాలు, గోదావరి నది పుష్కరాల గురించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ గురించి గానీ టిఆర్ఎస్ పార్టీ గురించి గానీ ఏం మాట్లాడుతారోనని జోరుగా చర్చ జరుగుతుంది. ఒకే రోజు ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటన ఉండటంతో రెండు పార్టీల కార్యకర్తలు ఏం జరుగుతుందోనని చూస్తున్నారు. కాగా ఏలాంటి రాజకీయ విద్వేషాలు చెలరేగకుండా శాంతి భద్రతలకు ఇబ్బందులు కలగకుండా పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకోనున్నారు. ఏది ఏమైనా ఒకేరోజు ఇద్దరు నాయకులు ఉమ్మడి జిల్లాకు రావటం రాజకీయంగా వాతావరణం వేడెక్కనుంది.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

### -సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర
### -మండల విద్యాధికారి కొమురయ్య

రామగిరి ప్రభాతవార్త:

విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని రామగిరి మండలం విద్యాధికారి కొమురయ్య అన్నారు. ఈనెల ఆఖరిలో ఉద్యోగ విరమణ పొందుతున్న కల్వచర్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చీల చంద్రశేఖర్ రెడ్డిని గురువారం ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. పదవీ విరమణ సన్మాన సభకు మండల విద్యాధికారి ఏ.కొమురయ్య తో పాటు గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరవలేనిదని అన్నారు. విధి నిర్వహణలో భాగంగా కల్వచర్ల గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు, గ్రామస్తుల మన్ననలు పొందారని కొనియాడారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన చంద్రశేఖర్ రెడ్డిని



ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూ చించారు. పదవీ విరమణ అనంతరం శేష జీవితాన్ని ప్రజా సేవకు అంకితం చేయాలన్నారు. ఈ పాఠశాల ఉపాధ్యాయులు ఆకుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బొనగాని హారిక, కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సరళ, నాగపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధాన చార్యులు సుకుమార్, విశ్రాంత ప్రధానచార్యులు తూమ్ శోభన్ రావు, ఉపాధ్యాయులు గుండేటి సత్యనారాయణ, వేణు గోపాల్, రమాదేవి, శ్రీలత, శంకర్, దేవేందర్, సతీష్, పుర ప్రముఖులు కొలిపాక సారయ్య, తదితరులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నయ్య-పెద్దయ్య ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### -ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొడ్డ బాలాజీ

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామంలో పెరిక కులస్తుల ఆరాధ్య దైవమైన చిన్నయ్యపెద్దయ్య విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం వైభవంగా జరిగింది. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ భగవంతుని కృపాకటాక్షాలు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని, నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. మచ్చుపేట సర్పంచ్ చిలువేరు జ్యోతి లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముత్తారం మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు గోవిందుల పద్మ ఆనంద్, సీతంపేట సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదయ్య, మచ్చుపేట ఉప సర్పంచ్ దొంతుల రాకేష్, జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ తాళ్లపల్లి కుమారస్వామి, వార్డు సభ్యులు కలవైన దేవరాజ్, సీనియర్ నాయకులు గోవిందుల ఆనంద్, దుండే రాజేందర్, గొర్ల వెంకన్న, గొర్ల కొమురయ్య, అలిశెట్టి రాంబాబు, గొర్ల వెంకటేష్, పెరిక కుల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## తేజస్వి సూర్య బేషరతుగా
# క్షమాపణ చెప్పాలి

### -టిపిసిసి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడు కాచే

మంథని ప్రభాతవార్త:



లోకసభ ప్రత్యేక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర విభజన అంశాన్ని దేశ విభజనతో (భారత్,పాకిస్తాన్) పోల్చిన బిజెపియం జాతీయ అధ్యక్షులు,బెంగుళూరు దక్షిణ నియోజకవర్గ లోక్‌సభ సభ్యులు తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని పీసీసీ ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు శశిభూషణ్ కాచే డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు భారత రాజ్యాంగ నిబంధనలకు ఆర్టికల్ 3 అనుగుణంగా జరిగిందన్న విషయాన్ని మరిచి మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల మనోభావాలను గాయ పరిచాయని వెంటనే క్షమాపణలు చెప్పాల్సిన అవసరం వుంది.లేకుంటే ఈ తెలంగాణ ప్రజల పట్ల బిజెపి వైఖరి స్పష్టమైనదిగా భావించాల్సి వస్తుంద ఆయన తెలిపా

# ప్రజల ముంగిటకే పాలముత్తారంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'



**ముత్తారం, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకూ అందేలా చూడటమే 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ముఖ్య ఉద్దేశమని ముత్తారం ఎంపిడిఓ సురేష్ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలోని వెంకటలక్ష్మి గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో 99 రోజుల ప్రగతి ప్రణాళికలో భాగంగా మండల స్థాయి గ్రామసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు పాల్గొని తమ ప్రాంతాల్లోని ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్ల మంజూరుపై ఈ సభలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ 99 రోజుల కార్యాచరణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డ్వాక్రా గ్రూపు మహిళలు, ఐసీడీఎస్ టీచర్లు, వివిధ విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:




అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు గురువారం స్థానిక అంబేద్కర్ నగర్ లో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్పిజి గ్యాస్ వల్ల జరిగే అగ్ని ప్రమాదాలపై ప్రజలకు వివరించి, అగ్ని ప్రమాదం సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ చర్యలను ప్రాక్టికల్‌గా చూపించారు. గ్యాస్ లీకేజీ గుర్తించడం, సిలిండర్ వినియోగంలో జాగ్రత్తలు, ప్రమాద సమయంలో ఎలా స్పందించాలి వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు. ప్రజలకు కరపత్రాలు పంచుతూ అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారి శివశంకర వరప్రసాద్, ప్రధాన అగ్నిమాపకుడు ఎం. దేవేందర్, వాహన చోదకుడు పి. చందర్, అగ్నిమాపక సిబ్బంది పి. నరేందర్, కె. రఘు, కె. నాగరాజు పాల్గొన్నారు.

# ఈ.పి. ఆపరేటర్లకు ఎక్స్ కావేషన్ పదోన్నతులు వెంటనే కల్పించాలి

**రామగిరి ప్రభాతవార్త:** సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఈ పి ఆపరేటర్లకు ఎక్స్ కవేషన్ పదోన్నతులు వెంటనే కల్పించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బి ఎం ఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య అన్నారు. గురువారం సెంటనరీ కాలనీ యూనియన్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రధాన కార్యదర్శి యతిపతి సారంగ పాణి తో కలిసి మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న ఈ పి ఆపరేటర్ కార్మికులకు పదోన్నతులు ఇప్పటివరకు కల్పించకపోవడం సరైన విధానం కాదని వారు ఆర్థికంగా నష్టపోతున్నారని ఉత్పత్తి ఉత్పాదకతలో కీలక భూమిక పోషిస్తున్న పదోన్నతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేయడం శ్రమదోపిడి ఆర్థిక దోపిడికి నిదర్శనమని అన్నారు. సీ గ్రేడ్ లో మూడు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసిన కార్మికులకు బి గ్రేడ్ కల్పించాలని, మూడు సంవత్సరాలు



బి గ్రేడ్ లో సర్వీస్ పూర్తి చేసిన ఈపీఆపరేటర్లకు గత సంవత్సరం నుండి ఏ గ్రేడ్ ప్రమోషన్ కల్పించడంలో గుర్తింపు ప్రాతినిధ్యసంఘాలు పూర్తిగా వైఫల్యం చెందాయని సింగరేణి యాజమాన్యం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఈనెల 9,10, తేదీలలో ఒడిస్సా రాష్ట్రంలోని తాల్చేర్ అంగుల్ ప్రాంతంలో నిర్వహించిన సమావేశంలో దేశంలో ఉన్న బొగ్గు పరిశ్రమలో యజమాన్యాలు కార్మికుల సమస్యల పట్ల నియంతృత్వ నిరక్ష్య ధోరణి అవలంబిస్తున్నాయని కోల్ ఇండియా సింగరేణి పరిశ్రమలలో తీవ్ర ఆందోళన చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో పొన్నమనేని వేణుగోపాల రావు, ఉప ప్రధాన కార్యదర్శి, రౌతు రమేష్ ,ఏరియా కార్యదర్శి, గోగుల విద్యాసాగర్, జాయింట్ సెక్రెటరీ, మిట్ట సంతోష్, నీలం శ్రీనివాస్, కొత్తపల్లి సదానందం, అత్తె సత్తయ్య, బాదావత్ లింగం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండల అభివృద్ధికి అందరూ కృషి చేయాలి

**స్పెషల్ ఆఫీసర్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిణి సుజాత**

బుగ్గారం ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ ఆలయాల ఫంక్షన్ హాల్ లో గురువారం మండల స్థాయి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమావేశం ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి అధ్యక్షతన జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ఆక్షన్ ప్లాన్" లో భాగంగా గురువారం మండలంలోని 10 గ్రామాల ప్రజలతో, ప్రజా ప్రతినిధులతో మండల స్థాయి సమావేశం ఎంపిడివో అనుమల్ల వాసవి అధ్యక్షతన నిర్వహించారు. దీపారాధన అనంతరం తెలంగాణ గీతం, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ఆక్షన్ ప్లాన్ లో భాగంగా మండలంలోని పది గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమాల వీడియో లను, ఫోటోలను డిజిటల్ మాధ్యమాల ద్వారా ప్రదర్శించి సభికులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా బిసి వెల్ఫేర్ అధికారిణి సుజాత ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. నూతనంగా ఏర్పడిన బుగ్గారం మండల అభివృద్ధికి అందరూ కృషి చేసి ఆదర్శ మండలంగా తీర్చి దిద్దుకోవాలని ఆమె కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన నిరుపేదలు తప్పని సరిగా పొందాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల తహసీల్దార్ భూమేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను, భూ భారతి లో జరిగిన



మార్పులను, వివిధ పథకాల ద్వారామండలంలోని ప్రజలు పొందుతున్న సేవలను, లబ్ధిని ఆయన వివరించారు. సభాధ్యక్షులైన ఇంచార్జ్ ఎంపిడివో అనుమల్ల వాసవి మాట్లాడుతూ మండలంలోని పది గ్రామాలలో జరుగుతున్న ప్రజా పాలన గురించి వివరించారు. సర్పంచ్ లు, వార్డ్ సభ్యులైన ప్రజా ప్రతినిధులు అందరూ కలిసి కట్టుగా ఉండి ప్రజలకు కావాల్సిన వసతులన్నీ కల్పించి ఆయా గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. అందరం కలిసి మన బుగ్గారం మండలాన్ని కూడా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్దామని ఆమె తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం ద్వారా ప్రత్యేకంగా ముద్రించబడిన డైరీని మండల కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు సిద్ధం సతీష్ ఆధ్వర్యంలో తన కార్యదర్శుల బృందంతో కలిసి ఈ సభలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకుల చేతుల మీదుగా నూతన డైరీని ఆవిష్కరించారు. వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, అంగన్ వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, మహిళా సమాఖ్య ప్రతినిధులు, వివిధ గ్రామాల వార్డ్ సభ్యులు, ప్రజలు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కారోబార్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

**-జగిత్యాల ఆర్డీవో మధుసూదన్**

ధర్మపురి, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలని, అలాగే సంక్షేమ పథకాల గురించి సంబంధిత అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని జగిత్యాల ఆర్డీవో మధు సూదన్ అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ధర్మపురి పట్టణంలో గురువారం నిర్వహించిన సమా వేశంలో ఆర్డీవో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, మహాలక్ష్మి ్మ పథకం, రైతు భరోసా, సన్న బియ్యం పంపిణీ, మహిళలకు అందించే రుణాలు తదితర సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించాలని సూచించారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని సమస్యలను



పరిష్కరించాలని, ప్రభుత్వం ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, అందుకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ చిలుముల లావణ్య, ఎంపీ డీవో రవీందర్, మండలంలోని వివిధ గ్రామాల చెందిన ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

**సర్పంచ్ మ్యాక స్వామి**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలంటే అనుభవ జ్ఞులైన ఉపాధ్యాయులచే విద్య బోధన చేస్తారని ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని గొల్లపల్లి మండలంలోని గోవిం దపల్లి గ్రామ సర్పంచ్ మ్యాక స్వామి పేర్కొన్నారు. బుధవారం నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ఆయన పాల్గొని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. తల్లిదండ్రులు ఈ అవకాశాలను వినియోగించుకొని తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ బడల్లో విద్యార్థులను నమోదు చేయించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. అనంతరం పోషణ పక్వాడా కార్యక్రమంలో పాల్గొని పోషణ ర్యాలీ చేసి



ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్య ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి బాలబాలికలను తప్పని సరిగా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని చదువు ద్వా రానే మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోట అశోక్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు బద్ధం సరోజన, ఎనగందుల పద్మ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మన్నపేటలో ఘనంగా ముగిసిన చిరుతల మహాభారతం నాటిక

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గత ఆదివారం ప్రారంభమైన చిరుతల మహాభారతం నాటిక ప్రదర్శనలు గురువారం అట్టహాసంగా ముగిశాయి. పాండవులు-ద్రౌపది పట్టాభిషేకం ఘట్టంతో నాటికకు ఘన ముగింపు పలికారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ప్రతిరోజూ రాత్రి ప్రారంభమై అర్ధరాత్రి వరకు సాగిన నాటిక ప్రదర్శనలకు గ్రామ ప్రజలు, పరిసర ప్రాంతాల భక్తులు భారీగా హాజరై ఆసక్తిగా వీక్షించారు. మహాభారతంలోని కీలక ఘట్టాలను స్థానిక కళాకారులు అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ప్రత్యేకంగా పాండవులు-ద్రౌపది పట్టాభిషేకం సన్నివేశం ప్రేక్షకులను ఆకట్టుకుని కరతాళ ధ్వనులతో మార్మోగింది. ఈ నాటిక ద్వారా పాండవుల



ధర్మబద్ధత, సత్యనిష్ఠ వంటి విలువలను ప్రజలకు చాటి చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దమ్మన్నపేటలో చిరుతల మహాభారతం నాటికను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం గ్రామానికి గౌరవకారణమని తెలిపారు.

# ధర్మపురి వార్త

## అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**ఎంపీడీవో రవీందర్ రావు**

**గొల్లపల్లి, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అర్హులైన కుటుంబాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కుటుంబ ప్రయోజన పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రవీందర్ రావు కోరారు. కుటుంబంలో ప్రధాన ఆర్థిక ఆధారమైన వ్యక్తి మరణించిన సందర్భంలో ప్రభుత్వం ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద అర్హులైన కుటుంబాలకు రూ. 20,000 ఆర్థిక సాయం అందించబడుతుందని చెప్పారు. కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరు అయిన వ్యక్తి మరణించినప్పుడు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని వివరించారు.

## ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు కంటి పరీక్షలు

ధర్మపురి, ప్రభాతవార్త:



రోడ్డు భద్రత విషయంలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం పట్టణంలోని ఆటో, కార్, గూడ్స్ వాహనాల డ్రైవర్లకు కంటి వైద్య నిపుణులు డా. తిరుపతి వైద్య పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రాం నర్సింహారెడ్డి మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో సదరు డ్రైవర్లకు పలు సూచనలు ఇచ్చారు. కంటి చూపు సమస్య ఉన్నవారు వాహనాలు నడిపితే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉందని, కంటిచూపు విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వివరించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎస్ఐలు మహేష్, రవీందర్, ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి..చీర సారె

**కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:** మండలంలోని వట్టిమల్ల గ్రామంలో సర్పంచ్ గుండా వేంకటేష్ గౌడ్, గ్రామపంచాయతీ పాలకవర్గం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి ఇంటింటా జరిగే వివాహ వేడుకకు గ్రామపంచాయతీ తరుపున చీర, సారెతో పాటు గాజులు, పసుపు, కుంకుమ అందించి, ప్రతి ఆడబిడ్డ జీవితంలో మధురమైన జ్ఞాపకంగా నిలచే విధంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మాణం చేసింది. దీంతో సంప్రదాయ బద్దంగా తాంబులం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఒక్క క్షణంలో స్పందన.. ప్రాణానికి ఆధారం

**రక్తదానం చేసి మహిళను కాపాడిన ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగి ప్రశాంత్**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** అత్యవసర సమయంలో మానవత్వం చాటుకుంటూ ఎన్‌పీడీసీఎల్ అసిస్టెంట్ లైన్మెన్ కొవ్వూరి ప్రశాంత్ ఆదర్శంగా నిలిచారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఓ మహిళకు అత్యవసరంగా "వీ+" రక్తం అవసరమని సమాచారం అందగానే వెంటనే స్పందిం చారు. లక్ష్మీనగర్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రశాంత్, సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని ఆలస్యం చేయకుండా రక్తదానం చేశారు. ఆయన సమయోచిత స్పందనతో ఆ మహిళ ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు వైద్యులు తెలిపారు. ప్రశాంత్ సేవాభావాన్ని ఆసుపత్రి సిబ్బంది, బాధితురాలి కుటుంబ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కొండపర్తి నరహరి ప్రశాంత్‌ను అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. సమాజంలో మానవతా విలువలు పెరగాలని ఆయన ఆకాంక్షించారు.



# ప్రజా పాలనలో ప్రగతికే ప్రాధాన్యత

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు పకడ్బందీగా అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.99 రోజుల కార్యాచరణలో భాగంగా మండల కేంద్రంలోగురువారం నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథి గా హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ గీతంతో ప్రారంభించారు.అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సందేశం వినిపించారు. అరైవ్ అలైవ్ కింద ప్రతిజ్ఞ చేశారు.రోడ్డు భద్రత నియమాల గూర్చి అధికారులు వివరించారు.పలు అంగన్వాడీ కేంద్రాలకు నీటి శుద్ధి యంత్రాలు అందించారు.దివ్యాంగుడికి వీల్ చైర్ అందజేశారు.ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఇప్పటి వరకు 11,756మందికి ఇందిరమ్మ చీరలు, 17,883 మందికి రైతు భరోసా,5,745 మందికి రైతు రుణ మాఫీ,593 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయినట్లు తెలిపారు.మహాలక్ష్మి కింద8,985మందికి రూ.500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని,గృహ జ్యోతి పథకం కింద 9572 మందికి ఉచిత విద్యుత్,77 మందికి సన్నరకం వరి బోనస్ అందిందని వివరించారు. చేయూత పెన్షన్స్ 7,915మందికి అందుతుందని, మండలంలోనూతనంగా 1,974 మందికి తెల్లరేషన్ కార్డులు పొందారని తెలిపారు.771 మందికి కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పంపిణి చేశామని వెల్లడించారు.ఇందిరమ్మ మహిళా శక్తి కింద 508 మందికి బ్యాంక్ లింకేజీ అందించినట్లు తెలిపారు.కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి,సంక్షేమ పనులు ప్రజల్లోకి తీసుకువెళ్లడం,భవ్యిషత్ ప్రణాళికలు రచించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలతో కుటుంబాలు వీధిన పడుతున్నాయని,ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని పిలుపు నిచ్చారు.ఇప్పటికే జిల్లాలో పారిశుధ్య పనులు చేయించామని వెల్లడించారు.వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు,ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు.ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు,సేవలు అందించామని తెలిపారు.టీబీ ముక్త్ భారత్ లోభాగంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే యంత్రం ప్రారంభించామని,42 గ్రామాల్లోపరీక్షలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఎప్పుడైనా యుద్ధాలు, రోగాలతో ఎక్కువ మంది చనిపోతారని అందరూ భావిస్తారని, కానీ గత ఏడాది దేశంలో గత ఏడాది 4,70,000 ప్రమాదాలు జరిగాయని,1,70,000మంది మృతి చెందారని గుర్తు చేశారు. ప్రతి వాహనదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు.ఆకట్టుకున్న స్టాళ్లు వ్యవసాయ, ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో ఆయిల్ పామ్,పురుగు మందులు పిచికారి చేసే డ్రోన్,నానో యూరియా విశేషాలు వెల్లడించారు. స్రీ శిశు సంక్షేమ శాఖ పోషక పదార్థాలతో ఉపయోగాలు తెలియజేస్తూ,మహిళా సంఘాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వస్త్రాలు,ఆహార పదార్థాల స్టాళ్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలోజడ్పీ సీఈవో వినోద్ కుమార్,మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ,తహసిల్దార్ సురేష్,సర్పంచ్ రాజు,ఎస్ ఐ అశోక్,సీడీపీవో ఉమారాణి,ఎంపీడీఓ శశికళ,వైద్యాధికారి జీవనజ్యోతి,ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల మూట.. ఆందోళన బాట

**-నిరవధిక సమ్మెలో ఆర్టిజన్, అన్మ్యాండ్ కార్మికులు**

మల్లాపూర్ ప్రభాతవార్త:



విద్యుత్ శాఖకు వెన్నుదన్నుగా నిలుస్తున్న ఆర్టిజన్, అన్మాండ్ కార్మికులు, పి సి ఏ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉదాహరణ నుంచి ఆందోళన బాట పట్టారు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగగా జిల్లాలోని కార్మికుల సైతం కార్యక్రమాలకు దిగారు.

### సమస్యలు పరిశీలిస్తే..

2017లో అప్పటి ప్రభుత్వం ఆర్టిజన్, అన్మేనుడు కార్మికుల కింద సిబ్బందిని తీసుకుంది. జిల్లాలో 216 మంది ఉపకేంద్రాల పరిధిలో పనిచేస్తున్నారు.92 మంది అన్మానుడు కార్మికులు విద్యుత్తు నియంత్రికలు మరమ్మత్తులు చేయటం తదితర పనులు చేస్తున్నారు. పి సి ఏ సిబ్బంది 30 మంది ఉండగా వీరు విద్యుత్ మీటర్లు రీడింగ్ తీస్తున్నారు. ఆర్టిజన్ కార్మికులకు గ్రేడ్ వన్ లో రూపాయలు 29,000, 11 లో రూపాయలు 27,000, గ్రేడు 3 లో పనిచేసే వారికి రూపాయలు 16,000, గ్రేడ్ 4లో రూపాయలు 12,000 వేతన సమస్త అందిస్తోంది. అన్ మ్యానుడు కార్మికులకు రూపాయలు 15, 600 చెల్లిస్తున్నారు. ఈ చాలీచాలని వేతనంతో పనిచేస్తున్న కార్మికులు పలు డిమాండ్లతో గత ఎనిమిది రోజుల నుంచి నిరవధిక సమ్మెకు దిగారు. దీంతో ఉప కేంద్రాల్లో ఆపరేటర్లు నియంత్రికల మరమ్మత్తులు విద్యుత్ బిల్లు తీయటం వంటి సేవలు నిలిచిపోయాయి.

### డిమాండ్లు ఇవి..

ఆర్టిజన్ కార్మికులుగా పనిచేస్తున్న వారిలో విద్యార్యతను బట్టి విద్యుత్ శాఖలో ఉద్యోగులుగా తీసుకోవాలి. ఏపీ ఎస్ ఈ బి రూల్స్ వర్తింపు చేయాలి. అన్మానుడు కార్మికులను సంస్థలు విలీనం చేయాలి. 2026 పిఆర్సి అమలు చేయాలి.

విద్యుత్ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మెలో భాగంగా ఆరవ రోజు విద్యుత్ ఆర్టిజన్ కార్మికులు అన్ మ్యాన్ డు కార్మికులు బిల్ కలెక్టర్ కార్మికులు సంయుక్తంగా వారి సమస్యలను పరిష్కరించాలని ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మెట్పల్లి విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు సమ్మెలో పాల్గొన్న అనంతరం వారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఈబి రూల్స్ అమలు చేయాలని విద్యార్హత ఆధారంగా కన్వర్షన్ చేయాలని అన్యానుడు కార్మికులను ఆర్టిజన్ కార్మికులుగా గుర్తించి సంస్థ లో విలీనం చేసుకోవాలని స్టార్ట్ బిల్డర్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని 2026 పి ఆర్ సి ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు మా న్యాయ బద్ధమైన కోరిక నెరవేర్చే వరకు ఈ సమ్మె ఇలాగే కొనసాగుతుందని రాబోయే రోజుల్లో మరింత ఉధృతం చేస్తామని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కోటేష్ విష్ణు వర్ధన్ రాంబాబు నాగార్జున సాగర్ రాజేందర్ మహేష్ ధరణి మోనిక సౌజన్య రవి రంజిత్ శ్రీకాంత్ శ్రీనివాస్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం :దామ ధరణి



ఉద్యోగులతో సమానంగా పనిచేస్తున్నాం విద్యుత్ సంస్థ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. యజమాన్యం డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం కొనసాగిస్తాం. ఆర్టిజన్ కార్మికులు పనిచేయకపోతే సమస్త సేవలు కొనసాగటం ఇబ్బందిగా మారే అవకాశం ఉంది.

### అమలుతోనే విధుల్లోకి : విష్ణు కార్మికుడు



డిమాండ్ సాధనకు ఆందోళన చేస్తున్న పట్టించుకోవడం లేదు. ఈసారి అమలు పరిస్థితిని విధుల్లో చేరుతాం. సమస్త ప్రభుత్వం ఆలోచన చేసి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి చాలీచాలని వేతనంతో ఇబ్బందిగా ఉంది.

## అగ్నికి ఆహుతైన ఉపాధి హామీ మొక్కలు

**చందుర్తి ప్రభాతవార్త** పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని, వాటిని పరిరక్షించి భావి తరాలకు ఉపయోగపడే విధంగా ఉండాలని ప్రభుత్వాలు కృషి చేస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదు,చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలోని కోరుట్ల, వేములవాడ ప్రధాన రహదారి తో పాటు, మూడపల్లి నుండి నర్సింగాపూర్ మల్లికార్జున స్వామి ఆలయం కు వెళ్లే దారిలో ఉన్న ఒక వ్యవసాయదారుడు తన వ్యవసాయ క్షేత్రంలో ఉన్న గడ్డికి



గురువారం మంట పెట్టడాడు. ఉపాధి హామీలో నాటిన మొక్కలు, చెట్లు కూడా దహనం చేస్తున్నా చందుర్తిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమా వేశంకు వెళ్తున్న జిల్లా స్థాయి అధికారులు చూసి చూడనట్లు వెళ్లినట్లు స్థానికులు వాపోయారు. ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని, ఉపాధి హామీ మొక్కలకు నిప్పు పెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

**-శుభాకాంక్షలు తెలియజేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాజ్యసభ సభ్యుడిగా పార్లమెంటులో పదవీ ప్రమాణ స్వీకారం చేసిన వేం నరేందర్ రెడ్డికి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రావు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విజయరమణ రావుతో పాటు సహచర శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, బొజ్జు పటేల్ తదితరులు పాల్గొని నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రయోజనాల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం నరేందర్ రెడ్డి పార్లమెంటులో గళం విప్పాలని, తన పదవీ కాలంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## రామగుండంలో కోఆప్షన్ రేసు షురూ

- ఐదుగురు స్థానాలకు భారీ పోటీ
- నామినేషన్లకు ఈనెల 23 వరకు గడువు
- కాంగ్రెస్‌లో ఆశావహుల క్యూలు
- ఎంపికపై ఉత్కంఠ

గోదావరిఖని ,ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా రామగుండం నగరపాలక సంస్థలో కోఆప్షన్ సభ్యుల నియామకానికి అధికారులు గురువారం నోటిఫికేషన్ జారీ చేయడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా కదిలింది. జీవో నంబర్లు 57, 58 ప్రకారం సీడీఎంఏ మార్గదర్శకాల మేరకు ఐదుగురు సభ్యులను ఎంపిక చేయనున్నారు. అభ్యర్థులు ఈనెల 23వ తేదీ వరకు రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలోని టౌన్ ప్లానింగ్ విభాగంలో నామినేషన్ పత్రాలు దాఖలు చేయాలని కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.నోటిఫికేషన్‌లో ఎంపిక విధానం, అర్హతలను స్పష్టంగా పేర్కొన్నారు. ఐదుగురు సభ్యుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉండగా, వీరిలో ఇద్దరు మైనార్టీ వర్గాలకు, ముగ్గురు జనరల్ కేటగిరీకి చెందినవారిగా ఎంపిక చేయనున్నారు. రామగుండం మున్సిపాలిటికి కనీసం మూడు సంవత్సరాలు న్యాయ సేవలు అందించిన న్యాయవాదులు, మాజీ కార్పొరేటర్లు లేదా పరిపాలనపై ప్రత్యేక అనుభవం ఉన్నవారు పోటీకి అర్హులని అధికారులు తెలిపారు.ఈ ప్రక్రియ ప్రారంభం కావడంతో ముఖ్యంగా అధికార కాంగ్రెస్ పార్టీలో కోఆప్షన్ పదవుల కోసం పోటీ తీవ్రమైంది. దాదాపు 30 నుంచి 50 మంది వరకు ఆశావహులు ఉన్నట్లు సమాచారం. అయితే కేవలం ఐదు స్థానాలే ఉండటంతో ఎంపికపై ఉత్కంఠ నెలకొంది. మిగతా ఆశావహులకు అవకాశాలు దక్కకపోవడంతో పార్టీలో అసంతృప్తి చెలరేగే అవకాశం ఉందన్న చర్చలు సాగుతున్నాయి. మొత్తం మీద కోఆప్షన్ ఎంపికలు రామగుండం రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీసే సూచనలు కనిపిస్తున్నాయి.

## జిల్లా కేంద్రంలో రక్తదాన శిబిరం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :** ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు వారం రోజుల పాటు అగ్నిమాపక అమర వీరుల స్మారక వారోత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రం ఆవర ణలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు ఆధ్వర్యంలో



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సహకారంతో గురువారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి. ఎస్ లత హాజరై, ఈ రక్తదాన శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బి.ఎస్ లత మాట్లాడుతూరక్తదానం పట్ల ఇలాంటి అపోహలు అనుమానాలు అక్కరలేదని ప్రతి ఒక్కరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు.అలాగే, అగ్నిప్రమాదాలు మరియు ఇతర విపత్తులు సంభావించిన సందర్భంలో క్షణాల్లో ఘటనా స్థలానికి చేరుకొని ఆస్తులు, ప్రాణాలు కాపాడడంలో ముందుండేది అగ్నిమాపక సిబ్బందిదే ప్రధానపాత్ర అనీ, వారిని ముందుకు నడిపించే అధికారులే అసలైన రియల్ హీరోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సైదులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కొమురవెల్లి వేణుగోపాల్, జగిత్యాల, ధర్మపురి అగ్నిమాపక కేంద్రం అధికారులు కృష్ణ కాంత్, శ్రీకాంత్ సంబంధిత శాఖ ఉద్యోగులు, సిబ్బంది, బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డా. రాణి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలతో ప్రజలకు లబ్ధి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జిల్లాలో నిర్వహించనున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక మండల స్థాయి సమావేశాలను అత్యంత పకడ్బందీగా, ప్రజా పాలన ప్రతిబింబించేలా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశాలు చారిత్రాత్మకంగా నిలిచేలా సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్రం లో జిల్లాను అగ్రగామిగా నిలపాలని సూచించారు.గురువారం జగిత్యాల పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయగ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి. రాజ గౌడ్ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈరోజు జిల్లాలోని అన్ని మండలాల్లో మండల స్థాయి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల వారిగా లబ్ధిదారుల వివరాలను వెల్లడించాలని సూచించారు. రైతు భరోసా, రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, మహిళలకు రుణాలు, కార్పొరేషన్ల ద్వారా అందించిన రుణాలు, మహాలక్షి ్మ పథకం, సన్నబియ్యం పంపిణీ వంటి అంశాలపై అర్హులైన ప్రజలకు ప్రత్యేకంగా వివరించాలన్నారు. మండలాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమం, రైతు సంక్షేమం వంటి రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, అందరూ సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాజాత కళాకారుల బృందం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై పాటలు పాడి ప్రజలకు అవగాహనా కల్పించారు.ఈ సమావేశంలో జగిత్యాల రూరల్ మండలం స్పెషల్ ఆఫీసర్ బి. నరేష్, తహసీల్దార్ హకిమ్ , ఎంపీడీవో రమాదేవి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శక్తిమాత దశమ వార్షిక ఉత్సవాలు

**రామగిరి ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ అడ్రియాల గనిలో గురువారం శక్తి మాత(మైసమ్మ ఆలయం) దశమ వార్షిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శక్తి మాత(మైసమ్మ ఆలయం) నిర్మించుకొని పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం 07.00 గంటల నుండి 08.00 గంటల వరకు అమ్మవారికి అభిషేకం, అర్చన, ఉదయం 09.00 గంటలకు చండీ హోమం ప్రారంభం, ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అన్న ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎ జీఎం కొలిపాక నాగేశ్వరరావు, ఆర్జీ3 జీఎం సుంకర మధుసూదన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ కోడం జనార్ధన్, మేనేజర్ హస్తి పెంచలయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ అందే మధు, ఏఐటీయూసీ ఫిట్ సెక్రెటరీ ఇప్ప గంగాధర్, అర్చకులు సముద్రాల. విజయసారధి, తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధల తో మంద గొల్లల బొమ్మల కొలువు

**గొల్లపల్లి, ప్రభాతవార్త:**



గొల్లపల్లి మండలం భీమ్రాజుపల్లి గ్రామంలో గురువారం భక్తిశ్రద్ధల మధ్య మంద గొల్లల బొమ్మల కొలువు నిర్వహించారు. యాదవ కుల సంఘం అధ్యక్షుడు సింగారపు లచ్చయ్య నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో కుల గురువు రామస్వామి ఆధ్వర్యంలో బొమ్మల ఆవిష్కరణ చేపట్టారు.గంగాదేవి, మల్లికార్జున స్వామి, బీరప్పల వీరగాథలను ప్రతిబింబించే బొమ్మల ప్రదర్శన ఆకట్టుకుంది. ఒగ్గు కళాకారుల వాయిద్యాలు, జానపద గీతాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొలగాని శ్రీలత, ఉప సర్పంచ్ బొమ్మన రాజమ్మ, యాదవ సంఘం నాయకులు సింగారపు దొంగయ్య పాల్గొన్నారు.

# కెసిఆర్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

### కాంగ్రెస్ నాయకుల విమర్శలు అవివేకానికి నిదర్శనం

**రామగిరి ప్రభాతవార్త** కెసిఆర్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల ప్రజలకు



సంక్షేమ పథకాలు అందాయని, కాంగ్రెస్ నాయకుల విమర్శలు వారి అవివేకానికి నిదర్శనమని బిఆర్ఎస్ నాయకులు అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గురువారం వారు మాట్లాడుతూఇచ్చింది గోరంత చెప్పుకోవడం కొండంతగా ప్రచారం చేయడం కాంగ్రెస్ పార్టీ నాయకులకే సాధ్యమని విమర్శించారు. కల్వచర్ల గ్రామంలో కేవలం 20 మందికి మాత్రమే ఇళ్లు మంజూరు అయ్యాయి కానీ మొత్తం నిరుపేదలకు ఇళ్లు కట్టించినట్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వారు అన్నారు.రాష్ట్ర మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు మంథనిలో 20 మందికి కల్వచర్ల గ్రామ ప్రజాప్రతినిధులకు ఎటువంటి సంబంధం లేకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రొసీడింగ్ కాపీలు ఇచ్చిన వెంటనే, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకాలు నిర్వహిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కల్వచర్ల గ్రామానికి ఎలాంటి అభివృద్ధి జరగలేదని కాంగ్రెస్ నాయకులు చెప్పడం హాస్యాస్పదమని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాపతి శేఖర్, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, వార్డు సభ్యులు, కోయడ పద్మ, రేండ్ల కుమారస్వామి, సీనియర్ నాయకులు బొంకూర్ పోశం, ఆసం రాము, ఆసం ప్రభాకర్, ఇరుగురాల సంతోష్, మల్యాల పరశురాం, యాట భూమేష్, మెడగోని సదానందం గౌడ్, మల్యాల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రైవర్లు సహకరించాలి

### మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్

**రామగిరి ప్రభాతవార్త** కంటి పరీక్షలు చేయించుకొని వాహనాల డ్రైవర్లు రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని మంథని సీఐ బొల్లపల్లి రాజు గౌడ్ అన్నారు. రామగిరి ఎస్సై తాడవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం పన్నూరు లోని సాయిరాం గార్డెన్ లో అలైవ్, అరైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని సుమారు 40 మంది ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా మంథని సిఐ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణలో కంటి చూపు కీలకమని పేర్కొన్నారు. డ్రైవర్లు తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు. కంటి వైద్య శిబిరం ద్వారా రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. రహదారి భద్రతపై అవగాహన తోనే రహదారి ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి వాహనదారుడు రోడ్డుపై ప్రయాణించేటప్పుడు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం సురక్షి త ప్రయాణం కోసం రహదారులను నిర్మించినప్పటికీ, వాటిని వినియోగించే వారు క్రమశిక్షణతో, అవగాహనతో వాహనాలు నడపాలని సూచించారు. ఆటో డ్రైవర్లతో పాటు ద్విచక్ర వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆటో డ్రైవర్లు రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. "నేను భారతదేశ పౌరుడిగా మోటారు వాహన చట్టంలోని అన్ని నిబంధనలను పాటిస్తూ, ఇతరులకు అవగాహన కల్పిస్తూ, తోటి రహదారి వినియోగదారులను గౌరవిస్తూ, ప్రమాదాలు జరగకుండా బాధ్యతగా వ్యవహరిస్తాను" అని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎస్సై 2 దివ్య, తదితరులు పాల్గొన్నారు.




# కందెనకుంట మహిళా మృతి..?

పలు అనుమానాలు..!

వైద్యం వికటించి మృతి చెందిందా..?

అనారోగ్యంతో నా..,?

పలు అనుమానాలకు తావిస్తున్న గ్రామంలోని చర్చలు..



**బీర్‌పూర్ ప్రభాత వార్త.**జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కందనకుంట గ్రామానికి చెందిన బుద్ది చిన్నక్క (42) అనే మహిళ అనారోగ్యంతో మృతి చెందిందని గురువారం రోజు దాహన సంస్కారాలు నిర్వహించారు. ఆ మహిళా మృతి పై గ్రామంలో గ్రామ ప్రజల మధ్యన అనుమానస్పద చర్చలు జరుగుతున్నాయి.

ఆ మహిళ చికిత్స నిమిత్తం అనారోగ్యంతో జగిత్యాల లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో అడ్మిట్ కాగా నిన్న సాయంత్రం ఆ హాస్పిటల్ లో చికిత్స సమయంలో మరణించిందని కాదని అనారోగ్యంతో మరణించిందని కొందరు ఎవరికి వారు గ్రామంలో చర్చించుకుంటున్నారు. అసలు గ్రామస్తుల చర్చలో నిజం ఎంత అనేది ఎవరు చెప్పలేకపోతున్నారు. మహిళా మరణించిన తర్వాత గ్రామస్తులంతా కలిసి మృతదేహాన్ని ఇంటికి తీసుకు రావడానికి ఆసుపత్రి వద్ద ధర్నా నిర్వహించినట్టు స్థానికుల ద్వారా తెలుస్తుంది.ఆ ధర్నా ద్వారా హాస్పిటల్ రాజమాన్యం దిగి వచ్చి మృతదేహం అందచేసినట్టు తెలుస్తుంది. ఆ మహిళ అనారోగ్యంతో మృతి చెందినదా లేక వైద్యుల చికిత్సలో పొరపాటు వలన మృతి చెందిందా అనేది ఎవరు చెప్పలేకపోతున్నారు. ఎవరికి వారు వారికి తోచిన రీతిలో చర్చికొంటున్నారు.చికిత్స చేసిన వైద్యులు ఆమె మరణించిన విషయాన్ని గోప్యంగా ఉంచడానికి ప్రయత్నించారని మహిళా కుటుంబ సభ్యులను గ్రామస్తులకు నచ్చజెప్పి ఆర్థిక సహాయం అందజేసి పంపించారని స్థానికుల అనుమానాస్పద చర్చల ద్వారా తెలుస్తుంది.ఏది ఏమైనా ఒక నిరుపేత మహిళ ఎలా మరణించింది అనేది ఎవరికి అంత పట్టకుండా ఉంది. మహిళా మరణం వారి కుటుంబానికి తీరని లోటుగా కనిపిస్తుంది.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై మండల స్థాయి సమీక్ష

**బీర్ పూర్ ప్రభాత వార్త**




జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం కొనసాగింది.మండల ఎంపీడీవో భీమేష్ నేతృత్వంలో జరిగిన ఈ సమావేశంలో, సర్పంచ్‌లు మరియు వివిధ శాఖల అధికారులకు ప్రజా పాలన కార్యక్రమాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించారు.ప్రభుత్వం ద్వారా అందుతున్న పథకాల తీరును లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు, క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఎదురవుతున్న అంశాలపై చర్చించారు. లబ్ధిదారుల వివరాలను అధికారులకు చదివి వినిపించారు.అభివృద్ధి పనుల్లో ప్రజలను భాగస్వాములను చేస్తూ, ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భీమెష్,తహశీల్దార్ సుజాత, ఏవో తిరుపతి, ఎంపీఓ మధుసూదన్, ఇందిరమ్మ ఇండ్ల ఏఈ వాసం ప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎంఈఓ నాగభూషణం, హెల్త్ సూపర్వైజర్ కిషోర్ పవర్, ఎలక్ట్రిక్ ఇంజనీర్ శ్రీనివాస్, ఏపీఓ ప్రమీల, సర్పంచులపురం అధ్యక్షులు రాజగోపాల్ రావు, మరియు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు ఎల్లమట్ల హరీష్, సుశిన్ సృజన,రంగు లక్ష్మణ్, పూడూరు శ్రీలత రాజ్ కుమార్, చల్లా వినోద లక్ష్మణ్, చిక్రం మారుతి, తోడుసం ఇశ్రు, తోట శ్రీనివాస్, బనక సతీష్, పూరుక దిపకల్పన రామచందర్, బోడ సాగర్, మసీదు తిరుపతి, నర్సయ్య, కోనపల్లి శేఖర్,మరియు అధికారులు పాల్గొన్నారు.

## ప్రవేట్ సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులకు పని స్థలాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**రామగిరి ప్రభాతవార్త** రామగుండం ఆర్ జి 3 లో పనిచేస్తున్న ప్రైవేటు సెక్యూరిటీ కాంట్రాక్టు కార్మికులకు పని స్థలాలలో కనీస వసతులు కల్పించాలని కోరుతూ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న ఆర్ జి త్రీ జియం సుంకర మధుసూదన్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వేసవి కాలంలో పని స్థలాల్లో షెల్టర్ల ఏర్పాటు, డ్రింకింగ్ వాటర్, మజ్జిగ ప్యాకెట్స్, ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్స్ కార్మికులకు అందజేయాలని వినతి పత్రంలో కోరారు.అదేవిధంగా ఎలాంటి నిబంధన లేకుండా కార్మికులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించినందుకు జిఎం సుంకర మధుసూదన్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్,వి.కుమారస్వామి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు ప్రజాపాలన

**-అదనపు కలెక్టర్ వైవి గణేష్**

నర్సంపేట, ఏప్రిల్ 16, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వైవి గణేష్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మిరామానంద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్, ఏసీపీ రవీందర్‌రెడ్డిలు ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అధికారులును ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయాల్లో ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి, ప్రజలకు సత్వర సేవలు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల సమస్యలను



నేరుగా తెలుసుకోవాలని తెలిపారు. కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ప్రత్యేక మొబైల్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నామని, అధికారుల పనితీరును నిశితంగా గమనిస్తామని వారు అన్నారు. పట్టణంలో పారిశుధ్య పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి, చెత్త సేకరణ మరియు మురుగు కాల్వల శుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని శానిటైజేషన్ అధికారులను ఆదేశించారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు.

**-మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం లక్ష్మి రామానంద్ మాట్లాడుతూ.. :** మున్సిపాలిటీల్లో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెడుతునం అని, పారిశుధ్య కార్యక్రమాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. వేసవికాలం దృష్ట్యా వార్డుల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూసుకుంటామని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి ఎటువంటి వివక్ష లేకుండా, పారదర్శకంగా అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. కౌన్సిలర్లు, అధికారులు, పట్టణ ప్రజల సహకారంతో మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అనంతరం అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఏసీపీ రవీందర్ రెడ్డి రహదారి భద్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రజా ప్రతినిధులను, అధికారులకు కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకై రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తామని, సురక్షిత ప్రయాణం చేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ ముష్కే శ్రీనివాస్, ఎస్సై గూడ అరుణ్ కుమార్, మున్సిపల్ కౌన్సిలర్స్ బత్తిని రాజేందర్, మాదాసి రవి, ముత్తినేని వెంకన్న, ఎలకంటి విజయ్, హన్మకొండ శ్రీధర్, శివరాత్రి స్వామి, ఏపూరి శ్రీనివాస్ రెడ్డి, బాణాల ప్రసన్న, పొన్నాల మనిషా, వేముల సంధ్య, కొంపల్లి వీణ, దొంగల రజిత, శ్రీరామోజు రోజా రాణి, కొత్తకొండ మేఘన, ఇస్లావత్ రామ, ములకల వినోద, జూలూరి రోజా రాణి, మండల శ్రీదేవి, దొమ్మటి రమ్య, బూస శిరీష, మున్సిపల్ శాఖ, పోలీస్ శాఖ అధికారిలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్లూకోట్ ను గాయపరిచినముగ్గురు ట్రాక్టర్ వ్యక్తులపై కేసు నమోదు

వీణ వంక, ప్రభాతవార్త

వీణ వంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాసపెల్లి సాయి, వేముల రాజు, బండారి క్రాంతి లు ఆ ముగ్గురు వ్యక్తులు ట్రాక్టర్లలో అక్రమంగా ఇసుకను వీణవంక నుండి తరలిస్తుండగా అక్కడ పెట్రోలింగ్ నిర్వహిస్తున బ్లూ కోట్ రాజకుమార్ రెడ్డి వాటిని అడ్డుకోవడానికి వెళ్లగా నెట్టేసి పారిపోయారు. నెట్టేయడంతో చేతి వేలుకు గాయమై, సెల్ ఫోన్ ధ్వంసమినందున, బాధితుని ఫిర్యాదు మేరకు పై ముగ్గురిపై కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి గురువారం తెలిపాడు.

## తెలంగాణలో సాగుతోంది చంద్రబాబు మార్క్ పాలనే

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- కెసిఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపు

వేములవాడ, ప్రభాతవార్త:



తెలంగాణలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ సిఎం చంద్రబాబు నాయకుడు పాలన నడుస్తోందని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. గురువారం వేములవాడలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజక వర్గ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినరసింహా రావుతో కలిసి హాజరైన బాల్క సుమన్, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలకు తెగించి కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కెసిఆర్ తన పాలనలో అభివృద్ధి పథంలో అగ్రభాగాన నిలిపారని గుర్తు చేశారు. వేములవాడ నియోజక వర్గ అభివృద్ధి కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం వందల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసిందని స్పష్టం చేశారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభివృద్ధిని గాలికొదిలేసి, మంత్రి పదవీ కోసం ఆరాట పడుతున్నారని విమర్శించారు. ఆది శ్రీనివాస్ తన స్థాయికి మించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు బిజెపి ఎంపీలు చేసింది గుండు సున్నా అని, వారి వల్ల రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని ధ్వజమెత్తారు. ఈ నెల 20వ తేదీన జగిత్యాల జిల్లాలో జరిగే మాజీ సిఎం కెసిఆర్ భారీ బహిరంగ సభను, జీవన రెడ్డి చేరికను విజయవంతం చేయాలని, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు.

## సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్

**మల్యాల/ ప్రభాతవార్త** గ్రామ సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ అన్నారు, గురువారం మల్యాల మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు సర్పంచ్లతో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు, ప్రభుత్వ పథకాల అమలుపై అంశాల వారీగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతానికి సర్పంచులు కృషి చేయాలి అన్నారు, మండలంలో ఇప్పటివరకు 90 శాతం రేషన్ కార్డులను అందజేసినట్లు, రైతులకు రైతు భరోసా రైతుబంధు, వైద్యం, మహిళా సంఘాలు పురోగతిలో నడుస్తున్నాయని పేర్కొన్నారు, అంతేకాకుండా గ్రామపంచాయతీ భవనాలు మహిళా సంఘం భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు, సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా డిఆర్డిఓ కోరారు, జూన్ 2 నుండి ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఎంపీడీవో స్వాతి తెలిపారు, కార్యక్రమంలో తహసిల్దారు కిరణ్ కుమార్, ఎంపీఓ ఆమని, ఎం ఈ ఓ విజయ సింహారావు, ఏవో చంద్ర దీపక్, సిడిపిఓ, ఏపీఎం , విద్యుత్ ఏయి మండల ఏఈ ఇబ్రహీం, జ్ఞానేశ్వర్, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు,



## కౌన్సిలర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తా

కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు సుజిత్ రెడ్డి

చొప్పదండి, ప్రభాతవార్త:



కౌన్సిలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని నూతనంగా నియామకమైన చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల సంఘం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా పదో వార్డ్ కౌన్సిలర్ గుర్రం సుజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చొప్పదండి మున్సిపల్ లో కౌన్సిలర్లను సంఘటితం చేస్తూ వార్డుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సుజిత్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నిక అనంతరం కౌన్సిలర్లు సంఘం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రెండో వార్డు కౌన్సిలర్ కొట్టే సునీత అశోక్, మూడో వార్డ్ కౌన్సిలర్ జిల్లా అర్చనశ్రావణ్ కుమార్, నాలుగో వార్డ్ కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్, ఐదో వార్డ్ కౌన్సిలర్ వడ్లూరి అనూషశ్యాంసుందర్, ఆరో వార్డు కౌన్సిలర్ వలుగొత్తుల సురేష్, ఏడవ వార్డు కౌన్సిలర్ గుర్రం సుమలతగంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కెనాల్లో బోల్తాబడ్డ ఇసుక లారీ

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండల కేంద్రంలోని రంగపేట గ్రామ సరిహద్దులో కెనాల్ లో ఇసుక లారీ బోల్తా పడి డ్రైవర్ కు స్వల్ప గాయాలైనట్లు గురువారం తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మానకొండూరు వైపు నుండి ఊటూరు మానేరు వాగులోకి ఇసుక లారీ లోడింగ్ కోసం వెళ్తుండగా వీణవంక ప్రధాన రహదారి అయిన రంగ పేట గోదాముల వద్ద లారీ డ్రైవర్ అతివేగం నిర్లక్ష్యంగా నడపడంతో లారీ కెనల్లోకి దూసుకెళ్లి, ఎదుట ఉన్న విద్యుత్ స్తంభాలకు ఢీకొట్టడంతో కెనాల్ లో లారీ బోల్తా పడింది. విద్యుత్ స్తంభాలు పెరగడంతో రెండు గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనలో డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. లారీ ప్రమాదానికి గురై సమయంలో ఎదుట వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపారు. నిన్న అన్నారంలో, నేడు రంగపేటలో వరుసగా రెండు రోజులు రెండు లారీలు బోల్తాపడడంతో స్థానికులు భయాందోళన గురవుతున్నారు.

## మల్యాల ఏఎస్ఐ కృష్ణ కుమార్ కి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పి




మల్యాల /ప్రభాతవార్త

మల్యాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రుద్ర కృష్ణకుమార్ ఉత్తమ సేవలకు గాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, పోలీస్ స్టేషన్లో సెక్షన్ ఇన్చార్జిగా కూడా వ్యవహరిస్తున్న కృష్ణ కుమార్ తన సెక్షన్ పరిధిలో విధుల నిర్వహణతో పాటు రికార్డుల నిర్వహణ లో ఉత్తమ సేవలను అందించినందుకు గాను గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రాన్ని పొందారు, కాగా మల్యాల సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ తో పాటు పోలీసులు ఈ సందర్భంగా ఏఎస్ఐ ని అభినందించారు,

## ప్రజలకు చేరువైన ప్రజా పాలన

**- భీమారం మండలంలో 99 రోజుల ప్రగతి సమావేశం**

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో "ప్రజా పాలన – ప్రగతి నివేదిక 99 రోజుల ఆక్షన్ ప్లాన్"లో భాగంగా గురువారం మన్నెగూడెం రైతు వేదికలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నీరజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించడంతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న కార్యక్రమాలపై స్పష్టత ఇచ్చారు. ప్రభుత్వ లక్ష్యం ప్రతి పౌరునికి పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించడమేనని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు పాల్గొని, తమ శాఖల ద్వారా అమలవుతున్న పథకాల వివరాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, రుణ మాఫీ, గృహ జ్యోతి, మహాలక్ష్మి ... గ్యాస్ వంటి కీలక సంక్షేమ పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామ స్థాయిలో ఉన్న సమస్యలను అధికారులు గమనించి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీమారం మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబందించిన అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం



కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

మండల స్థాయిలో ఐలాపూర్‌లోని ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో ఎంపీడీవో వోదెల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కొత్తగా ప్రవేశపెట్టనున్న పథకాల గురించి కూడా వివరించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి భద్రత కల్పించేందుకు "ఇందిరమ్మ కుటుంబ జీవితం బీమా" పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన పథకంను ఇంటర్మీడియట్ స్థాయికి విస్తరించనున్నట్లు తెలిపారు. వికలాంగ విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక మోటారు వాహనాలు అందించనున్నట్లు వెల్లడించారు. రైతుల అభివృద్ధి కోసం పంటల విభిన్నీకరణ, సహజ వ్యవసాయంకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ పథకాల అమలుతో మండల ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కలుగుతాయని, అభివృద్ధి వేగవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, ఎమ్మార్వో చైతన్య, ఎంఈఓ నరేశం, వ్యవసాయ అధికారి నాగమణి, ఎంపీవో రాజశేఖర్, ఎస్ఐ చిరంజీవి, ఏపీఎం సమత , ఏపీవో మమత, ఏఈ సుచరిత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధిక పలువురు మండల స్థాయి అధికారులు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు మహిళా సంఘ సభ్యులు అంగన్వాడి సిబ్బంది, మెడికల్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే ఈ ప్రణాళిక లక్ష్యం

కోరుట్ల, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే ఈ ప్రణాళిక లక్ష్యమని మున్సిపల్ కమిషనర్ రవీందర్ అన్నారు. కోరుట్ల పట్టణంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికఖి లో భాగంగా మున్సిపల్ పట్టణ స్థాయి సమావేశం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగింది. ముందుగా ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్రీయ గేయాలాపనతో



ప్రారంభమైంది. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజల ఉద్దేశించి పంపిన సందేశాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి సవివరంగా వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడటమే ఈ ప్రణాళిక ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చైర్ పర్సన్, వైస్ చైర్మన్ ,కౌన్సిల్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత, వైస్ చైర్‌పర్సన్ షాహెద్, మున్సిపల్ కౌన్సిలర్లు, పట్టణ స్థాయి అన్ని విభాగాల అధికారులు, మున్సిపల్ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## దళారులకు ధాన్యం అమ్మి మోసపోయి గోస పడొద్దు



కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

మార్కెట్ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి మొక్కజొన్న సంచులను త్వరగా లోడింగ్ పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అధికారులకు సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో మొక్కజొన్న పంటను విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన రూ. 2400ల మద్దతు ధరలకు అమ్మి సొమ్ము చేసుకోవాలి కానీ దళారుల నమ్మి విక్రయించి మోసపోయి గోస పడొద్దన్నారు. కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి తో కలిసి సందర్శించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కోరుట్ల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో మార్క్ ఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా ఇంకా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. మొక్కజొన్న సంచులను లోడింగ్ పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల ఏఎస్ఐ కృష్ణ కుమార్ కి ప్రశంసా పత్రం అందజేసిన ఎస్పి

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ రుద్ర కృష్ణకుమార్ ఉత్తమ సేవలకు గాను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రశంస పత్రాన్ని అందజేశారు, పోలీస్ స్టేషన్లో సెక్షన్ ఇన్చార్జిగా కూడా వ్యవహరిస్తున్న కృష్ణ కుమార్ తన సెక్షన్ పరిధిలో విధుల నిర్వహణతో పాటు రికార్డుల నిర్వహణ లో ఉత్తమ సేవలను అందించినందుకు గాను గురువారం జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన క్రైమ్ మీటింగ్ లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఈ ప్రశంస పత్రాన్ని పొందారు, కాగా మల్యాల సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ తో పాటు పోలీసులు ఈ సందర్భంగా ఏఎస్ఐ ని అభినందించారు,

## సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్**

మల్యాల/ ప్రభాతవార్త



గ్రామ సర్పంచులు గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలని జగిత్యాల డిఆర్డిఓ రఘువరన్ అన్నారు, గురువారం మల్యాల మండల కేంద్రంలో మండల స్థాయి అధికారులు సర్పంచ్లతో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ప్రత్యేక సమీక్ష నిర్వహించారు, ప్రభుత్వ పథకాల అమలుపై అంశాల వారీగా ఆయా శాఖల అధికారులు ప్రగతి నివేదించారు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు విజయవంతానికి సర్పంచులు కృషి చేయాలి అన్నారు, మండలంలో ఇప్పటివరకు 90 శాతం రేషన్ కార్డులను అందజేసినట్లు, రైతులకు రైతు భరోసా రైతుబంధు, వైద్యం, మహిళా సంఘాలు పురోగతిలో నడుస్తున్నాయని పేర్కొన్నారు, అంతేకాకుండా గ్రామపంచాయతీ భవనాలు మహిళా సంఘం భవనాలు నిర్మించడం జరుగుతుందన్నారు, సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా డిఆర్డిఓ కోరారు, జూన్ 2 నుండి ప్రతి కుటుంబానికి 5 లక్షల బీమా కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభిస్తుందని ఎంపీడీవో స్వాతి తెలిపారు, కార్యక్రమంలో తహసిల్దారు కిరణ్ కుమార్, ఎంపీఓ ఆమని, ఎం ఈ ఓ విజయ సింహారావు, ఏవో చంద్ర దీపక్, సిడిపిఓ, ఏపీఎం , విద్యుత్ ఏయి మండల ఏఈ ఇబ్రహీం, జ్ఞానేశ్వర్, మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాల్గొన్నారు,

## మల్యాల తహసిల్దార్ కిరణ్ ను కలిసిన గొల్లపల్లి సర్పంచ్

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండలం తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం, కిరణ్ కుమార్ ను గురువారం మల్యాల మండలంలోని గొల్లపల్లె సర్పంచ్ గడ్డం నడిపి మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తిరుపతి, మండల బిజెపి ఉపాధ్యక్షుడు గడ్డం గంగయ్య, మధు పాల్గొన్నారు



## కమలాపూర్ మండలంలో సర్పంచుల నిరసన..

**జనరల్ ఫండ్ నిధులు విడుదల చేయాలి.**

**.గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి..**

**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం..**

కమలాపూర్: ప్రభాతవార్త

.హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీలకు సంబంధించిన జనరల్ ఫండ్ నిధులను వెంటనే విడుదల చేయాలని సర్పంచులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామపంచాయతీలు స్థానికంగా వసూలు చేసిన పన్నుల రూపంలోని జనరల్ ఫండ్ నిధులు ప్రభుత్వ ఖాతాల్లోనే నిల్వ ఉండటంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని సర్పంచులు తెలిపారు.మురుగు కాలువల శుభ్రత, వీధి దీపాల నిర్వహణ,



తాగునీటి పైప్‌లైన్ల మరమ్మత్తులు వంటి అత్యవసర పనులు చేయలేకపోతున్నామని కోరుతూ సర్పంచులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సతీష్ మాట్లాడుతూ, గ్రామ స్వరాజ్యం గురించి మాట్లాడే ప్రభుత్వాలు గ్రామాలకు అవసరమైన నిధులు విడుదల చేయకపోవడం విచారకరమన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 15వ ఫైనాన్స్ నిధుల నుంచే జీతాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం గత రెండేళ్లుగా గ్రామపం చాయతీలకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శిం చారు .గ్రామపంచాయతీలు ఇంటి పన్నుల రూపంలో వసూలు చేసి ట్రెజరీలో జమ చేసిన జనరల్ ఫండ్ నిధులను వినియోగించుకునే అవకాశం లేకపోవ డంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని తెలిపారు.చెక్కులు విడుదల కాకపో వడంతో సరఫరాదారులు కూడా సామగ్రి ఇవ్వడానికి ముం దుకు రావడం లేదన్నారు. దీంతో గ్రామపంచాయతీలపై నమ్మకం తగ్గుతోం దని పేర్కొ న్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గ్రామపంచాయతీలకు రూ.10 లక్షలు చొప్పున ఇస్తామని ప్రకటించినప్పటికీ ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని తెలి పారు.వెంటనే జనరల్ ఫండ్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో సర్పంచులు కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కత్తి రమేష్, నకిర్త రాజు, నాగలక్ష్మి ్మ సురేష్, వనజ కళాధర్ రాధిక, కర్ణాకర్ కొత్తపెల్లి రాజు, చేరాలు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సు విజయవంతానికి పిలుపు..

**ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.**

కమలాపూర్:ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో మండల అధ్యక్షుడు మోటం సంపత్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మ శోభన్ బాబు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించనున్న ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల భూమి, నెలకు రూ.25 వేల గౌరవ వేతనం (పింఛన్), ప్రభుత్వ గుర్తింపు కార్డు ఇవ్వాలని కోరారు.అలాగే ఉద్యమ సమయంలో నమోదైన కేసులను ఎత్తివేయాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా తెలంగాణ ఉద్యమకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు పబ్బు సతీష్, కత్తి రమేష్, కొత్తపెల్లి రాజు, నకిర్త రాజు మాజీ ఎంపీపీ మాట్ల రమేష్, తడక శ్రీకాంత్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉపాధ్యక్షులు నకిర్త ఒదేలు, ధర్మముల సదానందం, తొట్టిపాటి సారయ్య, కనుకుంట్ల అరవింద్, కొలిపాక రమకాంత్, ఒదేలు, వల్లంపట్ల నరసయ్య, సలీం తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ కమలం:

**రాష్ట్ర ప్రథమ స్థానంలో వైష్ణవి...**

**కడుపేద కుటుంబం నుంచి రాష్ట్ర ప్రథమం..**

**ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిదర్శనం..**

**కమలాపూర్ గర్వించదగ్గ విద్యార్థిని: వైష్ణవి...**

కమలాపూర్: ప్రభాతవార్త.

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల (ఎం.జె.పి) పాఠశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న కోరే వైష్ణవి 470 మార్కులకు గాను 468 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.నిరుపేద కుటుంబంలో జన్మించిన వైష్ణవి చిన్నప్పటి



నుంచే కష్టాలను ఎదుర్కొంటూ చదువులో ప్రతిభ కనబరిచింది. తండ్రి లేకపోయినా తల్లి సంధ్యారాణి కష్టపడి చదివించగా వైష్ణవి పట్టుదలతో ఈ ఘనత సాధించింది.వైష్ణవి పదవ తరగతిని ప్రభుత్వ బాలికల పాఠశాలలో పూర్తి చేసి ప్రస్తుతం ఎం.జె.పి బాలికల గురుకుల పాఠశాలలో చదువుతోంది.ప్రభుత్వ పాఠశాలలో చదివి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల గ్రామంలో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ వైష్ణవిని అభినందించి నగదు ప్రోత్సా హం అందజేశారు.కష్టపడి చదివి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కడుపేద కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థిని రాష్ట్ర ప్రథమంగా నిలవడం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి నిదర్శనమని పేర్కొన్నారు.అదేవిధంగా కురుమ సంఘం సభ్యులు వైష్ణవిని శాలువాతో సత్కరించి నగదు ప్రోత్సాహం అందించారు. ఒకటో వార్డు సభ్యురాలు మార్క సరిత వైష్ణవిని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సంఘాల నాయకులు, గ్రామస్తులు వైష్ణవిని అభినందిస్తూ ఆమె భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షి ంచారు.కష్టాలను అధిగమించి పట్టుదలతో చదివితే ఏ లక్ష ్యమైనా సాధ్యమేనని వైష్ణవి మరోసారి నిరూపించింది.

## పేదలకు అందించే వైద్యం,విద్య విషయంలో ముందుంటాం...

**కాంగ్రెస్ నేత ప్రణవ్**

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

పేదలకు వైద్యం అందించడంలో ముందుండే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ముందుకు వెళ్తుందని, ఇప్పటికే జమ్మికుంట(15), హుజురాబాద్ (15) ప్రభుత్వ ఆసుపత్రులకు కలిపి 30లక్షలు కేటాయించగా, తాజాగా



హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని జమ్మికుంట, కమలాపూర్ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ లను మంజూరు చేయించడం జరిగిందని కాంగ్రెస్ నేత ప్రణవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు వైద్య, ఆరోగ్య శాఖ నుండి అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యాయి. ఇక్కడ డయాలసిస్ సెంటర్ లు కావాలని పేదలు డయాలసిస్ చేసుకోవడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లడం ఇబ్బంది అవుతుందని రోగులు వొడితల ప్రణవ్ కు విన్నవించగా, దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పలుమార్లు దృష్టికి తీసుకుళ్ళగా, దానికి సానుకూ లంగా స్పందించిన మంత్రి డయాలసిస్ సెంటర్లు మంజూరు చేయడం పట్ల



హర్షం వ్యక్తం చేశారు. ప్రణవ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు, జిల్లా మంత్రులు, ఇంచార్జి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు అందించే వైద్య, విద్య విషయంలో ముందుంటామని రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్ని విధాల అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## ఘనంగా వరల్డ్ ఆర్ట్ డే వేడుకలు...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్ట్ డే వేడుకలు జమ్మికుంట పట్టణంలోని రఘు ఆర్ట్ గ్యాలరీలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జమ్మికుంట ఇన్స్పెక్టర్ ఎస్ రామకృష్ణ గౌడ్ పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐ



రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ కంటికి కనిపించే అందాలన్నీ కుంచతో రంగులు అందమైన చిత్రాలకు రూపం దాల్చేవారే ఆర్టిస్టులను అభివర్ణిం చారు.సంగీతం, గానం , ఎన్నో కలలు ప్రజలను ఆనందింప చేస్తాయని అన్నారు. సీనియర్ ఆర్టిస్ట్ శిల్పా భాస్కర్ మాట్లాడుతూ ప్రపంచంలో లియోనార్డ్ డావిన్సీ అనే గొప్ప కళాకారుడు మోనాలిసా చిత్రాన్ని అద్భుతంగా గీసి అత్యంత విలువైన పెయింటింగ్ గుర్తింపు వచ్చిందన్నారు. లియోనా డావెన్సీ జన్మదినాన్ని పురస్కరించుకొని ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు భువనేశ్వర్ (శ్రీరామ్ ఆర్ట్స్), సీనియర్ ఆర్టిస్టులు వీరస్వామి (సిటీ ఆర్ట్స్) ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ అంబాల ప్రభాకర్ (ప్రభు ఆర్ట్స్ ) బ్రహ్మం (బ్రహ్మాస్) సంతోష్ (సంతు ఆర్ట్స్) సాయినాథ్ (మెర్సీ ఆర్ట్స్) కమల్ విశ్వ (కమల్) ఆర్ట్స్ , సంపత్ చందు తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్ లో అరైవ్, అలైవ్ కార్యక్రమం...

**ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు..**

**రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత..సిఐ నవీన్..**

కమలాపూర్: ప్రభాతవార్త.

కమలాపూర్ మండలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా డిజిపి ఉత్తర్వుల మేరకు అరైవ్, అలైవ్ నాలుగవ రోజు షెడ్యూల్లో భాగంగా కమలాపూర్ మండలంలోని ఆటో, లారీ డ్రైవర్ల అందరికీ కమలాపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీసుల ఆధ్వర్యంలో డాక్టర్లచే కంటి పరీక్షలు చేయించారు. అనంతరం డ్రైవర్ ల, యొక్క వాహనాల రిజిస్ట్రేషన్ కాగితాలను ఇన్సూరెన్స్ పేపర్లను పరిశీలించినట్లు సిఐ నవీన్ తెలిపాడు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని కోరుతూ డ్రైవర్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ మాట్లాడుతూ, ఆటో డ్రైవర్లు తమ వాహనాలను సరిగ్గా నిర్వహించుకోవాలని,రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. అలాగే, తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను సరిగ్గా ఉంచుకో వాలని, ఇన్సూరెన్స్ పేపర్లు, రిజిస్ట్రేషన్ కాగితాలు సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలని తెలిపారు. అలాగే, ఆటో డ్రైవర్లు తమ ఆరోగ్యం విషయంలో కూడా శ్రద్ధ వహించాలని, కంటి పరీక్షలు చేయించుకోవడం వలన తమ ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన నియమాలు పాటించాలని వివరించడం జరిగిందని సిఐ నవీన్ తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలన్నారు. డ్రైవర్లు కంటి చెక్ అప్ చేయించుకోవడం, సీట్ బెల్ట్ ధరించడం, హెల్మెట్ ధరించడం, మొబైల్ ఫోన్ ఉపయోగించకపోవడం వంటి నియమాలను పాటించాలి. రోడ్డుపై జాగ్రత్తగా ఉండడం, వాహనాలను సరిగ్గా నిర్వహించడం వంటి నియమాలను పాటించాలి. రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత, కాబట్టి ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించి, ప్రమాదాలను నివారించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్సై లు, దిలీప్, మధు, పోలీస్ సిబ్బంది, ఆటో, లారీ డ్రైవర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ ను త్వరగా రద్దు చేయాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ లో ఏర్పాటు చేయతలపెట్టిన డంపింగ్ యార్డ్ రద్దును త్వరగా చేయాలని హుజురాబాద్ మండలం జూపాక గ్రామానికి చెందిన



మహిళలు నినదించారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద డంపింగ్ యార్డ్ వ్యతిరేక అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరసన దీక్షలో సర్పంచ్ స్వప్న ఆధ్వర్యంలో మహిళలు, గ్రామస్తులు నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పాడవుతుందని, డంపింగ్ యార్డ్ వల్ల వాయు కాలుష్యం, నీటి కాలుష్యం, శబ్ద కాలుష్యం వల్ల ప్రజలు నష్టపోతారని తెలిసి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు వ్యతిరేకమైన కార్యక్రమాలు చేపట్టకూడదని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జూపాక గ్రామస్తులతో పాటు అఖిలపక్ష నాయకులు ఈశ్వర్ రెడ్డి, రత్నం, జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, హనుమంత రావు, ఎల్లయ్య, సమ్మయ్య, లక్ష్మణమూర్తి, వెంకన్న, జనార్దన్, వెంకట్రావు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో ప్రజల భాగస్వామ్యం ముఖ్యం.. నోడల్ అధికారి

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక మండలస్థాయి సమావేశం గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి



మండల రెవెన్యూ అధికారి భాస్కర్, మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ రావుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని 18గ్రామాల పరిధిలో నిర్దిష్టమైన ప్రణాళికలతో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ప్రతిగ్రామంలో అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు. గ్రామాలలో ప్రజలకు ప్రస్తుతం అందిస్తున్న రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వరిధాన్యానికి బోనస్, పెన్షన్లపై విస్తృతంగా సమాలోచనలు చేసారు. ఈ సందర్భంగా ఎంపిడివో రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు బాధ్యతగా అన్ని గ్రామాలలో పర్యటించి, శాఖకు సంబంధించిన సమగ్రమైన నివేదికలను అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, ఎంఈవో రాములు నాయక్, ఎస్సై క్రాంతికుమార్, డాక్టర్ మధులతో పాటు పలు శాఖల అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతుకు నష్టపరిహారం చెల్లించాలి

చిగురుమామిడి, ప్రభాత వార్త :

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ మూలంగా చేతికొచ్చిన మొక్కజొన్న పంట పూర్తిగా కాలిపోయిందని, బాధిత రైతు బొల్లి లింగయ్యకు లక్ష రూపాయల తక్షణ నష్టపరిహారం అందజేసి, ప్రమాదానికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య డిమాండ్ చేశారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట



గ్రామంలో బుధవారం కాలిపోయిన మొక్కజొన్న పంటను బిఆర్ఎస్ పార్టీ నాయకుల బృందం బాధిత రైతును కలిసి ప్రమాదం జరిగిన తీరును గురువారం పరిశీలించారు. విద్యుత్ లూజు వైర్లతో ప్రమాదం జరిగిందని, పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోకపోవడం, రైతుల సమస్యపై నిరక్ష ్యంగా వ్యవహరించడం దారుణమన్నారు. వెంటనే సంబంధిత అధికారులు కాలిపోయిన పంటను పరిశీలించి తక్షణ నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ చిగురుమామిడి మండల రైతంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని, అత్యధిక ఓట్ల మెజారిటీ ఇచ్చి గెలిపిస్తే ఇక్కడి ప్రజలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. సాగునీరు అందక 100ఎకరాల్లో వరి పంటలు ఎండిపోతే కనీసం రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని, ఈ ప్రాంత ప్రజలకు మంచి బుద్ధి చెబుతున్నారని మంత్రి తీరుపై మండిపడ్డారు. మంత్రి వెంటనే స్పందించి బాధిత రైతును ఆదుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పిల్లి వేణు, అనుమాండ్ల సత్యనారాయణ, మక్బుల్ పాషా, కూతురు శరభందరెడ్డి, దోనపాటి కృష్ణారెడ్డి, దామ శ్రీనివాస్, ఎడెల్లి సంపత్, వార్డ్ సభ్యుడు ఆగయ్య, పిల్లి యాదగిరితదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నాణ్యత లోపంపై కలెక్టర్ కు ఫిర్యాదు

చిగురు మామిడి, ప్రభాత వార్త :

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామానికి చెందిన నాలుగవ వార్డు మెంబర్ సయ్యద్ షరీఫ్ తమ గ్రామంలో పోసిన సీసీ రోడ్డు నాణ్యత ప్రమాణాలు పాటించలేదని ఆరోపిస్తూ గురువారం రోజు కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్లు షరీఫ్ విలేకరులకు తెలిపారు. షరీఫ్ మాట్లాడుతూ సీసీ రోడ్డుకు నాణ్యమైన సిమెంట్ వాడలేదని, వాటర్ క్యూరింగ్ సరిగా జరగలేదని, నిర్మాణం పై అధికారుల పర్యవేక్షణ లోపించిందని, సర్పంచ్ భార్యకే సిసి రోడ్ నిర్మాణ కాంట్రాక్టు ఇచ్చినప్పటికీ సబ్ కాంట్రాక్ట్ పేరు మీద వేరే గ్రామానికి చెందిన వ్యక్తికి ఇవ్వడం నిబంధనలకు విరుద్ధమని ఫిర్యాదులో పేర్కొన్నట్లు షరీఫ్ తెలిపారు. ఇట్టి విషయంపై ఉల్లంపల్లి సర్పంచ్ అలువాల శంకర్ ను ప్రభాత వార్త వివరణ కోరగా తాము ప్రభుత్వ నిబంధనల మేరకే సీసీ రోడ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, అధికారుల పర్యవేక్షణలోనే తాము గ్రామ అభివృద్ధి పనులను చేపడుతున్నామని, నాణ్యత లోపం అనేది అబద్ధమని, తాము ఏ విచారణ కైనా సిద్ధమని సర్పంచ్ శంకర్ తెలిపారు.

## రసాభాసగా సాగిన సర్వసభ్య సమావేశం.....

### సర్వసభ్య సమావేశం బహిష్కరణ.....

### ఎంపీడీఓ హామీతో సజావుగా నిర్వహించిన సభ..

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట పట్టణంలోని కెవికెలో గురువారం మండల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక”పై గురువారం ఎంపీడీఓ పద్మావతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా2023 సంవత్సరం నుండి 2026 మార్చి వరకు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు , అమలు జరుగుతున్న స్కీముల వివరాలు, రాబోవు స్కీమ్స్ గురించి వివరించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు జరుగుతున్న వివిధ పథకాల గురించి ,రాబోయే కాలంలో అమలు చేయబడే స్కీముల గురించి వివరించడం దీని



యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈసమావేశానికి 20 మంది సర్పంచులకు గాను 15 మంది హాజరైనప్పటికీ, సభ నిర్వహణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సభ ప్రారంభం నుంచే సర్పంచులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తమకు కనీస గౌరవం ఇవ్వలేదని మండిపడ్డారు. కూర్చునేందుకు సరైన వసతి లేకపోవడం, తాగునీటి సదుపాయం కూడా కల్పించకపోవడం వంటి అంశాలపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా, సమావేశంలో చర్చించాల్సిన వివిధ ప్రభుత్వ శాఖల నివేదికల జిరాక్స్ ప్రతులు అందించకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సర్పంచులను అవమానించేందుకే ఈ సమావేశం నిర్వహించినట్టుగా ఉందని విమర్శించారు. అందుకు నిరసనగా సర్పంచులు సమావేశం మధ్యలోనే బయటకు వెళ్లిపోయారు. ఈ పరిణామం సమావేశ వాతావరణాన్ని ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. అధికారులపై నమ్మకం కోల్పోయామంటూ వారు తమ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై స్పందించిన ఎంపీడీవో పద్మావతి, సర్పంచులను తిరిగి సమావేశానికి రావాలని కోరుతూ నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం, అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎంపీడీవో హామీతో కొంతమేర శాంతించిన సర్పంచులు తిరిగి సమావేశ ప్రాంగణానికి చేరుకుని చర్చల్లో పాల్గొన్నారు. అయితే, ఈ ఘటన మండలంలో ప్రజాప్రతినిధులఅధికారుల మధ్య సమన్వయం లోపాన్ని మరోసారి బయటపెట్టింది. భవిష్యత్తులో ఇలాంటి వివాదాలు రాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మావతి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ప్రత్యేక అధికారి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, సర్పంచులు మధుసూదన్ రెడ్డి, పర్లపెల్లి విజయ్, కప్పల పోచయ్య, కొండ అర్జున్, గాజనవేణి లక్ష్మి ృ.పద్మ,కుమార స్వామి, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రజలకందేలా కృషిచేయాలి....

### మండల ప్రత్యేకాధికారి.

వీణవంక, ప్రభాత వార్త:

మండల అధికారులు ,సర్పంచులు సమన్వయంతో సంక్షేమ పథకాలు ప్రజలకందేలా కృషిచేయాలని మండల ప్రత్యేకాధికారి సల్మాన్ రాజ్ అన్నారు. ప్రజాపాలన ..ప్రగతి ప్రణాళిక లో భాగంగా గురువారం మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల ప్రత్యేకాధికారి అధ్యక్షతన మండల ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ విభాగాల మండల స్థాయి అధికారులు,సర్పంచులు ,పంచాయితీ సెక్రటరీలు హాజరయ్యారు. సమావేశములో ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, మహాలక్ష్మి ృ, సబ్సిడీ గ్యాస్,సన్నబియ్యం లాంటి సంక్షేమ పథకాలను



సంబంధిత అధికారులు చదివి వివరించారు. ఈ కార్యక్రమములో మండల తహసిల్దార్ రాజమల్లు, ఎంపీఓ సురేందర్, వ్యవసా య ాధికారి గణేష్,పశువైద్యాధికారులు శ్రీకాంత్ , అభిలాష్ రెడ్డిల తో తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ లో పోలీస్ బాస్ అరైవ్ అలైవ్ లో భాగంగా రాక...

### నేడు భారీ సదస్సు

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక“ 99 రోజుల కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి కరీంనగర్ చేరుకున్నారు. తెలంగాణ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖిఅరైవ్ అలైవ్ఖి రోడ్డు భద్రత వారోత్సవాల 5వ రోజు కార్యక్రమాల్లో ప డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొంటారు. కరీంనగర్ లో పోలీస్ బాస్అరైవ్ అలైవ్ లో భాగంగా రాక...నేడు భారీ సదస్సు కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక“ 99 రోజుల కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర డిజిపి శివదర్ రెడ్డి కరీంనగర్ చేరుకున్నారు. తెలంగాణ పోలీస్ శాఖ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఖిఅరైవ్ అలైవ్ఖి రోడ్డు భద్రత వారోత్సవాల 5వ రోజు కార్యక్రమాల్లో ప డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొంటారు. ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రత అవగాహన సదస్సులలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌లో నిర్వహించే జిల్లా స్థాయి భారీ అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరవుతారు. దీనికోసం గురువారం కరీంనగర్ చేరుకున్న డీజీపీకి జిల్లా పోలీసు యంత్రాంగం ఘన స్వాగతం పలికింది. రాత్రికి ఇక్కడే బస చేసి శుక్రవారం



ఉదయం పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం రోడ్డు భద్రతపై ఏర్పాటు చేసిన సదస్సులో ప్రజలను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తారు.

# కమలాపూర్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రివ్యూ మీటింగ్..

**పారదర్శకతతో నిబద్ధతతో పనిచేయాలి ఝాన్సీ రాణి రవీందర్..**

**370 డబుల్ బెడ్ రూమ్ గృహముల పంపిణీకు చర్యలు ఎంపీడీవో..**

కమలాపూర్: ప్రభాతవార్త

.కమలాపూర్ మండలంలో అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు గ్రామ సర్పంచులతో ఎంపీడీవో గుండె బాబు అధ్యక్షతన నిర్వహించిన 99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేసే విషయంలో అధికారులదే కీలక పాత్ర అని, పారదర్శకతతో నిబద్ధతతో పనిచేసే ప్రభుత్వానికి అధికారులు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కమలాపూర్ మండలంలో పేదలకు పంపిణీ చేయవలసిన 370 డబుల్ బెడ్ రూమ్ గృహములను అతి త్వరలో లబ్ధిదారులకు పంపిణీ చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ సర్పంచులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో, గ్రామాలలోని పారిశుధ్య పనులను, రోడ్లు, వీధి దీపాలు వంటి అనేక రకమైన సమస్యలను పరిష్కరించడంలో చేసిన వాటి గురించి వివరించారు.అన్ని గ్రామాలలో ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని ఉన్నవారు రెన్యువల్ చేసుకోవాలని ఎంపీ ఓ చేతన్ రెడ్డి సూచించారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో గృహ జ్యోతి లబ్ధి పొందని వారి నుండి దరఖాస్తులు స్వీకరించి త్వరలోనే అందరికీ గృహ జ్యోతి లబ్ది పొందే విధంగా ప్రణాళిక సిద్ధం చేసి లబ్ది చేకూర్చే విధంగా పనిచేస్తామని వారు వివరించారు.విద్యాశాఖ ఎంఈఓ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో విద్యాశాఖ బలోపేతానికి తగిన చర్యలు తీసుకుంటామని, వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో బ్రేక్ఫాస్ట్ సౌకర్యం ప్రభుత్వం కల్పిస్తుందని తల్లిదండ్రులు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించే విధంగా సహకరించాలని వారు కోరారు.అదేవిధంగా మండలంలో భీంపల్లి, శంబునిపల్లి, కానిపర్తి , మూడు గ్రామాలలో, ప్రీ ప్రైమరీ పాఠశాలలు మంజూరు అయ్యాయని వచ్చే విద్యా సంవత్సరం నుండి అవి నడుస్తాయని మీ తల్లిదండ్రులు పిల్లల్ని ప్రీ ప్రైమరీ పాఠశాలలో చేర్పించి వారి భవిష్యత్తు బాగుండే విధంగా సహకరించాలని తల్లిదండ్రులకు ఎంఈఓ సూచించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ మాట్లాడుతూ, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామ సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ప్రోగ్రామ్ స్పెషల్ ఆఫీసర్ అయినటువంటి జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ మాట్లాడుతూ, "గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో పలు కార్యక్రమాలు చేపట్టాలని" సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్, విద్యాశాఖ, పోలీస్ శాఖ, గృహ నిర్మాణ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో అధికారులు, సర్పంచులు తమ తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెలిబుచ్చి, వాటి పరిష్కారానికి అధికారుల సహకారం కోరారు. అధికారులు కూడా సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సమావేశం ముగింపులో ఎంపీడీవో గుండె బాబు మాట్లాడుతూ, "ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామ సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని" సూచించారు.



# ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి

## -- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

ప్రభుత్వ పథకాలపై ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన కల్పించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వి. శ్రీధర్ అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణ శివారులోని కేసీ క్యాంప్ లో గల రైతు వేదికలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ



సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వము అమలు పరుస్తున్న ఇందిరమ్మ ఇల్లు, మహాలక్ష్మి, గృహజ్యోతి, సన్నరకం వడ్లకు బోనస్, బ్యాంకు లింకేజీ వడ్డీలేని రుణాలు, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాలపై ప్రజలకు అవగాహన కలిగించాలన్నారు. హుజూరాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ... వివిధ ప్రాంతాల్లో ఉన్న స్థానిక సమస్యలపై అభివృద్ధి ప్రాధాన్యతలు గుర్తించి వాటిని అధికారులు అమలు జరిగే విధంగా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల నివేదికలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తూర్పాటి సునీత, తహశీల్దార్ జక్కని నరేందర్, వ్యవసాయ అధికారి భూమి రెడ్డి, సిఐ టి. కరుణాకర్, ఎంఈఓ విడపు శ్రీనివాస్, బస్తీ దవఖాన డాక్టర్ జరీనా, సిడిపిఓ మరాఠీ సుగుణ, సర్పంచులు పోల్సాని రామారావు, కట్కూరి మల్లారెడ్డి, ముప్పు మహేష్, స్వప్న, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం కావాలి.. మార్కెట్ చైర్ పర్సన్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త :

హుజూరాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పరిధిలో గల కృషి విజ్ఞాన కేంద్రంలో మార్చి 06వ తేదీ నుండి ప్రారంభమై 99 రోజుల పాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు కొనసాగనున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, గ్రామ స్థాయి సమస్యలు, ప్రజా అవసరాలు, వాటి పరిష్కార మార్గాలపై విస్తృతంగా చర్చించారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ ప్రతి అధికారి ప్రజల సమస్యలను తనవిగా భావించి పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. ఊరు, వాడ సమస్యల పరిష్కారమే ప్రభుత్వ యంత్రాంగం యొక్క పరమావధి కావాలని ఆమె స్పష్టం చేశారు. ప్రజలకు వేగంగా సేవలు అందించేందుకు ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత పాటించడం, ప్రజలకు అనుకూల వాతావరణం కల్పించడం ప్రతి అధికారికి బాధ్యత అని పేర్కొన్నారు. నిర్ణయాలలో పారదర్శకత ఉండడం ద్వారా ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని, అవినీతి లేని పరిపాలన సాధ్యమవుతుందని ఆమె తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందనతో పని చేస్తేనే ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వ్యవసాయం, తాగునీరు, రహదారులు, ఆరోగ్యం, విద్య వంటి పలు అంశాలు, రైతులకు అవసరమైన సాయం, పంటల సమస్యలు, మహిళా సంఘాల బలోపేతం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు వంటి విషయాలు ప్రాధాన్యతగా చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు తమ శాఖలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రజా ప్రతినిధులు కూడా తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అధికారుల సహకారం కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట రెడ్డి, ఎంపీడీఓ పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ లింగారెడ్డి, హౌసింగ్ పిడి శ్రీనివాస్ లతో పాటు పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జ్ఞానం పొందడంలో గ్రంథాలయాలు ఉపయోగపడతాయి

## -- ఎంఈఓ శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

జ్ఞానం పొందడంలో గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడతాయని హుజూరాబాద్ ఎంఈఓ విడపు శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూరాబాద్ గ్రంథాలయంలో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు గ్రంథాలయాల పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలను ఉపయోగించుకోవాలని అన్నారు. గ్రంథాలయ ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని కోరారు. గ్రంథాలయాల వల్ల విజ్ఞానం పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, లైబ్రేరియన్ కనకలక్ష్మి, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, చందుపట్ల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# సిర్సపల్లిలో చేనేత పింఛన్ల అక్రమాలపై విచారణ

## -- 17 మందిపై డిఆర్డీఏ గురి...!

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలో అనర్హులు చేనేత పింఛన్లు పొందుతున్నారన్న ఫిర్యాదులపై గురువారం సమగ్ర విచారణ చేపట్టినట్లు కరీంనగర్ డిఆర్డీఏ శ్రీధర్ అన్నారు. గ్రామంలో అనర్హులైన చేనేత కార్మికుల పేరుతో కొంత మంది పింఛన్లు పొందుతున్నారని, వాటిపై విచారణ జరపాలని ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో గత రెండు నెలల క్రితం 17 మంది చేనేత కార్మికుల పింఛన్లను ప్రభుత్వం నిలిపివేసింది. ఈ నేపథ్యంలో గురువారం డిఆర్డీఏ అధికారి శ్రీధర్, ఎంపీడీవో తూర్పాటి సునీత లు 17 మంది చేనేత పింఛన్ దారులను మండల పరిషత్ కార్యాలయంలో విచారణ నిర్వహించారు. కాగా ఈ విచారణకు పలువురు గైరాజరయ్యారు. విచారణలో వారి వద్ద ఉన్న ఆధారాలను, ఆధార్ కార్డు, ఇతర గుర్తింపు పత్రాలను సేకరించారు. కాగా పలువురు వద్ద సరైన ఆధారాలు లేకపోయినట్లు గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశం మేరకు చేనేత కార్మికుల పింఛన్ల పై విచారణ జరిపామని, 2016, 2022 నుండి కొంత మంది పింఛన్లు పొందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. వారిలో చేనేత కార్మికుడిగా పని చేస్తున్నట్లు చూపే ఎలాంటి ఆధారాలు చూపని వారి వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, అనర్హులు పింఛన్ పొందితే వాటిని రికవరీ చేయాల్సి ఉంటుందన్నారు. అర్హులకు సంబంధించిన పింఛన్లకు ఎలాంటి ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏదో ఒక పింఛన్ పెట్టిస్తామని దళారులు అమాయక ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారి మోసపు మాటలు నమ్మకూడదని అన్నారు. సరైన అర్హత ఉంటే ప్రభుత్వ అధికారులకు దరఖాస్తు చేసినట్లయితే పింఛన్లు మంజూరు అవుతాయని, దీనిలో ఎవరి ప్రమేయం ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు, ఉప సర్పంచ్ జగన్నాథం రాజు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

